


# మనసులో మాట



KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 102: గురువారం 27 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్







మహిళలను కించపరిచేలా ధోరణులు

ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా

ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అమరావతిలో 'మాక్ శాసనసభ'

అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు

## మహిళల వ్యక్తిత్వ హననాన్ని

# అరికట్టాలి

### ఆడపిల్లల్లా ఏడవవద్దు, గాజులు తొడుక్కున్నావా అనడం మానుకోవాలి

**అమరావతి :** సమాజంలో మహిళలను కించపరిచేలా, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సాగుతున్న ధోరణులకు అడ్డుకట్ట పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో హద్దులు లేకుండా కొందరు మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని, ఈ దుష్ప్రచారాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి నేటి ఆడపిల్లలకు రావాలని ఆయన

మిగతా 2 లో

## కృష్ణా జలాలపై హక్కును వదులుకునే ప్రశ్నే లేదు 2

## 15 ఏళ్లు కూటమి

# ప్రభుత్వమే..



- 2029లో మళ్లీ మేమే వస్తాం
- వైసీపీ నేతలు రాసిపెట్టుకోండి
- రాజోలు గడ్డపై పవన్ సవాల్

**అమరావతి :** ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో

## గ్రామాలకు పల్లెపండుగ 2.0

### రూ. 6787 కోట్లతో అభివృద్ధి ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## చంద్రబాబుకు రైతుల

# ఉసురు తగులుతుంది

### కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్

- టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన
- 18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ
- పులివెందుల పర్యటన రెండో రోజు వైఎస్ జగన్ బిజీబిజీ..
- ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుస కార్యక్రమాలు..

వివరాలు 2లో..



## నకిలీ మద్యం తయారీ కేసు

- జోగి బ్రదర్స్‌ను తొలిరోజు ప్రశ్నించిన ఎక్సైజ్ పోలీసులు..
- కేసులో ఏ18గా జోగి రమేష్, ఏ19గా జోగి రాము..
- 4 రోజులపాటు విచారించటానికి ఎక్సైజ్ కోర్టు అనుమతి..
- తొలి రోజు సుమారు అరగంటపాటు ప్రశ్నించిన పోలీసులు..

## గ్రీవెన్స్‌పై ఎమ్మెల్యేలు

# అలసత్వం

### 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు

### నారా లోకేష్ సంచలన నిర్ణయం

**అమరావతి :** తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన

మిగతా 3 లో





## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

- తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.
- ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్
- తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు

**అమరావతి :** నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉ ందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉ ందని వివరించింది. మలక్కా

మిగతా 2 లో



3

## కేంద్ర కేబినెట్

# సంచలన నిర్ణయం

- దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు
- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



## నేనూ కాలుష్య బాధితుడినే

### ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు.

.. వివరాలు 3లో

# మహిళల వ్యక్తిత్వ హననాన్ని అరికట్టాలి

మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు. 'ఆడపిల్లల్లా ఏడవద్దు', 'గాజులు తొడుక్కున్నావా' వంటి అవమానకరమైన మాటలను సమాజం నుంచి పూర్తిగా తొలగించాలని ఆయన పిలుపు పలికారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' (మాక్ అసెంబ్లీ) కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేశారని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశానని, విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వారి ప్రగతికి తోడ్పడ్డానని వివరించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మన పౌరులకు అందించిన గొప్ప ఆయుధమని చంద్రబాబు కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఎన్నో అద్భుతాలు సాధ్యమయ్యాయన్నారు. "ఒకప్పుడు ఛాయ్ అమ్ముకున్న వ్యక్తి (నరేంద్ర మోదీ) ఈ దేశానికి ప్రధాని అయి దేశ దశ, దిశను మారుస్తున్నారంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. సాధారణ కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, భారతరత్నగా ఎదిగారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి అయ్యారు. అలాగే, ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది కూడా రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే" అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ఇచ్చిందని, కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలను విస్మరిస్తారని అన్నారు. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని, చట్టసభలకు వ్యక్తిగత కక్షల కోసం కాకుండా ప్రజాహితం కోసం రావాలని సూచించారు. మంచి, చెడులను విశ్లేషించుకునే శక్తి విద్యార్థులకు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సంక్షోభాలను చూసి భయపడకుండా వాటిని అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. తాను చిన్నప్పుడు లాంతరు వెలుగులో చదువుకుని, 1999లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని, ఇప్పుడు సొంతంగా ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి చేరుకున్నామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో విలువలు పెంపొందించాలనే లక్ష్యంతోనే చాగంటి కోటేశ్వరరావు వంటి వారిని నియమించామని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, త్వరలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' లక్ష్యాలను కలిసికట్టుగా సాధిద్దామని పిలుపునిచ్చారు. "మా ఎమ్మెల్యేలు కొన్నిసార్లు తడబడతారు. కానీ, మీరు మాత్రం ఏమాత్రం తడబడకుండా ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు. మీ ప్రతిభ అభినందనీయం" అని అన్నారు. బాధ్యత, చైతన్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "28 ఏళ్లకే నేను ఎమ్మెల్యే అయ్యాను. లెక్చరర్ ఉద్యోగంలో చేరమని మా వైస్ ఛాన్సలర్ అడిగితే, నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పి 1978లో గెలిచి చూపించాను" అని తెలిపారు. నిరంతర శ్రమ, సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కోవడం వల్లే తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, చిన్న వయసులోనే మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగానని వివరించారు. రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. "రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కాకపోతే చెడు ఫలితాలు వస్తాయి. అమలు చేసేవారు మంచివారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలను ఇస్తుంది" అని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ప్రతి



ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హెూరాహెూరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హెూం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులతో కలిసి 'కాన్సిటిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలపై హక్కును వదులుకునే ప్రశ్నే లేదు

కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జలాల కేటాయింపులపై ట్రైబ్యునల్ చేపట్టిన పునఃస మీక్షను అంగీకరించబోమని ఆయన తేల్చిచెప్పారు. అమరావతిలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కేంద్రం వద్ద రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అయితే, వరదల సమయంలో వచ్చే నీటిని మాత్రం సామరస్యపూర్వక వాతావరణంలో పంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది



**కడప :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పులివెందుల పర్యటన రెండవ రోజు బిజీబిజీగా సాగింది.. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యకర్తలను కలవటం పరామర్శించటం.. భరోసా ఇవ్వటం.. అండగా ఉంటామని చెబుతూ పూర్తి చేశారు.. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పలువురు పార్టీ నేతలకు సంబంధించిన వివాహ వేడుకలకు హాజరైన జగన్ వధూవరులను ఆశీర్వదించారు.. మార్గం మధ్యలో ప్రజలను కలుస్తూ సమస్యలను తెలుసుకుని అధైర్యపడొద్దని వారికి భరోసా ఇచ్చారు జగన్.. అనంతరం అరటి రైతుల వద్దకు వెళ్లిన జగన్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. రెండవ రోజు కూడా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులను ఆయన కలిశారు.. పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి యోగక్షేమాలు తెలుసుకుని భరోసా కల్పించారు.. బాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించిన అనంతరం అరటికి మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతులతో జగన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడారు.. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంపై రైతుల్లో ఆందోళన నెలకొంది.. గత ప్రభుత్వ హయాంలో అరటి సాగులో కేంద్రం నుంచి అవార్డు తీసుకున్న రాష్ట్రం మనది.. అలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి ఎందుకు ఇంతలా దిగజారింది.. 18 నెలల చంద్రబాబు హయాంలో 16 సార్లు రకరకాల విపత్తులు సంభవించాయన్నారు.. చంద్రబాబు హయాంలో ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది సున్నా.. ఒక్కసారైనా ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చారా? అని ప్రశ్నించారు.. ఏ రైతుకు కూడా 16 సార్లు విపత్తు సంభవించినా ఇన్సూరెన్స్ లేదు అని మండిపడ్డారు జగన్..అదే, వైసీపీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ ద్వారా రైతును ఆదుకునే పరిస్థితి ఉండేది అన్నారు జగన్.. సబ్సిడీ విత్తనాలు లేవు. ఎరువులు బ్లాక్లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. తొలిసారి రైతులు యూరియాను బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. వైసీపీ హయాంలో రైతు భరోసా ద్వారా కష్టకాలంలో ఉన్న రైతన్నను ఆదుకున్నాం.. చంద్రబాబు ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో ఇవ్వాల్సిన మొత్తం నిలిపివేశారని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలో అరటి పంటకు నష్టం వాటిల్లితే పట్టించుకునే నాథుడు లేదు.. గతంలో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశాం.. అరటి మాత్రమే కాదు, మిర్చి, పొగాకు, చీని, పసుపు ఇలా ప్రతీ పంటకు గిట్టుబాటు ధర లేదు.. చంద్రబాబు మనిషే కాదు.. చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతోంది.. త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వం బంగాళాఖాతంలో కలుస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు జగన్.. మొత్తం మీద జగన్ పులివెందుల పర్యటనకు మంచి స్పందన లభించిందని పార్టీ శ్రేణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# నకిలీ మద్యం తయారీ కేసు..

**అమరావతి :** నకిలీ మద్యం తయారీ కేసులో జోగి బ్రదర్స్ ను ఎక్సైజ్ పోలీసులు తొలిరోజు కొద్దిసేపు మాత్రమే విచారించారు. కేసులో ఏ18గా జోగి రమేష్, ఏ19గా జోగి రాము ఉన్నారు. ఇద్దరినీ 4 రోజులపాటు విచారించటానికి ఎక్సైజ్ కోర్టు అనుమతి ఇవ్వటంతో నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి ఇద్దరినీ విజయవాడ ఎక్సైజ్ కార్యాలయానికి తీసుకువచ్చారు. సాయంత్రం 5 గంటల సమయంలో జోగి బ్రదర్స్ విజయవాడలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ఇద్దరినీ సుమారు అరగంటపాటు ఎక్సైజ్ పోలీసులు విచారించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఏ1 అద్దేపల్లి జనార్ధన్ తాను నకిలీ మద్యం తయారీకి సంబంధించి జోగి రమేష్ ఉన్నారని చెప్పటంతో పోలీసులు అద్దేపల్లితో ఉన్న లింకులపై జోగిని ప్రశ్నించారు. అద్దేపల్లి జనార్ధన్ ఆఫ్రికా వెళ్ళక ముందు జోగిని కలిసి భేటీ కావటంపై కూడా జోగిని అధికారులు ప్రశ్నించారు. జోగి బ్రదర్స్ కు అద్దేపల్లి బ్రదర్స్ కు మధ్య ఉన్నటువంటి ఆర్థిక లావాదేవీలను గురించి అడిగి ప్రశ్నించారు. అద్దేపల్లి తాను నకిలీ మద్యం తయారు చేయటం వెనుక కారణం జోగి రమేష్ అని చెప్పారని దీనిపై మీ సమాధానం ఏంటని ప్రశ్నించారు. డబ్బులు కూడా పలుమార్లు ఇచ్చినట్టు చెప్పారని కొన్ని ఆధారాలను చూపించి ప్రశ్నించారు. తనకు ఈ కేసుతో సంబంధంలేదని జోగి రమేష్ సమాధానం ఇచ్చినట్టు సమాచారం. అనంతరం జోగి బ్రదర్స్ కు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి విజయవాడ సబ్ జైలుకు తరలించారు. రేపు ఉదయం కస్టడీకి తీసుకుని విచారించనున్నారు అధికారులు..

# 2029లో మళ్లీ మేమే వస్తాం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్దపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

## రూ. 6787 కోట్లతో అభివృద్ధి
## ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి :** 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం.



రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామన గుర్తుచేశారు.గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య..!!



**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని అఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి సంచలన ప్రకటన చేసింది. "పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు" అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు 'కాబుల్ ఫ్రంట్‌లైన్' వంటి ఇతర అఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. 'పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు' ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను 'తప్పుడు వార్త'గా ఖండించారు. "ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి" అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్‌లు 'ఫేక్ న్యూస్'గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యక్రతలు మండిపడ్డారు. మంగళవారం అడియాలా జైలు వద్ద వేలాది మంది సమావేశమై, ఖాన్ ఆరోగ్యం గురించి సమాచారం కోరుతూ నిరసనలు చేశారు. ఖాన్ సోదరి అలీమా ఖాన్, డాక్టర్ ఉజ్మా, నూరీన్ నియాజీలు జైలు గేటు వద్ద కూర్చుని ధర్నా చేశారు. అయితే, పోలీసులు వారిని బయటకు తీసుకెళ్లారు. 3 రోజులుగా మిమ్మల్ని ఇమ్రాన్ ఖాన్‌తో కలవనీయకుండా ఆపేశారు. అతనికి ఏమైందో తెలుసుకోవాలి అని అలీమా ఖాన్ మీడియా ముందు డిమాండ్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అవినీతి, రాష్ట్ర ద్రోహం వంటి 20కి పైగా కేసుల్లో అతనిక శిక్ష విధించారు. గత నెలలో అతను సైనిక అధిపతి అసీమ్ మునీర్‌పై తీవ్రంగా విమర్శించాడు. డెమోక్రసీని చీల్చి, 'అసీమ్ లా'ను రుద్దుతున్నారు" అని ఖాన్ పేరిట జైలు నుంచి ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ రూమర్‌ను నమ్మేవాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను బయటకు చూపించాలని డిమాండ్ చేసేవారు పెరుగుతున్నారు.

# నేనూ కాలుష్య బాధితుడినే

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే దిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

మొదటి పేజీ తరువాయి

జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది. పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.

# బీసీ కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

**అమరావతి :** ఐదు బీసీ కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు, పెరిక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా వీరభద్రరావు, షేక్ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా షేక్ ముక్తార్, కుర్ని-కరికాల భక్తుల సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా మినప్ప, రెడ్డిక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డిని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారని వెల్లడించింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

**దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు**
**అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు**
**19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం**
**రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్**
**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్**



**న్యూఢిల్లీ :** దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (REPM) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# గ్రీవెన్స్‌పై ఎమ్మెల్యేలు అలసత్వం

మొదటి పేజీ తరువాయి



లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

# సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**అమరావతి :** తిరుమల శ్రీవారి పరకామణి డాలర్ల చోరీ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి ఈరోజు సీఐడీ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని నిన్న సీఐడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 7న తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అప్పట్లో టీటీడీ విజిలెన్స్ విభాగంలో ఎస్సైగా ఉన్న సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. అయితే, తదనంతర పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐడీ చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా దర్యాప్తు నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ కేసులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, తొలుత ఫిర్యాదు చేసిన ఎస్సై సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం రైలులో తిరుపతి వస్తుండగా, ఆయన రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో సీఐడీ విచారణలో పలువురు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం




**హాంగ్‌కాంగ్ :** హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో వృద్ధులు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడి అరెస్ట్

## షోయెబ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు

**న్యూఢిల్లీ :** నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసులో ఎన్ఐఏ మరో నిందితుడిని అరెస్టు చేసింది. దర్యాప్తు సంస్థ తెలిపిన ప్రకారం, ఈ నిందితుడు కారు పేలుడుకు ముందు ప్రధాన నిందితుడు, ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీకి సహకరించాడు. అతనికి ఆశ్రయం కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందించాడని అభియోగాలు ఉన్నాయి. ఢిల్లీలో కారు పేలుడు ఘటనలో తాజాగా అరెస్టు అయిన నిందితుడి పేరు షోయెబ్. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామానికి చెందినవాడు. రెండు వారాల కింద ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనకు ముందు వరకు నిదింతుడు షోయెబ్ ఉగ్రవాది ఉమర్‌కు తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చాడు. దాంతో పాటు ఉమర్‌కు కావాల్సిన అన్ని సమకూర్చినట్లు ఎన్ఐఏ ప్రాథమిక దర్యాప్తు తేలింది. ఈ అభియోగాలతోనే నిందితుడు షోయెబ్‌ను బుధవారం నాడు ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. ఉగ్రవాది ఉమర్ నబీకి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, అతనికి షోయెబ్ అన్ని రకాల లాజిస్టిక్ సపోర్ట్ కూడా అందించాడని తెలిపింది. ఇందులో వసతి, సామాగ్రి, ఇతర రకాల సహాయం ఉన్నాయి. ఈ కేసులో షోయెబ్ ఏడవ నిందితుడిగా ఉన్నాడు. ఇంతకుముందు ఉమర్ కు సంబంధించిన మరో ఆరుగురు సహచరులను అరెస్టు చేసింది. ఈ చర్య కేసు నంబర్ కింద జరిగింది. ఢిల్లీలో ఉమర్ ఆత్మాహుతి దాడికి సంబంధించిన ఆధారాలపై దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పనిచేస్తోంది. అనేక రాష్ట్రాల్లోని స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహిస్తోంది. ఈ దాడిలో పాల్గొన్న ఇతర వ్యక్తులను గుర్తించి, అరెస్ట్ చేస్తున్నారు. ఈ ఉగ్రదాడి వెనుక ఉన్న పూర్తి కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే మిగతా నిందితులను, దాడికి ప్లాన్ చేసిన మాస్టర్ మైండ్.. దాడికి కారణాలు దర్యాప్తులో తేలతాయన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## సంపాదకీయం

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు!

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహలాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం ప్రక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్దం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగనుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

## మన శరీరంలో అనేక విధులను నిర్వహించే ఈ పోషక పదార్థం గురించి మీకు తెలుసా..?

# దీన్ని ఎలా పొందాలంటే..?




మన శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు, శరీరానికి శక్తి లభించేందుకు, రోగాలు రాకుండా ఉండేందుకు అనేక పోషకాలు సహాయం చేస్తాయి. కనుక అన్ని పోషకాలను మనం తరచూ అందేలా చూసుకోవాలి. అయితే పోషకాలు అంటే చాలా మంది విటమిన్ ఎ, బి12, విటమిన్ డి, సి లాంటివి చెబుతారు. అంత వరకు బాగానే ఉన్నా ఇంకా అలాంటి పోషకాలు చాలానే ఉన్నాయన్న సంగతి అనేక మందికి తెలియదు. మన శరీరానికి కేవలం విటమిన్లు మాత్రమే కాదు, అనేక మినరల్స్ కూడా అవసరం అవుతాయి. కనుక మినరల్స్ కూడా లభించేలా చూసుకోవాలి. ఇక మినరల్స్‌లో క్యాల్షియం, ఐరన్, పొటాషియం వంటివి చెబుతారు. కానీ ఇవే కాకుండా మన శరీరానికి కావల్సిన మినరల్స్ లో ఇంకా అనేకం ఉన్నాయి. వాటిల్లో సెలీనియం కూడా ఒకటి. సెలీనియం కూడా మన శరీరంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అనేక జీవక్రియలకు ఇది అవసరం అవుతుంది.

### అనేక పనులు నిర్వహిస్తుంది..

మనకు నిత్యం అవసరం అయ్యే అనేక మినరల్స్‌లో సెలీనియం కూడా ఒకటి. దీని గురించి చాలా మందికి అవగాహన లేదు. అందువల్ల సెలీనియంను చాలా మంది తీసుకోరు. కానీ ఇది అనేక పనులను నిర్వహిస్తుంది. మన శరీరంలో అనేక జీవక్రియలకు సహాయం చేస్తుంది. మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు తోడ్పడుతుంది. మన శరీర మెటబాలిజం పెరిగేందుకు సెలీనియం దోహదం చేస్తుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు తగ్గుతాయి. సెలీనియం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ ఉన్నవారికి సెలీనియం ఎంతో మేలు చేస్తుంది. అలాగే శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు సెలీనియం ఉండే ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది.

### యాంటీ ఆక్సిడెంట్ లాగే..


ఇక సెలీనియం మినరల్ అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్‌లాగే పనిచేస్తుంది. రోజూ మన శరీరానికి తగినంత సెలీనియం లభించేలా చూసుకోవాలి. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. సెలీనియం యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక వైరస్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభించేలా చేస్తుంది. వైరస్ కారణంగా వచ్చే వ్యాధులు, జ్వరాలను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధులు రాకుండా చూస్తుంది. సెలీనియం తగినంతగా లభించకపోతే శరీరం తరచూ ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతుంది. కనుక మన శరీరానికి సెలీనియం లభించేలా చూసుకోవాలి. సెలీనియం మనకు రోజుకు 70 నుంచి 80 మైక్రోగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. ఇది మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది.

### సెలీనియం ఉండే ఆహారాలు..

సెలీనియం మనకు సముద్రపు ఆహారంలో అధికంగా లభిస్తుంది. పీతలు, చేపలు, రొయ్యలు వంటి ఆహారాలను తింటుంటే సెలీనియంను పొందవచ్చు. అలాగే బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా విత్తనాలు, అవిసె గింజలు వంటి నట్స్, సీడ్స్‌లోనూ ఇది ఉంటుంది. చికెన్, కోడిగుడ్లు, పాలకూర, పుట్ట గొడుగులు వంటి ఆహారాలను తింటున్నా కూడా సెలీనియంను పొందవచ్చు. వెల్లుల్లి, ఆవాలు, ఆలివ్ ఆయిల్, బ్రోకలీ, ఓట్స్, మటన్ లివర్, పైన్ నట్స్ వంటి ఆహారాలను తినడం వల్ల కూడా సెలీనియం లభిస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తరచూ తింటుంటే సెలీనియం లభించేలా చూసుకోవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్నారా..?

## అయితే ఈ విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాల్సిందే..!



విటమిన్ డి మనకు సూర్యరశ్మి ద్వారా లభిస్తుందన్న విషయం తెలిసిందే. రోజూ కాసేపు ఎండలో నిలుచుంటే ఈ విటమిన్‌ను చాలా సులభంగా పొందవచ్చు. పూర్వం ప్రజలు రోజూ ఎండలో శారీరక శ్రమ అధికంగా చేసేవారు. కనుకనే వారికి విటమిన్ డి లోపం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మనుషుల శరీరానికి అసలు ఎండ తగలడం లేదు. దీంతో విటమిన్ డి లోపం ఏర్పడుతోంది. ప్రస్తుతం మన దేశంలో అధిక శాతం మంది ప్రజలు విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. చిన్నారుల్లో ఈ సమస్య అధికంగా ఉంటోంది. దీని వల్ల చిన్నారులకు విటమిన్ డి డ్రాప్స్‌ను ఇవ్వాల్సి వస్తోంది. అలాగే పెద్దలు కూడా చాలా మంది విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్నారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్న వారు పలు విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### విటమిన్ డి ఎక్కువైతే..

విటమిన్ డి ట్యాబ్లెట్లను సొంతంగా వాడకూడదు. కచ్చితంగా డాక్టర్ సూచన మేరకు ఉపయోగించాలి. విటమిన్ డి లోపం ఉంటే మన శరీరానికి తగిన విధంగా వైద్యులు డోసు నిర్ణయిస్తారు. ఆ ట్యాబ్లెట్లను ఎన్ని రోజులు ఏ సమయంలో వేసుకోవాలో నిర్ధారిస్తారు. ఈ క్రమంలో వైద్యులు సూచించిన మేర మాత్రమే ఈ ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. కానీ కొందరు మాత్రం నిర్దేశించిన కాల పరిమితి కన్నా ఎక్కువ కాలం పాటు ఈ ట్యాబ్లెట్లను వాడుతారు. అలా ఎన్నడూ చేయకూడదు. అవసరం అయితే మళ్లీ టెస్టులు చేయించుకుని డాక్టర్‌ను కలిసి ఆ తరువాత మాత్రమే ఈ ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. విటమిన్ డి ట్యాబ్లెట్లను అధికంగా ఉపయోగిస్తే పలు దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. విటమిన్ డి కొవ్వులో కరుగుతుంది. కనుక ఇది శరీరంలో నిల్వ ఉంటుంది. అయితే విటమిన్ డి ట్యాబ్లెట్లను ఎక్కువ కాలం పాటు వాడితే శరీరంలో దీని మోతాదు పెరిగిపోతుంది. దీంతో శరీరం విష తుల్యంగా మారుతుంది. శరీరంలో విటమిన్ డి మరీ అధికంగా ఉంటే ఆ పరిస్థితిని విటమిన్ డి టాక్సిసిటీ అంటారు. ఇది మరింత ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీంతో పలు వ్యాధులు వస్తాయని వారు అంటున్నారు.

### తీవ్ర ప్రభావం..

విటమిన్ డి శరీరంలో అధికంగా పేరుకుపోతే అప్పుడు అలాంటి స్థితిని హైపర్ విటమినోసిస్ డి అంటారు. అంటే మోతాదుకు మించిన విటమిన్ డి శరీరంలో ఉండడం అన్నమాట. ఈ స్థితిలో శరీరం తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కొంటుంది. శరీరంలో విటమిన్ డి మోతాదు మించితే, అది దీర్ఘకాలంగా అలాగే ఉంటే అప్పుడు వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే శరీరంలో క్యాల్షియం స్థాయిలు విపరీతంగా పెరిగిపోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడుతాయి. కొందరిలో కిడ్నీలు దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. విటమిన్ డి స్థాయిలు అధికంగా ఉంటే కొందరికి బీపీ పెరుగుతుంది, అలాగే ఎముకలపై ప్రభావం పడుతుంది. ఎముకలు బలహీనంగా మారుతాయి. అలసట, నీరసం ఉంటాయి. కిడ్నీలపై ఒత్తిడి పెరిగి మూత్రం సాఫీగా జారీ అయ్యేందుకు కష్టమవుతుంది. దీంతో కిడ్నీలపై అధికంగా భారం పడుతుంది. ఇలా విటమిన్ డి మోతాదు మించితే అనేక తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.



### ఎంత మోతాదులో అవసరం..

విటమిన్ డి మనకు సాధారణంగా రోజుకు 600 ఐయూ మోతాదులో అవసరం అవుతుంది. విటమిన్ డి మనకు విటమిన్ డి2, డి3 అనే ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో విటమిన్ డి గా మారుతుంది. విటమిన్ డి2 మనకు వృక్ష సంబంధ పదార్థాల ద్వారా లభిస్తే, డి3 జంతు సంబంధ పదార్థాల ద్వారా లభిస్తుంది. ఇవి రెండూ మన శరీరంలో విటమిన్ డిగా మారుతాయి. కనుక విటమిన్ డి పొందాలంటే వృక్ష లేదా జంతు సంబంధ పదార్థాలు వేటినైనా తీసుకోవచ్చు. నారింజ పండ్లు, అవకాడో, పుట్టగొడుగులు, చీజ్, పాలు, పెరుగు, చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా కూడా విటమిన్ డి లభించేలా చూసుకోవచ్చు. విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకు 6000 ఐయూ లేదా వారానికి 50,000 ఐయూ మోతాదులో విటమిన్ డి లభించేలా ట్యాబ్లెట్లను ఇస్తారు. ఈ క్రమంలోనే ట్యాబ్లెట్లను ఎంత కాలం పాటు వాడాలో అంతే కాలం పాటు వాడాల్సి ఉంటుంది. ఎక్కువ కాలం పాటు వాడితే తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.



## రైస్ కార్డుదారులకు బియ్యం బదులు
# మూడు కిలోల రాగులు పంపిణీ
### జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి

**అనకాపల్లి, నవంబర్ 26 (మనసు లో మాట) :** జిల్లా లోని రేషన్ కార్డుదారులకు డిసెంబర్ నెల కోటాలో బియ్యం బదులు గా మూడు కిలోల వరకు రాగులు పంపిణీ చేయనున్నట్టుగా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులకు డిసెంబర్ కోటాలో బియ్యంకు బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించ నున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిసెంబర్ నెల కోటాగా ప్రతి రైస్ కార్డు కుటుంబానికి మూడు కిలోల బియ్యంకు బదులుగా మూడు కిలోల రాగులు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఒక కుటుంబానికి మూడు కిలోల బియ్యంకు బదులుగా మూడు కిలోల వరకు రాగులు అందజేయబడుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగులు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత దుకాణాలకు వెళ్లి ఈ ప్రయోజనాన్ని పొందవచ్చని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. అన్ని రైస్ కార్డు కుటుంబాలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ జాహ్నవి విజ్ఞప్తి చేశారు.

# బాలికలు బాగా చదువుకొని ఆర్థికంగా స్థిరపడాలి

- ▸▸ సైకిళ్ళు సరిగ్గా ఉపయోగించుకొని సమయానికి కళాశాలకు చేరుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్
- ▸▸ సి ఎస్ ఆర్ నిధులు ద్వారా విద్యార్థునులకు 426 సైకిళ్ళు పంపిణీ చేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్, ? స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**సబ్బవరం , నవంబర్ 26 , (మనసులో మాట)..** బాలికలు బాగా చదువుకొని ఆర్థికంగా స్థిరపడాలి, ఆర్థిక అవసరాల కోసం ఎవరి మీద ఆధారపడకూడదని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విధార్థునులకు సూచించారు. బుధవారం సబ్బవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగం దినోత్సవం వేడుక కార్యక్రమన్ని నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ నివాళులు అర్పించారు. ముందుగా విద్యార్థులు సభికులతో భారత రాజ్యాంగ ఫితీకాను కలెక్టర్ ప్రతిజ్ఞ చెయించారు. అనంతరం కార్పొరేట్ సామజిక బాధ్యత నిధి ( సి ఎస్ ఆర్ ) క్రింద జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎన్ కె సి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుర్గామ్ హర్యానా వారి సహకారంతో బుధవారం సబ్బవరం స్థానిక పప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెందుర్తి నియోజకవర్గంలో జూనియర్ కళాశాల మరియు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 426 మంది బాలికలకు 426 సైకిళ్ళ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హాజరయ్యారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 306 మంది విద్యార్థునులకు, సబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 68 మంది విద్యార్థునులకు, రావులమ్మ పాలెం, మల్లు నాయుడు పాలెం, తవ్వావాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 52 మంది విద్యార్థునులకు మొత్తం 426 సైకిళ్లను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ మరియు జాతీయ రహదారుల సంస్థ పథక సంచాలకులు రోహిత్ కుమార్ చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా చదువుకొని పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని. మేము ఇచ్చిన సైకిళ్ళను సరిగ్గా ఉపయోగించుకొని ప్రతి రోజు కళాశాలలకు సరైన సమయనకి చేరుకొని బాగా చదువుకోవాలిన్నారు. కళాశాల కు ట్యూషన్ కు వెళ్లాలన్న ఆటో, బస్, మరియు ఇంటిలో వాళ్ళను ద్విచక్ర వాహనం తో కళాశాల దిగబెట్టాలని అడిగే అవసరం లేకుండా ఎవరి మీద ఆధారపడకుండా నేరుగా సైకిల్ తొక్కుకుంటూ కళాశాలకు సరైన సమయానికి చేరుకోవచ్చున్నారు. మీరు బాగా చదువుకొని మీకు నచ్చిన వృత్తిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు.

స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ సామజిక బాధ్యత నిధి ( సి ఎస్ ఆర్ ) క్రింద విద్యార్థుణులకు సైకిళ్ళు పంపిణి చేసిన జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎన్ కె సి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుర్గమ్ హర్యానా వారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ కు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మీరు అందరు బాగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని విద్యార్థులను కోరారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ సంకల్పం అనే కార్యక్రమం ద్వారా జిల్లాలో 3500 పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్, గంజాయి పై అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్ మరియు గంజాయిని త్రాగి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో డ్రగ్స్ భూతన్ని తరిమి కొడదాం, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ని సాకారం చేద్దాం అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో గాని, మీ చుట్టూ ప్రక్కల ప్రదేశాలలో గాని ఎక్కడైనా గంజాయి త్రాగిన, అమ్మిన, తరలించిన 112 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు.

కార్యక్రమం అనంతరం సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సబ్బవరం ముఖ్య రహదారి మీదుగా జోడుగుల్లు వరకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ సైకిల్ తొక్కుతూ జిల్లాలో డ్రగ్స్ భూతన్ని తరిమి కొడదాం, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ని సాకారం చేద్దాం, డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అనే నినాదాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు

ఈ కార్యక్రమంలొ అనకాపల్లి జిల్లా జాతీయ రహదారులు సంస్థ పథక సంచాలకులు రోహిత్ కుమార్, జిల్లా విద్యా, ఇంటర్మీడియట్ విద్యా అధికారులు జి అప్పారావు నాయుడు, వినోద్ బాబు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు రామమణి, అనిత, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజుల వాణి, తహసీల్దార్ చిన్ని కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శిరీషా రాణి, ఎంపీడీఓ పద్మజ, ఏం పి పి బొకం సూర్య కుమారి, నిర్వహించిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గొర్లి రామనాయుడు , ఎంపీటీసీ బయలుపూడి దేవుడి బాబు , సింగంపల్లి శ్రీనివాసరావు ,సర్పంచులు మామిడి శంకర్రావు , కర్రీ నరసింగ రావు , స్థానిక నాయకులు సాలాపు వెంకటేశ్వరరావు ,బల్రెడ్డి అప్పారావు , మిడతన మహాలక్ష్మి నాయుడు , ఇందల రమణ,గవర అప్పారావు , బంతికోళ్ల పద్మా, దొడ్డి ప్రకాష్ , రోమాల చంద్రశేఖర్ , కాళ్ల శ్రీనివాసరావు , ఆడారు వెంకట , కంచిపాటి రాంబాబు , హర గోపాల్ ,తాటిపాముల శేఖర్ ,కిల్లి వెంకట సత్యనారాయణ , మేడపాటి రాము , రాపర్తి కిషోర్ , పల్లా రమణ, మడక బంగార్రాజు మొదలగు సబ్బవరం మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థులు కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కష్ట కాలంలో ఉన్నవారికి జనసేన ప్రమాద
# బీమా తో భరోసా

- ప్రమాదవశాత్తు మరణించిన 12 మంది క్రీయాశీల కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు చొప్పున ఆరవై లక్షల జనసేన ప్రమాదభీమా చెక్కులు అందజేత
- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు అభినందన

**అనకాపల్లి, నవంబర్ 26 (మనసులో మాట):** కష్టకాలం లో ఉన్న క్రీయశీలక కార్యకర్తలకు అండగా నిలవాలన్నా ఉద్దేశ్యం తో జనసేనపార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన నాటి నుంచి జనసేన పార్టీ ప్రమాదబీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీంతో ఇంతవరకు అనకాపల్లి నియోజకవర్గం లోని అనకాపల్లి మండలం, కసింకోట మండలం, అనకాపల్లి పట్టణం లో ప్రమాదవశాత్తు మరణించిన 12 మంది క్రియాశీల కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల చొప్పున ఆరవై లక్షలు రూపాయలు ప్రమాద బీమా అందుకోవడం జరిగింది. ఈ మేరకు విజయవాడ జనసేన పార్టీ కార్యాలయం లో కొణిదెల నాగబాబు చేతుల మీదుగా లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కాగా ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రీయశీలక కార్యాకర్తల కుటుంబ సభ్యులందరూ బుధవారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాతవరంలో 76 వ బారత రాజ్యాంగం దినోత్సవం



**నాతవరం నవంబర్26( మనసులో మాట)..** ఈరోజు నాతవరంలో బారత రాజ్యాంగం దినోత్సవం కార్యక్రమం మండల ఎంపీడీవో ఆఫీస్ లో డా. అంబేద్కర్ గారికి ఫోటోకి పూల దండలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీవో ఎం.ఎస్. శ్రీనివాస్ రావు, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, పిసిసి అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, నాతవరం ఎస్. తారకవేశ్వరరావు, ఎమ్మార్వో ఆఫీస్ డిటి టీ.వీ ఎల్. రాజుగారు మాజీ ఎంపీపీ నేతల విజయ్ కూమారు, మాజీ అనకాపల్లి రైతు ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారామమూర్తి, చింతకాయల శ్రీను, సామర్ల రామారావు. వివిధ డిపార్ట్మెంట్ శాఖలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## పంచకర్ల రమేశ్ బాబును కలిసిన జనసేన నాయకులు

**నర్సీపట్నం ,నవంబర్ 26 (మనసులో మాట)..** ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబును శాలువతో సత్కరించారు. అనంతరం నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ కోసం చేస్తున్న కార్యక్రమాలను సూర్యచంద్ర వివరించారు. పార్టీ నిర్మాణంలో భాగంగా త్వరలో నర్సీపట్నం నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు రమేష్ బాబు తెలియజేశారని సూర్యచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక వాదానికి ప్రతీకగా భారత రాజ్యాంగం
### - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం నవంబర్ 26 (మనసు లో మాట):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సం.లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో నవంబరు 26న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ హాజరై, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - నేటికి భారత రాజ్యాంగం అమల్కె 76 సంవత్సరాలు పూర్తయ్యాయన్నారు. భారత రాజ్యాంగం దేశ సార్వభౌమాధికారం, సర్వసత్తాక, స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుతున్నదన్నారు. లౌకికవాదమే పునాదిగా రాజ్యాంగాన్ని బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించారన్నారు. భిన్న సంస్కృతులు కలిగిన వ్యక్తులను, మతాలను ఒక తాటిపైన నడిపించిన ఘనత భారత రాజ్యాంగానిదేనన్నారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించు కోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన లలో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోను, అవకాశాల్లోను, సమానత్వాన్ని చేకూర్చుటకు వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26 తేదిన మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపికచేసికొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం అని, భారత రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవిస్తామని, ప్రతీ వివాదాన్ని శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించు కుంటామని జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు, పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, అంబేద్కర్, డిసిఆర్బీ సిఐ కే.కుమారస్వామి, ఆరలు ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు మరియు డిపిఓ పర్యవేక్షకులు టి.రామక ృష?, వెంకటలక్ష్మి, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ లు
# ఏకగ్రీవ ఎన్నిక



**అనకాపల్లి, నవంబర్ 26 (మనసు లో మాట):** విద్యుత్ శాఖ ఏపిఎస్ఇబి ఎస్సి, ఎస్టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా రీజినల్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గా ఓ. శ్రీనివాసరావు, పి. చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏపీఎస్ఈబి ఎస్సి, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపిఈపిడిసిఎల్ (డిస్కమ్) అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. సాయిబాబు, ఎం. నిర్మలమూర్తి పరిశీలకులు గా హాజరై నూతన రీజినల్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులు గా ఓ.శ్రీనివాసరావు, కార్యదర్శి గా పి.చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ గా వై.రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా బి.వరహాలు, ట్రెజరీ గా పి. ఎస్.ఎన్ మూర్తి , వైస్ ప్రెసిడెంట్ లుగా సిహెచ్. లోవరాజు, జె.అశోక్ రాజీవ్, సిహెచ్. మధు, ఎం. రాజుపెంటయ్య, ఎస్.ఈశ్వరరావు,అసిస్టెంట్ సెక్రటరీ లుగా కె. దేముడు, ఎల్. రామక్రిష్ణ, పి. చంద్రరావు, జి.ఎస్ ప్రకాష్, డి.రామకృష్ణ ఎన్నికవడం జరిగింది. పది మంది ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా ఎన్నికయ్యారు. కాగా గౌరవాధ్యకులుగా డి.బాపిరాజు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, నర్సీపట్నం డివిజన్లకు చెందిన విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 25 మంది నిందితులకు జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం (మనసు లో మాట) నవంబర్ 26 :** విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ మరియు విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది నిందితులకు రూ.10,000 లు చోప్పున జరిమానా , ఇద్దరు నిందితులకి 5 రోజులు జ్కెలుశిక్ష విధిస్తూ విజయనగరం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి మరియు విజయనగరం స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్ కోర్ట్) శ్రీవిద్య నవంబరు 25 న తీర్పు వెల్లడిరచినట్లుగా జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో డ్రంకన్ డ్కెవ్ తనిఖీలు చేపట్టగా, మద్యం సేవించి, వాహనాలు నడిపిన 18 మంది వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. డ్రంకన్ డ్కెవ్ కేసులో పట్టుబడిన 18 మందిని విజయనగరం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి వద్ద హాజరుపర్చగా 17 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000 లు చోప్పున జరిమానా మరియు ఒక నిందితుడికి 5 రోజుల జ్కెలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడిరచారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.అదేవిధంగా విజయనగరం రూరల్ స్టేషన్ పరిధిల్లో రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో డ్రంకన్ డ్కెవ్ తనిఖీలు చేపట్టగా, మద్యం సేవించి, వాహనాలు నడిపిన 9 మంది వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. డ్రంకన్ డ్కెవ్ కేసులో పట్టుబడిన 9 మందిని విజయనగరం స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్ కోర్ట్) శ్రీవిద్య వద్ద హాజరుపర్చగా 8 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000 లు చోప్పున జరిమానా మరియు ఒక నిందితుడికి 5 రోజుల జ్కెలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడిరచారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.విజయనగరం జిల్లా 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన నిందితుడు కనపాకకు చెందిన పడగల అజయ్ కు 14 రోజులు జ్కెలుశిక్ష మరియు రూ.10,000 లు జరిమానా విధిస్తూ విజయనగరం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి నవంబరు 25న శిక్ష విధించినట్లుగా విజయనగరం 1వ పట్టణ సి.ఐ. ఆర్.వి.ఆర్.కే.చౌదరి తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# సిబ్బంది నిర్లక్ష్యంపై ఎంపీడీవో ఆగ్రహం

**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 26:** ఉపాధి హామీ పథకం సిబ్బంది నిర్లక్ష్యంపై కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై గతంలో పలుమార్లు హెచ్చరించినా ఎటువంటి మార్పు రాలేదన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జిల్లా ఉన్నతాధికారుల ముందు తాను సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందన్నారు. పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగరాజు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి గ్రామాల్లో సామాజిక ఆడిట్ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పిఆర్ జేఈ వర్మ, హౌసింగ్ ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట నవంబర్ 26 మనసులో మాట..** పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం కన్నబాబు,పల్యాల లచ్చబాబు,పల్లి దుర్గారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్రపల్లిలో వినాయకుడి గుడి పై

# విగ్రహాల ఆవిష్కరణ

## ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్న భక్తులు



**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** మండలంలోని వాడ్రాపల్లి ఎల్లారమ్మ సంఘం ఆధ్వర్యంలో వినాయకుడు గుడి పై విగ్రహాల ఆస్కరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కాండ్రేగుల నూకరాజు సర్పంచ్, జిల్లా రైతు నాయకుడు మల్లవరహా నర్సింగరావు మణి దంపతులు , పెధకంశెట్టి రామ జోగి నాయుడు, పిలీలా భాస్కరరావు, మల్ల అప్పలనాయుడు, గీసాల ముసలి, సూరప్పారావు, దమ్ము అప్పలనాయుడు, బత్తిన తలుపుల రావు, పోలవరపు అప్పారావు, షేక్ కాను, ఒంపోలు సీత అప్పారావు ,చెల్లుబోయిన అప్పారావు,తురాయి సూరప్పారావు, ఈశ్వరపు నూక అప్పారావు, దమ్ము గణేష్, బీర ఈశ్వరరావు, బొత్సజోగారావు ,బత్తిన చిన రావు, ఓ%శీ%పోలు బద్రి ఎల్లారమ్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## గవర్ల అనకాపల్లిలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ



**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలంలో గవర్ల అనకాపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువకుడు దాడికుమార్ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . మరియు ఈ కార్యక్రమంలో మునగపాక మండలం నాయకులు తోటాడ గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దాడి వీరమహాలక్ష్మి నాయుడు, రాపిటి పరమేశ్వరరావు పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు

# రాజ్యాంగం మనకు వరం

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్

**విజయనగరం (మనసు లో మాట) నవంబర్ 26 :** ప్రపంచంలోనే అతిగొప్పదిగా కొనియాడబడుతున్న మన రాజ్యాంగం దేశప్రజలకు ఒక వరమని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ పేర్కొన్నారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా తీర్చిదిద్దినది మన రాజ్యాంగమేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని మెరకముడిదాంమండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, భారత రాజ్యాంగ దినోత్సవం సందరరేగా జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ బుధవారం ఆవిష్కరించారు. అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ విశిష్టతను, అంబేద్కర్ గొప్పదనాన్ని జెసి కొనియాడారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఆర్‌డిఓ సత్యవాణి, తాహసీల్దార్ సులోచనారాణి, ఎంపిడిఓ భాస్కరరావు, ఏఓ శ్రావణి, ఇతర మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేసిన జెసి: మండలంలోని గర్భాం రైతు సేవా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడకుండా సమర్ధవంతంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని జెసి ఆదేశించారు.

## రామన్నపాలెం గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవం



**నాతవరం, నవంబర్ 26( మనసులో మాట)** ఈరోజు సరుగుడు పంచాయతీ రామన్నపాలెం గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ వద్ద హెచ్ఎం ఎంఎస్ సత్యాంజనేయులు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు , టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ వై. చిన్న , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టెం రాజుబాబు , ఉప సర్పంచ్ బండి శివరామకృష్ణ , పీసా ఉపాధ్యక్షులు తరుబోయిన రాంబాబు , పైల సోంబాబు , వార్డెన్ బాలరాజు , తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

ఈ కార్యక్రమం నీ ఉద్దేశించి సరుగుడు ఉప సర్పంచ్ మరియు నాతవరం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బండి శివరామకృష్ణ రాజ్యాంగం గురించి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ లో ఏలా ఉండాలి సమాజానికి మనం ఏమి చెయ్యగలం అని కొన్ని సూచనలు చెప్పడం జరిగింది.

## శ్రీ ప్రకాష్ లో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు



**పాయకరావుపేట నవంబర్ 26 మనసులో మాట..** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశాఖ, అనకాపల్లి మరియు కాకినాడ జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల నుండి ఫైనల్ ఇయర్ బి.ఎస్ సి, ఎం.ఎస్సి కెమిస్ట్రీ,బి ఫార్మసీ, ఎం.ఫార్మసీ చదువుతున్న మరియు పూర్తయిన విద్యార్థులు సుమారు 100 మంది హాజరయ్యారు. సంస్థ హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.రాజు హెటిరో డ్రగ్స్ కంపెనీ గురించి ఇంటర్వ్యూ లకు హాజరైన విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. అదేవిధంగా సంస్థకు సంబంధించిన పద్ధతులను, నియమాలను తెలియజేస్తూ, ఎంపిక ప్రక్రియ వివరించారు. సెలక్షన్ ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు ఆన్లైన్ లో రాత పరీక్షలు,హెచ్. ఆర్.రౌండ్ లను నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 30 మంది విద్యార్థులు హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీలో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ ఎష్యూరెన్స్, ప్రొడక్షన్ విభాగాలలో పనిచేయుటకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ. రామకృష్ణారెడ్డి తెలియజేశా రు. ఎంపికైన విద్యార్థు లను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ సిహెచ్ మణికంఠ, వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు, ఐ.క్యు.ఐ.సి కోఆర్డినేటర్ డా.అరుణ కుమార్ త్రిపాఠీ,కెమిస్ట్రీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులారా సేంద్రియ ఎరువులను వాడండి అధిక లాభాలు పొందండి

### వ్యవసాయ శాఖ అధికారులు పిలుపు



**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** మండలంలోని తిమ్మరాజుపేట గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ వికాస్ ద్వారా వచ్చిన 7000/-రూపాయలు రైతులకు పెట్టుబడి నిమిత్తం మరియు యూరియ వాడకంతగ్గించి, సేంద్రియ ఎరువులు వాడి అధిక లాభం పొందే లాగా వ్యసాయం చేయాలనీ ఏడి సుబ్రహ్మణ్యం మండల వ్యవసాయ అధికారినిజ్యోత్స్న కుమారి రైతులతో మమేకమై రైతులు ను ఆనంద పరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీ మరశెట్టిశ్రీనివాసరావు పాల్గొని రైతులకు స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఆడారి మంజు టిడిపి సీనియర్ నేత బీవీ రమణ, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము , భాస్కర్ బిజెపి జిల్లా రైతు నాయకుడు రామాజోగినాయుడు, పచ్చికోరునర్సింగరావు రైతులు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లక్ష్మీసరిత పాల్గొన్నారు.

### వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వార్లకు

# పట్టు వస్త్రాలు అన్నసమారాధన



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 26..** సుబ్రమణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లి ముక్కు రామాలయ ప్రాంగణములో కొలువై ఉన్న నవనాగ పూర్వక వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారికి తెల్లవారినుండే పంచామృతాలతో స్వామి వారికి అభిషేకాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 26 జంటలు పాల్గొనగా రామాలయ ఆలయ కమిటీ,నెల్లి ముక్కు యూత్ ఆధ్వర్యములో పురోహితులు ప్రగడ వెంకటేష్ శర్మ చేతుల మీదుగా సుబ్రమణ్య కల్యాణం నిర్వహించారు.

ఈ కార్యక్రమములో నెల్లి ముక్కు గ్రామ పెద్దలు గొందేసి మహేశ్వర రెడ్డి, పులి వెంకట రమణారెడ్డి,గొందేసి అప్పల రెడ్డి, మొల్లి రమణ చేతుల మీదుగా స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.

అనంతరం అన్న ప్రసాదన వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పెంట మాంబ ఆలయ కమిటీ ట్రెజరర్ పిట్ట కుంచారావు,గ్రామ పెద్దలు దేవాడ ఆనంద రావు, గొందేసి పెంటయ్య రెడ్డి, మొల్లి అప్పల నాయుడు, రామాలయ కమిటీ, నెల్లి ముక్కు యూత్ సభ్యులు ధర్మాల పైడి రెడ్డి,ఎంపాడ పైడి రెడ్డి,బస అప్పల రెడ్డి,నీలాపు శ్రీనివాస రెడ్డి, దూడ సింహాచలం రెడ్డి,దేవాడ వర మహేశ్వర రెడ్డి,పులి ఉమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలి



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 26..** కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం గాజువాకలోని షిప్ యార్డ్,గాజువాక బేస్ యూనిట్స్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనిట్స్ కార్యదర్శి సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను,జీవితాలను కాలరాసేలా ఉన్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక కోడ్‌ల ద్వారా హరిస్తోందని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను దోపిడీ, కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చే శా ం ు . న ే త ు ల ం ఈ.శ్రీనివాస్,సిహెచ్ నాగరాజు,సిహెచ్ రత్న కుమార్,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# లింగ సమానత్వమే లక్ష్యంగా...

## నూతన చ్కెతన్యం 4.0 ప్రారంభం

**విజయనగరం (మనసు లో మాట) నవంబర్ 26 :** లింగ సమానత్వమే లక్ష్యంగా కేంద్ర గ్రామీణాభివ ృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నూతన చ్కెతన్యం (నయీ చేతన్) 4.0 కార్యక్రమం ప్రారంభమయ్యింది. సుమారు నెల రోజులపాటు జరిగే ఈ ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మరియు గ్రామీణాభివ ృద్ధి శాఖామంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్, మంగళవారం ఢల్లీలో వర్చువల్ గా ప్రారంభించారు. డే ఎన్ఆర్ఎల్ఎం ద్వారా స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రభుత్వం విభాగాలు, వివిధ పౌర సమాజ సంస్థలు (సివిల్ సొసైటీ ఆర్గన్కెజేషన్) అనుసంధానంతో ఈ "నయీ చేతన 4.0 మార్పు కోసం ముందడుగు" కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వివిధ రాష్ట్రాలలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించడం దీని లక్ష్యం. నూతన చ్కెతన్యం 4.0 మార్పు కోసం ముందడుగు: వికసిత గ్రామీణ భారత దిశగా సమ్మిళిత వ ృద్ధికి, ఆర్థిక సాధికారతకు మహిళలే ముందుండాలి. అన్న నినాదంతో ఈ ఏడాది విస్త ృతంగా కార్యక్రమాలను చేపట్టనున్నారు. జెండర్ ఆధారిత హింస పైనే కాకుండా, హింస, వివక్ష మరియు మహిళల ఆర్థిక సాధికారత మధ్య ఉన్న లోత్కెన సంబంధాల పై ద ృష్టి సారించనున్నారు. జిల్లా నుంచి ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ పాణి, ఏపిడి కె. సావిత్రి, ఏపిడి డి. రత్నాకర్, డి.పి.ఎం లు, ఎ.పి.ఎం. లతో బాటు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్. మాధవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రచార ర్యాలీని నిర్వహించారు.ప్రచార కార్యక్రమాల షెడ్యూల్ ःమొదటి వారం తేదీ 25.11.2025 నుండి 01.12.2025 వరకు ఆర్థిక సహకారులుగా మహిళల పాత్ర పట్ల సమాజంలో పెరిగిన అవగాహన మరియు ద ృక్పథాలలో మార్పు. 2వ వారం,తేదీ 02.12.2025 నుండి 08.12.2025 వరకు మహిళలకు పురుషులకు సమానముగా వనరుల అందుబాటులోకి తేవటం సమాన అవకాశాలు కల్పించటం. 3వ వారం, తేదీ 09.12.2025 నుండి 15.12.2025 వరకు మహిళలు మరియు బాలికలు మరింత భద్రంగా మరియు స్వేచ్ఛగా ప్రయాణించే పరిస్థితులు కల్పించటం. 4వ వారం ,తేదీ 16.12.2025 నుండి 23.12.2025 వరకు మహిళలు చేస్తున్న చెల్లింపు లేని సంరక్షణ మరియు గ ృహ పనుల చుట్టూ ఉన్న సామాజిక నియమాలను సవాలు చేసి మహిళల పనిభారం తగ్గించడం.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### - కార్మిక, రైతు సంఘాల నిరసన ర్యాలీ



**అనకాపల్లి, నవంబర్ 26 (మనసు లో మాట):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నోట్ ఫై చేసిన రైతాంగ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య, సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నెహ్రూ చౌక్ మీదగా ఆర్టీవో ఆఫీస్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఆర్టీవో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆర్టీవోఆఫీస్ ఎదుట జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఉద్యోగ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను నోట్ ఫై చేయడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ఉద్యోగులు, కార్మికులను యజమానులు కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ లేబర్ కోడ్స్ ఉన్నాయన్నారు. ఫిక్సెడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో 12 గంటల పని విధానం అమలు , సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు హరించే విధంగా ఈ లేబర్ కోడ్స్ తెచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ఈ లేబర్ కోడ్స్ అమలుకై రాష్ట్రంలో రూల్స్ రూపొందించి 8 గంటల పనిని 12 గంటలకు పెంచటం, మహిళలను రాత్రి డ్యూటీలు చేయాలని నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. స్వాతంత్ర పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ శంకర్రావు, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్ , ఏఐటియుసి నాయకులు వియ్యపు రాజు, రెడ్డిపల్లి అప్పలరాజు, శంకరరావు, రైతు కూలీ సంఘం నాయకులు కోన మోహన్, కౌలు రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, తాతారావు , సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగం



**విజయనగరం: (మనసులో మాట)::అక్టోబర్ 26:**రాజ్యాంగ నిర్మాణం, దాని విలువలు, పౌరులుగా మన బాధ్యతలు గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో దాని సంరక్షణలో ప్రతి భారతీయుడు తన వంతు పాత్ర పోషించాలని మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డా. జనార్ధన నాయుడు కోరారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని చరిత్ర విభాగం అధ్వర్యంలో అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆయన సూచించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య రాజ్యాంగాల్లో ఒకటని, ఇందులో ప్రతి పౌరుని హక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛ స్పష్టంగా పొందుపరచబడ్డాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కేవలం పుస్తకంలో ఉండే నిబంధనల సమాహారం కాకుండా, మన అందరి జీవన విధానానికి దారి చూపే మార్గదర్శకమని తెలిపారు. విద్యార్థులు రాజ్యాంగ విలువలను అనుసరించి సమాజంలో శాంతి, సమానత్వం, న్యాయసూత్రాలు నిలబెట్టడానికి కట్టుబడి ఉండాలని, ముఖ్యంగా యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. తరువాత అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ పట్ల తమ గౌరవాన్ని వెల్లడిరచారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



కుంజ శ్రీను పై దాడి చేసిన వారిపై

# తక్షణమే చర్య తీసుకోవాలి

- క్వారీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి
- ఆదివాసి సేన జిల్లా కమిటీ అల్లూరి సీతారామరాజు జిల్లా

పాడేరు, నవంబర్ 26 ( మనసులో మాట ): ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజ శ్రీను పై జరిగిన దాడిని ఆదివాసీ సేన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివాసి సేనసంఘం జిల్లా కార్యదర్శి చుంచు రాజబాబు మాట్లాడుతూ క్వారీ విషయమై గత కొంతకాలంగా వివాదం నెలకొని ఉందని అట్టి విషయాన్నిఅధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోవడం దారుణమని దీనిని ఆసరాగా చేసుకున్నటువంటి గుత్తేదారులు అక్రమాలను ప్రశ్నిస్తున్నటువంటి ఆదివాసి నాయకుని పై దాడికి ప్రణాళికలు చేసి ఆదివాసీలనే దాడి చేయించే విధంగా చేసి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. 5,6 షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను అధికారులే తుంగలో తొక్కి చర్యలు తీసుకోకుండా ఉండడం వల్లే నేడు ఆ గ్రామంలో గొడవలు సృష్టించబడుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి క్వారీ అక్రమాల విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య పరిష్కరించవలసిన టువంటి అధికారుల ఉదాసీన వైఖరి వలననే ఈరోజు సమస్యలు వస్తున్నాయని వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దాడి చేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట నవంబర్ 26 మనసులో మాట..** పాయకరావుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ మహేశ్వరరావు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గారా కృష్ణ ప్రసాద్,వేములపూడి అప్పారావు, కసింకోట సత్తిబాబు,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం

## కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు





**గూడెం/ సీలేరు నవంబర్ 26:( మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం మొండిగడ్డ పంచాయతీ లో గింజంగి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమం వ్యవసాయ ముఖ్య ఉద్దేశాలు రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అడప సత్తిబాబు కామరాజు రామారావు లింగమూర్తి కుశిరాజు రాంబాబు లక్ష్మయ్య వీరబాబు గోవిందు బుజ్జిబాబు అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత రైతులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ ప్రత్యేక పూజా కార్యక్రమం



**అనకాపల్లి, నవంబర్ 26 (మనసు లో మాట):** అనకాపల్లి శ్రీ సిద్దిలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం మార్గశిర మాస శుక్లపక్ష షష్టి పర్వదినాన సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే సుబ్రమణ్యేశ్వర స్వామి కి పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తదితరులు స్వామివారికి పాలాభిషేకం గావించారు. అంతకుముందు నాగజగదీష్ కు ఆలయ కమిటీ వారు స్వాగతం పలికి శాలువా కప్పి స్వామి వారి చిత్ర పటం అందజేసి సత్కరించారు. అర్చక స్వామి శుద్ధపల్లి మల్లిబాబు ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి నాగజగదీష్ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్టి వ్రతం వల్ల సామాజిక ప్రయోజనం తోపాటు ఆధ్యాత్మిక భావన కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ సిద్దిలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ కృష్ణాజి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**చీడికాడ, నవంబర్ 26, (మనసులో మాట)** మండలంలో చుక్కపల్లి హైస్కూల్లో బారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇప్పటికీ భారతదేశంలో కొనసాగుతుందన్నారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల 18 రోజులు రాశారన్నారు యువకులు పెద్దలు రాజ్యాంగాన్ని గౌరవించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పిఆర్‌టియుఎస్ రాయవరం మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఎస్. రాయవరం, నవంబర్ 26 (మనసులో మాట):** పి అర్ టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ సమక్షంలో జరిగిన పిఆర్టియు కార్యవర్గ సమావేశంలో ఎస్ రాయవరం మండలం పిఅర్ టియు నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. మండల శాఖ అధ్యక్షుడిగా బాలు, సమన్వయకర్తగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి గా రమేష్ ఎన్నికయ్యారు. మండల నూతన అధ్యక్షులు బాలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం విద్యార్థుల శ్రేయస్సు మా ప్రధానాంశాలని వాటిని నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా ఉద్యోగుల చైల్డ్ కేర్ లీవ్ జీవోను త్వరగా విడుదల చేయాలని, బదిలీ అయినప్పటికీ రిలీవ్ కాలేకపోతున్న హిందీ ఉపాధ్యాయులను వెనువెంటనే రిలీవ్ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ స్టడీష్ సిలబస్ ను తగ్గించి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని, పిఎఫ్ పార్ట్ ఫైనల్ కు అప్లై చేసిన వారికి, ఈ ఎల్ క్యాస్ చేసుకునే వారికి పరిష్కారం అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్.రాయవరంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**ఎస్. రాయవరం, నవంబర్ 26,(మనసులో మాట):** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోబుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సుదర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు ఎంపిడిఓ పి మీనా కుమారి, డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పూల మాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర అమూల్యమైనదని ఎంపిడిఓ కొనియాడారు. బలమైన రాజ్యాంగ పునాదుల ద్వారా విజయవంతమైన ప్రజాస్వామ్యమునకు నాంది పలికారని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది మూర్తి, నంజాత. జయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**చింతపల్లి.నవంబర్26 ( మనసులో మాట)..** ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రవేశికలో ఉన్న అంశాలను వివరించారు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సమానత్వాన్ని సౌభ్రాతృత్వాన్ని స్వేచ్ఛను వినియోగించుకోవాలని అనుగుణంగా దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలియచేశారు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీ జి జగదీష్ బాబు రాజ్యాంగ ప్రవేశిక ప్రార్థనను చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మినుముల శ్రీనివాస పాత్రుడు రమణ డి కేజియా లీలా పావని రవీంద్ర నాయక్ జగత్ రాయ్ ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత గంగయ్యమ్మ ఇక లేరు

## జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత - ఉమ్మలాడ గ్రామ ప్రెసిడెంట్ సూరిశెట్టి గంగయమ్మ ఆకస్మిక మృతి



**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం మండలంలోని ఉమ్మలాడ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మ పంచాయతీ ప్రెసిడెంట్ అయిన దగ్గర ఉండి ప్రజలతో కలిసిపోయి నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ అహంకారం లేకుండా అందరూ నా బిడ్డలే అనేలా ప్రజలకు సేవలందించారు. ఉమ్మలాడ పంచాయతీ ప్రెసిడెంట్ గా సూరిశెట్టి గంగయమ్మ నిస్వార్థంతో,నిజాయితీతో రాష్ట్రంలో ఎవరు చేయలేని విధంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పనిచేయడం,వారికి సహాయ సహకారాలు అందించడం, గ్రామంలో కొంతమందికి టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో పెన్షన్లు రాకపోవడంతో వారికి సొంత నిధులతో పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపట్టి సహాయ సహకారాలు అందించడం, సొంత నిధులతో వీధిలైట్లు వేయడం, గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం సొంత నిధులతో షుగర్,బీపీ మిషన్లను కొని ఎ.ఎన్.ఎం. లకు అందించడం, రైతులు అందరిని సమైక్యపరిచి గ్రామంలో అందరిని సమైక్యపరిచి కాలనీ ఏర్పాటు చేసేందుకు కృషిచేసి ప్రభుత్వ ఇల్లులు మంజూరు చేయడం కాలనీ ఏర్పాటు చేసేందుకు కాలనీ ఏర్పాటుచేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేయడం, ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున తెలుగు రాష్ట్రాల్లో ఎవరు చేయలేని విధంగా దేశభక్తిని చాటే విధంగా భారత జాతీయ జెండాను సుమారు 75 అడుగుల జాతీయ జెండాను రెప రెపలాడించి గ్రామ ప్రజలందరితో ఊరంతా ఊరేగింపుగా ఒక పండుగలా ఏర్పాటు చేయడం, ప్రజలందరిలో దేశభక్తిని పెంపొందించడం, గ్రామంలో ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులు మెరుగైన విద్యనభ్యసించే విధంగా బాగా చదువుకోవాలనే సదుద్దేశంతో వాలంటీర్ గా ఒక టీచర్ ను పెట్టి సొంత నిధులతో టీచర్ కు జీతం ఇచ్చి ఇటు విద్యార్థులను అటు టీచర్ ను ప్రోత్సాహించే ఉన్నతమైన కార్యక్రమాలు చేయడం, సొంత నిధులతో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం చేపట్టడం,కరోనా కష్ట కాలంలో గ్రామంలోని పేదలకు రేషన్ బియ్యం సొంత నిధులతో పంపిణీ చేయడం, అంగన్వాడీ కేంద్రంలో మౌళిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా సొంత నిధులతో చాపలు,ఫ్యాన్ లు కొని అందించడం, గ్రామంలో పండుగ మహోత్సవాలలో అన్నదాన కార్యక్రమాలను ప్రోత్సాహించి విరాళాలు అందించి యువతను ప్రోత్సహించడం, భవన నిర్మాణ కార్మికులకు ఏ సమస్య వచ్చినా వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయడం, అవసరం అయినవారికి కొంతమందికి సొంత నిధులతో సహాయ సహకారాలు అందించడం.ఇలా ఎన్నో అనేక మంచి సేవా కార్యక్రమాలు నిస్వార్థంగా, నిజాయితీగా ఒకరి దగ్గర ఒక్క రూపాయి కూడా ఆశించకుండా సేవలు చేయడం ఆ ఘనత తెలుగు రాష్ట్రాల్లో ఒక ఉమ్మలాడ గ్రామ ప్రెసిడెంట్ సూరిశెట్టి గంగయమ్మ కే దక్కిందనడంలో ఎటువంటి సందేహం లేదు.



అంబేద్కర్ ఆశయాల కోసం విద్యార్థులు

# రాజ్యాంగ విలువలను కాపాడాలి

## విద్యార్థులకు ఉపాధ్యాయులు పిలుపు

**మునగపాక, నవంబర్ 26 మనసులో మాట..** మునగపాక మండలం నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76 వరాజ్యాంగ పరిషత్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే మాక్ అసెంబ్లీ , ప్రాజెక్టులు, భారతదేశ మ్యాపు మరియు న్యూట్రిషన్ ఆహారము ,లాభాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేసి, అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధముగా విద్యార్థులకు రాజ్యాంగం విలువను వివరించడం జరిగినది. తదంతరం విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎన్ వి విశ్వేశ్వరరావు గారు, రాధా దేవి గారు, మిగతా ఉపాధ్యాయులు,ఎస్ఎంసి మెంబర్స్, పాల్గొన్నారు.

# మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో కలపడం తీరని అన్యాయం

## అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం వైయస్ఆర్సీపీసమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, నవంబర్ 26 మనసులో మాట...** నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాట్లు భాగంగా మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాలను నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపడుతూ ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమని అనకాపల్లి పార్లమెంట్ వైయస్సార్సీపి నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఆక్షేపించారు. ఇప్పటివరకు అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉన్న మునగపాక మండలం కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉందని, దీనివలన ప్రజలకు పరిపాలనా సౌలభ్యం ఎంతగానో ఉపయోగంగా ఉందని అన్నారు. గతంలో విశాఖపట్నం రెవిన్యూ డివిజన్ లో ఉన్నప్పుడు ప్రజలు విశాఖపట్నం వెళ్లి పనులు చేసుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడే వారిని, దీనిని గమనించి 2013లో అప్పట్లో నాయకులు గాఉన్న పెద్దలు విశాఖపట్నం నుండి అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కు ఏర్పాటుకు ప్రయత్నించి సఫలీకృతం అయ్యారని, కానీ నేడు మునగపాక నుండి 55 ,60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి రెవిన్యూ డివిజన్ లో ఈ మండలాలను కలపడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి తక్షణమే కలుగజేసుకొని మునగపాక మండలాన్ని యధాతధంగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం కొత్తగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం స్వాగతిస్తామని, కానీ సుదూర ప్రాంతాల్లో ఉన్న ఈ మండలాలను నక్కపల్లి లో కలపడం మంచి పద్ధతి కాదని అయన హితవు పలికారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్ష పార్టీ సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ప్రజలకు కలిగే కష్టాల నుండి విముక్తి కలిగేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కొండపల్లి పాడు పాఠశాలలో ఉపాధ్యాయులను నియామకాలు చేయాలి



**గూడెం/సీలేరు నవంబర్ 26:(మనసు లో మాట)..** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం మొండిగడ్డ పంచాయతీలో కొండపల్లి పాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సుమారు 52 మంది విద్యార్థులు ఉన్న మా గ్రామంలో ఉపాధ్యాయులు లేరు అని భాషా వాలంటరీ కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు గత నెల లో మా కొండపల్లి పాడు స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు నూకరాజు ను పదవి విరమణ చేయడం జరిగింది, పదవి విరమణ చేసి నెల రోజులైనా కూడా మా గ్రామంలో అధికారులు మరొక ఉపాధ్యాయులను నియమించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి మా గ్రామంలో 52 మంది పిల్లలు ఉన్నారు పిల్లల చదువుని వాళ్ళ భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని వెంటనే మా ఊరి పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని అధికారులను కోరడమైనది టీడీపీ నాయకులు అడపా సత్తిబాబు మొండిగెడ్డ బోయిన రామారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

# ఘనంగా 77వ రాజ్యాంగ దినోత్సవం



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 26..** భారతదేశ పార్లమెంట్లో భారత రాజ్యాంగం ఆమోదించబడి 77 సంవత్సరాల పూర్తయితున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గాజువాక నియోజవర్గం తమిరీ శివప్రసాద్. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్య రావు. గాజువాక టిడిపి నాయకులు సూరిశెట్టి పెంటారావు. కదిరి పోత్రాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### అభాగ్యులకు అన్నగా, అండగా అందరివాడిగా సేవలందిస్తున్న

# మొల్లేటి భోగేష్

**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** మునగపాక మండలం పాటి పల్లి గ్రామానికి చెందిన మొల్లేటి వెంకట బోగేష్ అభాగ్యులకు అండగా నిలుస్తూ, వారికి కష్టం వస్తే కంటికి రెప్పలా కాపాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నులు పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మతిస్థిమితం లేకుండా ఆకలితో అలమటిస్తున్న అభాగ్యులకు అండగా నిలుస్తూ వారికి అనునిత్యం ఆకలి తీరుస్తూ తన సేవా భావాన్ని చాటుకుంటున్నారు. గత కొన్ని నెలల నుండి రుషికొండ గీతం కాలేజీ వెళ్లే రోడ్డు చెన్నపట్నం సెంటర్లో మానసిక పరిస్థితి బాగాలేక తిరుగుతున్న ఒక వ్యక్తినిమాతృశ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంకట భోగేశ్వర రావు రెడ్ క్రాస్ సిబ్బందికి సమాచారం అందించినారు. రెడ్ క్రాస్ సిబ్బంది అక్కడికి చేరుకొని ఆరిలోవసీఐ మల్లేశ్వర్సహకారంతో ఋషికొండ బీచ్ మొబైల్ పీసీ శ్రీనివాస్ సహాయంతో అతని అక్కడ నుండిరెడ్ క్రాస్ హెూం కి తరలించారు.అతనికి స్నానం చేయించి మెరుగైన బట్టలు వేసి అక్కడినుండి మానసిక హాస్పిటల్ తరలించారు ఆరిలో పోలీసు వారికి మరియు మాతృ శ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొల్లేటి వెంకట బోగేస్కు మరియు రెడ్ క్రాస్ వారికి అక్కడ ఉన్నవారు ధన్యవాదాలు తెలిపినారు.

## గిరిజనగ్రామాలలో అయోధ్య రాముడు జెండాల పంపిణీ



**వి మాడుగుల నవంబర్ 26 (మనసులో మాట)..** అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా కాషాయ రంగు జెండాలను దేవాలయంపై ఆవిష్కరించడం అదర్శంగా తీసుకొని మాడుగుల మండలంలోని రామచంద్రపురం బొడ్డరేవు గిరిజన గ్రామాలలో ఎం కోడూరు గ్రామానికి చెందిన శ్రీ సంపత్ వినాయక భజన బృందం ఆధ్యాత్మిక సమావేశాలు నిర్వహించి అక్కడ ఉన్న గిరిజనులకు హనుమంతుడు శ్రీరామచంద్రుడు ఉండే కాషాయజండాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా భజన బృందం నిర్వాహకుడు గొల్లవిల్లి సత్యారావు వారు మాట్లాడుతూ ఈ కాషాయ రంగు జెండాలను అన్ని గ్రామాలలోని దేవాలయాలపై ఈ కాషాయ జెండాలను ఆవిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త ఆరోగ్యశ్రీ కార్డులకు రంగం సిద్ధం చేస్తున్న ప్రభుత్వం



**వి మాడుగుల నవంబర్ 26 (మనసులో మాట)..** కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పేదల కుటుంబాలకు అందించడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనికి సంబంధించి గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో ఇంటింటికి సర్వే నిర్వహించి లబ్ధిదారుల దగ్గర నుండి ఆరోగ్య వివరాలను ఓటీపీలు ద్వారా సేకరిస్తున్నారు. అలాగే లెప్రసీ క్యాన్సర్ వంటి వ్యాధులు వివరాల పైన సర్వేల నిర్వహిస్తున్నారు మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో నిర్వహించిన ఈ సర్వే కార్యక్రమంలో ఏ ఎన్ మ్ నాగమణి, ఆశా కార్యకర్తలు భవాని గాలి వరలక్ష్మి పడాల సత్యమని తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ నిర్మాత డాక్టర్

## అంబేద్కర్ కు నివాళులు

### నివాళులర్పిస్తున్న శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీలాస్రవంతి



**మునగపాక, నవంబర్ 26, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక సంత బయలు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిలాస్రవంతి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజల ఆలోచనల మేరకు రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అందించిన సేవలు ఈ సందర్భంగా స్రవంతి గుర్తు చేశారు.

# ఇన్స్పైర్ అవార్డు అందుకున్న మారుడుపూడి సతీష్



**నర్సీపట్నం ,నవంబర్ 26 (మనసులో మాట)..** భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్మెంట్ సొసైటీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి, ఎమ్మార్పీఎస్(ఎంఎస్పి) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారుడుపూడి సతీష్ ఇన్స్పైర్ అవార్డు అందుకున్నారు. మంగళవారం విజయవాడలోని హెూటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళారత్న కత్తిమండ ప్రతాప్ తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డును సతీష్ అందుకున్నారు. సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ వివిధ రకాల సేవా చేయడంపై మారుడుపూడి సతీష్ కు ఈ అవార్డు వరించింది. ఇన్స్పైర్ అవార్డు అందుకోవడంపై సతీష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

# తూటంగిలో ఘనంగా భారతదేశ రాజ్యాంగ దినోత్సవం



**దుంబ్రిగూడ నవంబర్ 26 (మనసులో మాట):** రాజ్యాంగం మనకు అందించిన విలువలను గౌరవిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మండలంలోని తూటంగి పంచాయతీ కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం 76 వ భారతదేశ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగాయి. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న మన రాజ్యాంగ సభ మన దేశ రాజ్యాంగాన్ని ఆమోదించిందని దానిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అతని బృందం రూపొందించారని అన్నారు. ఈ దినోత్సవం ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం వంటి రాజ్యాంగ సూత్రాలకు నివాళి అర్పిస్తుందన్నారు. భారత రాజ్యాంగం మన దేశ అత్యున్నత చట్టం, ఇది ప్రభుత్వం, పౌరుల హక్కులు, విధులు, అధికారాలను నిర్దేశిస్తుందని ఈ ప్రత్యేక రోజున రాజ్యాంగ విలువలను స్మరించుకుందామని అన్నారు. రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని దీంతో భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా మారిందని చెప్పారు. ఈ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మన రాజ్యాంగం మనకు అందించిన విలువలను గౌరవించి దానిని మరింత పటిష్టం చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఇదే రోజున సాంఘిక శాస్త్ర దినోత్సవం కావడం మరింత విశేషమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ వంజే రమేష్, సూపర్ సర్పంచ్ గడ్డంగి లక్ష్మణ్, గోమంగి కృష్ణారావు, ఉపాధ్యాయులు, రాజు, సురేంద్ర, శ్రీనివాస్, సింహాద్రి, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం..



**హుకుంపేట నవంబరు 26 (మనుసు లో మాట)..** మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి వీధిలో పెట్టకేలకు నీటి కొరత తీరని ఉంది .దాదాపు 30 సంవత్సరాలుగా తాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా వేధించింది. వీధి చివర ఉన్న పాత బోరు నీరు జిడ్డుగా, బురదగా రావడంతో తాగటానికి పనికిరాక ప్రజలు ఒకే ఇంటిలో ఉన్న మోటర్ నీరుపైనా ఆధారపడే పరిస్థితి నెలకొంది. మహిళలు నీటి కోసం పడిన కష్టాలు వర్ణనాతీతమని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా స్పందన రాక బాధలు మాత్రమే పెరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల వేదనను గుర్తించిన ఎంపీపీ రాజబాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, ఎంపిటిసి కొమ. రమ్మ ముందుకు వచ్చి సమస్యను ప్రాధాన్యంగా తీసుకున్నారు. మండల పరిషత్ నిధులతో కొత్త బోరును ఏర్పాటు చేయాలని నిర్ణయించి, శుక్రవారం కొబ్బరికాయ కొట్టి 200 అడుగుల బోరును తీశారు. నీటి కోసం సంవత్సరాలుగా అల్లాడిన మహిళలు ఈ సందర్భంగా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. “ఎన్నేళ్లుగా ఎదుర్కొన్న తాగునీటి కష్టాలకు ఇది ముగింపు అవుతుంది” అంటూ మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజబాబు, వైస్ ఎంపీపీ కొండలరావు మాట్లాడుతూమండల కేంద్రంలో నీటి కొరత లేకుండా కృషి చేస్తానని అలాగే “ప్రతి ఇంటికి తాగునీరు అందించే వరకు పనులు ఆగవని తెలిపారు. హుకుంపేటలో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం” అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ జగదీష్, సర్పంచ్ పూర్ణిమ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు సహకరించాలి

### - నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు



**నర్సీపట్నం ,నవంబర్ 26 (మనసులో మాట)** మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు సహకరించాలని నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రిటైర్డు జడ్జి పైల సన్నిబాబు, ఎన్జీఓ సంస్థ దాసు నేతృత్వంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల బంగారు జీవితాలు నాశనమౌతాయన్నారు. కావున విద్యార్థులు వాటికి దూరంగా ఉండి భవిష్యత్తై దృష్టి పెట్టాలని చెప్పారు. అనంతరం మహిళలపై నేరాలు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ గోవిందరావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

### హుకుంపేట, ఉప్ప పీహెచ్‌సీలలో ఆకస్మిక తనిఖీలు - పరిశుభ్రత లోపంపై

# జిల్లా డీఎంహెచ్‌వో ఆగ్రహం



**హుకుంపేట నవంబర్ 26 (మనసులు మాట)..** మండల పరిధిలోని హుకుంపేట, ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హుకుంపేట పీహెచ్‌సీని సందర్శించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న వ్యాధులు, క్షేత్రస్థాయి సిబ్బంది సేవలపై సమాచారం సేకరించారు. వ్యాధుల సమయంలో నాటువైద్యులను ఆశ్రయించరాదని, పసర మందులు వాడకూడదని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ వైద్య సేవలు పొందాలని, అవసరమైతే వైద్యుల సలహాతో ఉన్నత ఆసుపత్రులకు వెళ్లాలని అన్నారు. పీహెచ్‌సీ పరిధిలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను వారం రోజుల ముందుగానే హుకుంపేట గర్భిణీల వసతి గృహానికి తరలించి సుఖప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీలోని వార్డులు, ప్రసూతి గదిని పరిశీలించిన ఆయన, అపరిశుభ్రత కనిపించడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, కాలం చెల్లిన మందులను సంబంధిత విధానాల ప్రకారం ఖననం చేయాలని, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ల్యాబ్‌ను పరిశీలించి రోజువారీ రక్త పరీక్షలు, మలేరియా కేసుల నమోదును, చికిత్స వివరాలను పరిశీలించారు. మలేరియా, డయేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు సంబంధించిన అత్యవసర మందులు, కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్‌లు సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచించారు. అన్ని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ప్రసూతి గదిని పరిశీలించారు. గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని, అలా చేస్తేనే మాతా%-%శిశు మరణాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రసవాలన్నీ వైద్యాధికారి పర్యవేక్షణలోనే జరగాలని ఆదేశించారు. ప్రసూతి తేదికి వారం రోజుల ముందు బర్త్ వెయిటింగ్ హెూమ్‌లకు తరలించాలని సూచించారు. రోగులు, గర్భిణీల రవాణాకు ఐటీడీఏ అంబులెన్స్‌లు, 108, ఫీడర్ అంబులెన్స్‌లను వినియోగించుకోవాలని తెలిపారు. ఎపిడమిక్ సీజన్ నేపథ్యంలో అత్యవసర మందులు, వ్యాక్సిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.
శీతాకాలంలో న్యూమోనియా వ్యాధి చిన్నారులు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాశం ఉందని తెలిపారు. జ్వరం, దగ్గు, శ్వాస ఇబ్బంది, ఛాతీ నొప్పి, పిల్లల్లో మగత, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స అందించాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 2026 వరకు జిల్లావ్యాప్తంగా న్యూమోనియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏఎన్ఎంలు, సీఎచ్‌వోలు, ఆశ కార్యకర్తలు ఇంటింటా సందర్శించి 0–5 సంవత్సరాల పిల్లల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
అనంతరం ఉప్ప పీహెచ్‌సీ పరిధిలోని బాకూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని (%ఎఔజ%) తనిఖీ చేసి, రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డా. జి. సౌజన్య, డా. జె. అచ్యుత్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### ముసిడిపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

# కార్యాలయం ప్రారంభం

**వి మాడుగుల నవంబర్ 26 (మనసులో మాట)..** మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లి మండలం, ముసిడిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు గారు,దేవరాపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు,కర్రి సత్యం గారు,దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు గార్లు ముఖ్య అతిథిలుగా విచ్చేసి ముసిడిపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది అలాగే వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ఏ ఎన్నిక వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తూ భారీ విజయకేతనం జరుగుతుంది అని ఇప్పటికే కూటమి ప్రభుత్వం హామీలు అన్ని మోసపూరితం అని ప్రజలు దగా అయ్యారు అని అందున ప్రజలు అందరూ మరలా జగన్ మోహన్రెడ్డి గారి నాయకత్వం కోరుకుంటున్నారు అని అన్నారు
ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు బొడ్డు లక్ష్మి గారు,సర్పంచ్ మతల దేముడమ్మ గారు,ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ గారు,కె.ఏం.పాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ గారు, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండపల్లి సాంబశివరావు గారు, బొడ్డు నారాయణ మూర్తి గారు, లెక్కల తాతబాబు గారు, బొడ్డు అప్పారావు గారు,పోతల సత్యం గారు, రెడ్డి మహేష్ గారు,చౌడువాడ అప్పారావు గారు,చీపురుపల్లి శ్రీరామ్ గారు,మతల వెంకునాయుడు గారు,మతల గోవిందరావు గారు, మతల సాంబమూర్తి గారు,కూనిరెడ్డి శివగారు, బొడ్డు అప్పారావు మాస్టర్ గారు, కుచ్చు అప్పారావు గారు రావాడ రమేష్ గారు, గొంప నాయుడు గారు, గొర్లె నాయుడు బాబు గారు, ఇనపసప్ప బుజ్జి గారురాయి సింహాద్రిప్పుడు గారు, గుంపాన గంగునాయుడు గారు,శీర సన్యాసిప్పుడు గారు, మిస్కా గంగాధర్ గారు,యలమంచిలి నాయుడు గారు,మొయ్య పైడిశెట్టి గారు, జిలం బాలు గారు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,ప్రజలు,పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎం.పీ కి మాతృవియోగం

### రత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కూటమి నేతలు





**అనకాపల్లి, నవంబర్ 26 (మనసు లో మాట):** అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ తుది శ్వాస విడిచిన నేపథ్యంలో అనకాపల్లి క్యాంపు క్యాంప్ కార్యాలయం లో బుధవారం రత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కూటమి నేతలు నివాళులర్పించారు. రత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అలాగే క్యాంపు కార్యాలయం లో రత్నమ్మ చిత్రపటానికి నమస్కారం చేసి సంతాపాన్ని బిజెపి, టిడిపి, జనసేన శ్రేణులు వ్యక్తం చేశారు. రత్నమ్మ సేవా తపన, సాదాసీదా జీవన శైలి అందరికీ స్ఫూర్తిదాయకమని కూటమి నాయకులు పేర్కొన్నారు. కాగా ఎంపీ సి.ఎం రమేష్ కుటుంబానికి ఈ కష్ట కాలంలో భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం...




**కె.కోటపాడు, నవంబర్ 26 ( మనసులో మాట):** కోటపాడు మండలంలో పలు పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం జరిగింది. మండలంలో పాతవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ సంబరాలలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని షేక్ మదీనా భేగం అధ్యక్షతన ముందుగా ప్రధానోపాధ్యాయులు వేచలపు నాగేశ్వరరావుచే రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ బాబూ రాజేంద్రపసాద్ మరియు ముషాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ల చిత్రపటాలను పూలమాలలతో అలంకరించి, దీపాలంకరణ గావించారు.ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల పిల్లలు చాలా విలువైన సమాచారాన్ని అందించే ప్రాజెక్టులు తయారుచేసి ఉపాధ్యాయుల కు వివరించారు. వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేశభక్తితో కూడిన వివిధ పాటలకు విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలతో ఉపాధ్యాయుల్ని మరియు పిల్లల్లందర్ని ఆనందింపజేశారు. ఉపాధ్యాయులు సరిత, అనురాధ, నర్సింగరావు,సుజాత,అభి, శిరీష, శ్రీనులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

గురువారం 27 నవంబర్ 2025




# వేమగిరి ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ పురంధరేశ్వరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** రాజమహేంద్రవరం రూరల్ వేమగిరిలోని ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి బుధవారం సందర్శించారు. చేస్తున్న పరిశోధనలను కార్యాలు సిబ్బంది ఎంపీకు వివరించారు. ప్రతీ నర్సరీ రైతు ఈ పరిశోధనా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విధిగా నర్సరీ రైతులంతా తమ పేర్లను హార్టీకల్చర్ ఏడీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం రాజమండ్రి ఆల్కాట్ తోటలోని కాయర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడి సమస్యలపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, తనకు పూర్తి వివరాలు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ, రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, ఏపీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, కడియం మండల అధ్యక్షుడు బోలుసు సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షుడు షేక్ సాజిద్, ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధి మండలి సభ్యుడు ఒంటెద్దు స్వామి, డాక్టర్ కొండల రావు, నాగులపల్లి వీరబాబు, వేమగిరి మాజీ సర్పంచ్ గుత్తుల హరిశ్చంద్ర ప్రసాద్, బీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో..

# పల్లె పండుగ 2.0

## ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**అమలాపురం మనసులో మాట నవంబరు 26:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రోడ్ల అభివృద్ధికి పల్లె పండుగ 2.0 నిధులు కాకుండా అదనపు ప్రత్యేక ప్యాకేజీగా రూ 100 కోట్లు కేటాయిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖల మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ తెలిపారు. బుధవారం రాజోలు మండలం శివకోడు నందు రాష్ట్ర స్థాయిలో పల్లె పండుగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం పల్లె పండుగ 1.0 చేపట్టిన కార్యక్రమాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. శివకోడు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ రూ 6,787 కోట్లతో నేడు 2.0 పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రారంభించామని దీనిలో 58. 38 కోట్లు అంచనాతో 8,571 కిలోమీటర్ల పొడవున కొత్త రోడ్లు పాత రోడ్ల పునర్నిర్మాణం మరమ్మత్తులు 375 కోట్లతో 25000 మినీ గో కులాలు, 16 కోట్లతో 157 కమ్యూనిటీ గోకులాలు, 406 కోట్లతో 15000 బస్ షెల్టర్లు రచ్చబండలు డ్రైనేజీ వంటి ఇతర పనులు, 20 కోట్లతో పది డి పి ఆర్ సి భవనాలు 128 కోట్లతో 400 గ్రామపంచాయతీ భవనాలు నిర్మిం చినట్లు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సంకల్పం సిద్ధించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు ఈ సంకల్ప సాధనకు పారద ర్శకత జవాబు దారీతనం తో ప్రజలు గ్రామ పంచాయతీ సర్పంచులు ప్రజా ప్రతినిధులను భాగ స్వాములుగా చేసి అంకుటిత దీక్ష దక్షత గల విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కూనవరం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన శివాలయం నిర్మాణానికి తన సొంత నిధులు మరియు దేవాదాయ ధర్మా దాయ శాఖ నిధులు సమకూర్చి సం వత్సరం లోపు పనులు పూర్తి చేసి శివుడు ఆశీ స్సులు పొందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. సంక్షేమ పథకాలు తో పాటుగా యువతరానికి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశా లపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నట్లు ఆ దిశగా ముఖ్య మంత్రివర్యులు ఎంతో తపనతో ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని తపిస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనకు పి 4 పథకాన్ని తీసుకొచ్చార న్నారు. యువత భవిష్యత్తు కొరకు ప్రధాని ముఖ్య మంత్రి వర్యుల కూటమి ప్రభుత్వం నిత్యం ఎంతో శ్రమిస్తోందన్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీగా 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గం గోదావరి గట్టు రోడ్డు ఏడు కిలోమీటర్ల మేర అభివృద్ధికి ఆరు కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు . కోనసీమ ప్రాంతానికి కేరళ తరహా హంగులు ఉన్నా యని ఈ ప్రాంతం పర్యాటకప రంగా ఎంతో అనువుగా ఉం టుందన్నారు. రైల్వే లైన్ కూడా వస్తుందన్నారు. యువత నైపు ణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్వ యంశక్తితో మంచి భవి ష్యత్తును చేజెక్కించుకో వాలన్నారు కొబ్బరి చెట్టు ఇంటికి పెద్ద కొడుకుల ఆదాయాన్ని ఇస్తుందని కొబ్బరి చెట్లు చనిపో కుండా అధ్యయనం చేస్తూ కోనసీమ రైతుల జీవనోపాధిగా ఉంటూ ఆదాయం ఇచ్చే విధంగా చర్యలు గైకొనడం జరుగుతుం దని తెలిపారు. తొలుత శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ వరిధి లో తోలలం వాల్చేసిన కొబ్బరి చెట్లు. పరిశీలించి కొబ్బరి రైతుల తో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు భేటీ అయ్యారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా పర్యటనలో భాగంగా రాజోలు నియోజకవర్గం, కేశవదాసు పాలెం వద్ద శంకరగుప్తం డ్రెయిన్ పొంగి పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. కొబ్బరి తోటల్లోకి నీరు చొచ్చుకురావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శంకరగుప్తం డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉంది? ఆక్రమణలు ఏమైనా ఉన్నాయా? నీరు ఎంత కాలం పొలాల్లో ఉంటుంది? తదితర వివరాలపై ఆరా తీశారు. అనంతరం కొబ్బరి రైతులతో భేటీ అయ్యారు . రైతుల సమ స్యలు ఓపికగా విన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదని. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు .కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు 40 రోజుల్లో శాశ్వత పరి ష్కార మార్గాలు అన్వేషి స్తామన్నారు. సంక్రాంతి తర్వాత ఒక యాక్షన్ ప్లాన్ తో మీ ముందుకు వస్తామన్నారు. కోనసీమ పరిధిలో లక్ష ఎకరాల పరిధిలో సాగవుతున్న కొబ్బరి తోటలపై లక్ష కుటుంబాల ఆధారపడి ఉన్నాయన్నారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. కోన సీమ రైతాంగానికి గొంతుక నవుతా వారి సమస్యలు పరిష్కరించే గళాన్ని అవుతానన్నారు. కోనసీమ కొబ్బరి రైతుల సమ స్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని మాటిచ్చారు. నా రాజకీయ ప్రస్థానం రాజోలు నుండే నాంది పలకడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు అందుకే రాజోలు నియోజకవర్గం పట్ల తనకు ఎంతో మక్కువని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ 1.0 జీరో ద్వారా జిల్లాలో 71 కోట్లతో అభి వృద్ధి పనులు జరిగాయ న్నారు. స్థానిక శాసనస భ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ నియోజవర్గ ప్రజలకు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమా నం అని ఆ ఆశయాన్ని నిలబె ట్టుకునేందుకు మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి వచ్చారన్నారు. స్థానికంగా కాలువలు కొబ్బరి తోటలు కేరళ ను మైమరిపించి విధంగా పర్యా టకానికి అనువుగా ఉందన్నారు. అయితే శంకర గుప్తం మేజర్ మురికి కాలువ డ్రైనేజీ పూడిక 8 కిలోమీ టర్ల మేర నిలిచిపోవడం తో విధ్వంసాన్ని సృష్టిస్తోందన్నారు. సుమారు లక్ష కొబ్బరి చెట్లు చనిపోయి మోడు వారాయని వాటిని ఉప ముఖ్యమంత్రి వర్యులు పరిశీలించారన్నారు. డ్రైన్ చింతలమోరీ నుండి గోదావరి నదిలో కలిసే వరకు 23 కిలో మీటర్లు పొడవునా ఉందని మధ్యలో 8 కిలోమీటర్లు ఏ టువంటి పూడిక తీయ కుండా ఉన్నందున సముద్రపు ఆటుపోట్ల వల్ల ఉప్పునీరు అన్ని మేజర్ మైనర్ డ్రైన్ ల ద్వారా ద్వారా మొత్తం 60 గ్రామ పంచాయతీలు నీటి కలుషితమై త్రాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు .ఈ శంకర్ గుప్తం డ్రైన్ రాజోలు దుక్కదాయంగా మారిందన్నారు 14వేలు ఎకరాల ఆయకట్టు ఉండగా 6 వేలు మాత్రమే ఆయకట్టు సాగ వుతుందని తెలిపారు నియోజకవర్గంలో విద్యుత్ సబ్స్టేషన్ లేక నువ్వు వోల్టేజ్ సమస్యను ఎదుర్కొం టున్నట్లు తెలిపారు. ఇటీవల కూటమి ప్రభుత్వం 1650 కోట్లతో గోదావరి వాటర్ గ్రిడ్ పథకాన్ని మంజూరు చేసిందని పైప్లైన్ ద్వారా సురక్షిత త్రాగు నీరు జల జీవన్ మిషన్ పథకం కింద సరఫరా అయ్యే అవకాశా లు ఉన్నాయన్నారు నియో జకవర్గ పరిధిలో మల్టీస్పెషల్టి ఆసుపత్రి నిర్మించాలని కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఎం ఎస్ ఎం ఈ కింద పార్కులు మం జూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు ఏ ఆనంద రావు, గిడ్డి సత్యనా రాయణ, గ్రామీణా భివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డిఓ కే మాధవి పంచాయతీరాజ్ ఉన్నతాధికా రులు జిల్లాస్థాయి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 లోగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

**- ఇంకా 29,107 రేషన్ కార్డులు లబ్ధిదారులు తీసుకోలేదు**

**-జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** జిల్లాలోని రేషన్ కార్డు దారులు నవంబరు నెలాఖరులోగా తమ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పాత రేషన్ కార్డులను స్థానంలోకి తీసుకు వస్తూ, జిల్లాకు మొత్తం 5,59,348 స్మార్ట్ రైస్ కార్డులు ముద్రించి పంపిణీకి పంపిందని తెలిపారు. ఆగస్టు 25 నుండి సచివాలయ సిబ్బంది, రేషన్ షాపు డీలర్ల ద్వారా పంపిణీ ప్రారంభించగా, ఇప్పటి వరకు 5,30,241 కార్డుదారులకు కార్డులు అందజేశామన్నారు.

అయితే కొంత మంది ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్లడం, తమ కార్డులు ఏ సచివాలయంలో ఉన్నాయో తెలియకపోవడం వంటి కారణాలతో 29,107 కార్డులు ఇప్పటికీ పంపిణీ కాకుండా సంబంధిత సచివాలయాలలో మిగిలి ఉన్నాయని వివరించారు. అందు వల్ల స్మార్ట్ కార్డు పంపిణీ గడువును ఈ నెల (నవంబరు) చివరి వరకు పొడిగించామని తెలిపారు. కార్డు పొందని వారు తమ సమీప సచివాలయాన్ని సంప్రదించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు వేలిముద్ర లేదా ఓటీపీ ధృవీకరణ ద్వారా వెంటనే స్మార్ట్ రేషన్ కార్డు పొందాలని సూచించారు. జిల్లాలోని రేషన్ కార్డులలో మొత్తం 15,85,090 మంది సభ్యులు ఉండగా, వారిలో 57,022 మంది ఇప్పటికీ ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

ఇంకా ఈకేవైసీ చేయించని సభ్యులు దగ్గరలోని రేషన్ షాపులో ఉన్న ఈ పోస్ యంత్రం ద్వారా ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రోగ్రామింగ్ స్కిల్స్ పై సెమినార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో "ప్రోగ్రామింగ్ స్కిల్స్" అనే అంశంపై ఒక రోజు సెమినార్‌ను నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీ స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, డీన్ ప్రొఫెసర్ పీ సురేష్ వర్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలక ఉపన్యాసకులుగా ఆంధ్రా విశ్వ విద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి రిటైర్డ్ ప్రొఫెసర్ పీఎస్ అవధాని హాజరై ప్రసంగించారు. ప్రోగ్రామింగ్ బేసిక్స్, సమస్య పరిష్కార వ్యూహాలు, సాఫ్ట్‌వేర్ పరిశ్రమ యొక్క భవిష్యత్తు డిమాండ్లపై అంతర్ దృష్టితో కూడిన దృక్పథాలను అందించారు. అనేక ప్రముఖ విద్యా సంస్థలలో ఫెలోగా, అతను దశాబ్దాల విద్యా నాయకత్వం, పరిశోధన అనుభవాన్ని ఉపయోగించి విద్యార్థులను క్రమ శిక్షణతో కూడిన, సృజనాత్మక ప్రోగ్రామింగ్ వైపు ప్రేరేపించిన అనుభవాలను పంచుకున్నారు. ప్రపంచ పరిశ్రమ ప్రమాణాలను అందుకోవడానికి కఠినమైన అభ్యాసం అవసరమని ఆయన తెలియజేశారు. అనంతరం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీని మర్యాద పూర్వకంగా కలిసి విశ్వ విద్యాలయానికి సంబంధించిన పలు అంశాలను చర్చిం చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పీఎస్ అవధానిని వీసీ ప్రసన్న శ్రీ సన్మానించి నన్నయ జ్ఞాపికను అందజేశారు.







# చిన్నారులలో ఉప్పొంగిన దేశభక్తి

**- ఆకట్టుకున్న రాజ్యాంగ దినోత్సవ సాంస్కృతిక ప్రదర్శనలు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. భారత దేశ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు రాజ్యాంగ స్ఫూర్తి, భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ భారతీయ కళా–సాహిత్య సోయగాలు ప్రతిబింబించిన ఈ కార్యక్రమాలు దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేస్తాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, కేఆర్ సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, డీఈఓ వాసు దేవరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో "ధీటైన–బలమైన మన రాజ్యాంగం" అనే అంశంపై గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమం ప్రేక్షకులను రంజింపజేసింది. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర, న్యాయం–సామాజిక సమానత్వం వంటి విలువలను హృదయానికి హత్తుకునే రీతిలో చూపించారు. విజయ శంకర్ ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులు తేనెల తేటల ప్రదర్శన తేనెల తేటల మాటలతో, స్వరాల సమన్వయంతో అందించిన సంగీత కార్యక్రమం రక్తికట్టింది. భారతీయ సంగీత సంప్రదాయానికి అద్దం పట్టిన ఈ ప్రదర్శన విశేషంగా ప్రశంసలు అందుకుంది. కడియం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల రాజ్యాంగ విలువల ఆవిష్కరణ, కడియం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, సమానత్వ సూత్రంపై ప్రత్యేక ప్రదర్శన అందించి ప్రేక్షకుల నుండి అభినందనలు పొందారు. విద్యార్థులలో రాజ్యాంగ అవగాహన పెంపొందించడానికి ఈ ప్రదర్శన ఉపయుక్తంగా నిలిచింది. గురుకుల పాఠశాల విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు 'పాడుదమా స్వేచ్ఛా గీతం–ఎగురవెద్దుమా జాతీయ పతాకం' వంటి గీతాలు సందర్భోచితంగా ఉండి కార్యక్రమానికి ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చింది. ఈ గీతాలు ప్రాంగణంలో దేశభక్తి తరంగాలు నింపాయి. అంబేద్కర్ గిరిజన గురుకులం విద్యార్థిని జస్మిత ఇంగ్లీష్ ప్రసంగం ఆకట్టుకుంది. రాజ్యాంగ నేపథ్యం, దాని నిర్మాణ ప్రయాణం, సమకాలీన సామాజిక ప్రభావం అంశాలపై ఇంగ్లీష్‌లో అందించిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనపర్తి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని టీ శ్రీదేవి రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను శ్రద్ధభక్తులతో చదివి వినిపించడం ద్వారా మొత్తం సభను దేశభక్తి వాతావరణంతో నింపింది. ఆమె నాయకత్వంలో విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయండి..

**ఎన్‌హెచ్-365 బీబీ ప్యాకేజ్ - II ప్రాజెక్టు పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ఎంపీ పురంధరేశ్వరి**






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** గోదావరి పుష్కరాల దృష్ట్యా ఎన్‌హెచ్–365 బీబీ అప్‌గ్రేడేషన్ ప్యాకేజ్–II ప్రాజెక్టు పనులను నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని రాజమహేంద్రవరం ఎంపీ డాక్టర్ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశించారు. బుధవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పురోగతి, భూ స్వాధీనం, అడ్మినిస్ట్రేటివ్ క్లియరెన్సులు, నిర్మాణ సంస్థల పని తీరుపై విభాగాల వారీగా సమగ్ర వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన అనుమతులు, సాంకేతిక ఆమోదాలు, నిధుల విడుదలపై సమన్వయం చేసే బాధ్యతను ఆమె స్వయంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతం కోసం రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, ప్రాజెక్ట్ ఏజెన్సీలు ఒకే దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు సూచనలు అనుసరించి పనులు పూర్తి చేయాలని ఎంపీ సూచించారు. ప్యాకేజ్–II పరిధిలోని బుట్టాయిగూడెం–ఎల్ఎన్డీ పేట–పట్టిసం–కొవ్వూరు వరకు 44.845 కిలో మీటర్ల రహదారి నిర్మాణం ప్రజలకు, ప్రత్యేకించి రాబోయే పుష్కరాల సందర్భంలో జిల్లాకు అత్యంత అవసరమన్నారు. రహదారి నిర్మాణాలు ప్రమాణాలతో పాటు నాణ్యతతో వేగంగా పూర్తి కావాలన్నారు. అవసరమైతే రోజు వారీగా రివ్యూ నిర్వహించేందుకు ఎన్హెచ్ శాఖ సిద్ధంగా ఉండాలని ఎంపీ పురంధరేశ్వరి సూచించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు మినిట్స్ రూపంలో నమోదు చేసి వెంటనే సంబంధిత శాఖలకు పంపుతామని తెలిపారు. ప్యాకేజ్–IIలో భాగమైన భూ స్వాధీనానికి సంబంధించి తూర్పు గోదావరి జిల్లాలో అవసరమైన 74.055 ఎకరాల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. సాంకేతిక అనుమతులు, పర్యావరణ అనుమతులు, నదీ తీర నిర్మాణ అనుమతులు వంటి అంశాలన్నీ సమయానికి అందేలా జిల్లా యంత్రాంగం పర్యవేక్షణాన్ని పెంచుతోందని తెలిపారు. ఉన్నత స్థాయిలో అనుమతులకు సంబంధించిన వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పనులను విభజించి వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ రెండు వైపులా ఒకేసారి పనులు మొదలుపెడితే ప్రగతి రెట్టింపు వేగంతో సాగుతుందని సూచించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, బ్రిడ్జులు, కల్వర్టులు, బైపాసులపై నాణ్యత నియంత్రణ అత్యంత అవసరమన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్యాకేజీ–II నిర్మాణ అంశాలపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ కృష్ణమూర్తి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు, ఇరిగేషన్ ఎస్ఈ కే గోపినాథ్, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సామర్లకోట మండలంలో ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలు

**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 26..** కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలంలో బుధవారం కుమార సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో బాల త్రిపుర సుందరయ్య సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, వేద పండితులు వేమూరి సోమేశ్వర్ శర్మ, అల్లకి రాజగోపాల్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వల్లి దేవసేన సమేత కుమార సుబ్రహ్మణ్యస్వామి దివ్య కళ్యాణాన్ని ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కుమార సుబ్రహ్మణ్యం స్వామి దివ్య కళ్యాణాన్ని దర్శించడం ద్వారా శుభ ఫలితాలు లభిస్తాయని వేద పండితులు సోమేశ్వర శర్మ తెలిపారు. సూపరింటెండెంట్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పనసపాడు గ్రామంలో కుమార సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేశారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు సుబ్రమణ్య స్వామిని దర్శించారు.

## సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి వేడుకలలో ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, ఆదిత్య యానిమేషన్ వింగ్, ఆదిత్య బిజినెస్ స్కూల్ కు చెందిన ఎన్ఎస్ఎస్- యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు బుధవారం దేవాలయాల వద్ద విశేష సేవలు అందించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి సందర్భంగా వీరభద్రపురంలోని శ్రీ వల్లీ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులను, వృద్ధులను వరుసగా పంపించడం లోనూ, చంటి బిడ్డలకు సాయం చేయడంలోనూ సహాయ సహకారాలు అందించారు. రాజమండ్రి రూరల్ కొంతమూరులోని షణ్ముఖ పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న షష్ఠి ఉత్సవాల్లో తమ సహకారం అందించి, భోజన సమర్పణ కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించారు. ఒకే రోజు ఇక్కడ అక్కడ కార్యక్రమాలు చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి, పోలుకొండ సాయి, ఆకుల శిరీష, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విమలలను రాజమహేంద్రవరం ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ ఫణికుమార్, ఎస్కేఎన్ రెహమాన్, డీ రామకృష్ణ, ఎం చంద్రశేఖర్లు అభినందించారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 26..** కొత్తపేట నియోజకవర్గం లో బుధవారం సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజాము నుండి బారులు తీరి భక్తులు స్వామివారిని దర్శించుకుని, పూలు,పడగలు, తో తమ మొక్కలు తెచ్చుకున్నారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. సుబ్రహ్మణ్యం స్వామి దివ్య కళ్యాణాన్ని తిలకించడం ద్వారా శుభ ఫలితాలు లభిస్తాయని వేద పండితులు అన్నారు.
పోలీసులు బందోబస్తు నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు సుబ్రమణ్య స్వామిని దర్శించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కోనసీమలో కొబ్బరి రైతాంగానికి శాశ్వత పరిష్కారానికి చర్యలు

### - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**అమలాపురం (మనసులో మాట) నవంబరు 26:** కోనసీమ ప్రజలు కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకులా భావిస్తారని కొబ్బరి సాగుపై లక్ష కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వాటి పరిరక్షణ కోసం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మలికిపురం మండలం శంకరగుప్తం మండలం లో కేశనపల్లి లో ఉప్పునీటి డ్రెయిన్ వలన చనిపోయిన కొబ్బరి చెట్లను ఆయన పరిశీలించారు. ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడవడంతో సముద్రం నుండి వచ్చే ఉప్పునీరు డ్రెయిన్ ద్వారా కొబ్బరి తోటలోకి ప్రవేశించి అక్కడ వేలాది కొబ్బరి చెట్లు చనిపోవడం జరిగిందని రైతులు పవన్ కళ్యాణ్ కు వివరించారు. అక్కడి నుండి రాజోలు మండలం శివకోటిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు కోకోనట్ అభివృద్ధి బోర్డు లేదని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏపిలో కోకోనట్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తన దగ్గర డ్రైనేజీ వ్యవస్థ పై రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ డిసి రోశయ్య ఇచ్చిన రిపోర్ట్ ఉందని దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేవలం పథకాలపై మాత్రమే దృష్టి పెట్టిందని అభివృద్ధి గాలికి వదిలేయడం వలన రాష్ట్రంలో రోడ్లు, డ్రైన్లు శిథిలావస్థకు చేరడం వాటిని పట్టించుకునే నాధుడు లేకపోవడం ప్రస్తుత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సచివాలయావస్థను తీసుకొచ్చారని ఉద్యోగస్తులను అడ్డకోలుగా పర్మినెంట్ చేశారని వారికి ఇప్పుడు ప్రమోషన్ ఇవ్వాలంటే అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఎక్కడా సర్వీస్ రూల్ క్రమబద్ధీకరించకుండా ఇష్టానుసారంగా వారిని పర్మినెంట్ చేశారని అవన్నీ సరిచేసి వారికి ప్రమోషన్లు ఎలా ఇవ్వాలనే దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేను సీనియర్ అధికారులతో చర్చలు జరుగుతున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. లక్షల కోట్లు గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఖర్చు చేసిందని ఉద్యోగస్తులకు నెల,నెలా జీతం కూడా ఇవ్వలేని పరిస్థితిని జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని పవన్ కళ్యాణ్ మండపద్దారు. కూటమి ప్రభుత్వం అవన్నీటిని సరిచేసుకుంటూ ఇలాంటి ప్రధాన సమస్యలు పరిష్కరించడానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలని దానిపై కూటమి ప్రభుత్వం సమగ్ర నివేదికను ఏర్పాటు చేసుకుంటుందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ వాస్తవాలు అన్ని మీకు తెలియాలనే ఉద్దేశంతో మీకు చెప్పడం జరిగిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రిగా మీ సమస్యలు పరిష్కరించడానికి నేను మీకు అండగా ఉంటానని ఏదో వచ్చి మీకు కొన్ని కోట్లు ప్రకటించానని చెప్పి వెళ్లిపోవడానికి రాలేదని మీ సమస్యలను శాశ్వత పరిష్కార మార్గం చూపడానికి నేను మీ ప్రాంతం వచ్చానని పవన్ కళ్యాణ్ రైతులకు తెలిపారు .భవిష్యత్తులో యువతకు భవిష్యత్తు ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ఈరోజు కూటమి ప్రభుత్వం వెల్ఫేర్ స్కీమ్ తో పాటు అభివృద్ధికి పునాది వేస్తుందన్నారు. డిసి రోశయ్య ఇచ్చిన రిపోర్టు అధికారులు కూడా తెలుసుకుని ఉంటే బాగుండేదని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలకు అధికారులు మా దగ్గర రిపోర్ట్ ఉందని చెప్పడంతో రిపోర్ట్ మీ దగ్గర ఉండటం వల్ల ఉపయోగం ఏంటి దానిని రైతులతో చర్చించి ఉంటే ఇప్పుడు ఒక సానుకూల పరిష్కార మార్గం దొరికేదని పవన్ కళ్యాణ్ అన్నారు. 45 రోజుల్లో ఇక్కడ సమస్యకు ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్కు పవన్ కళ్యాణ్ సూచించారు. ఎంపీ హరీష్ తో కలిసి మేము





కేంద్ర ప్రభుత్వం దృష్టికి కోనసీమ కొబ్బరి డ్రైన్ల సమస్యను తీసుకెళ్లి పరిష్కారం మార్గాలకు నిధులు మంజూరు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే శంకర గుప్తం, కూనవరం డ్రైన్లు గతంలో ఇరిగేషన్ యాక్ట్ ప్రకారం ఎంత ఉండేవని ప్రస్తుతం ఆ డ్రైల పరిస్థితి ఏంటి అనే దానిపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక నాకు సమర్పించాలని ఇరిగేషన్ అధికారులకు పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

**కొబ్బరి చెట్లను నమ్ముకునే వారిని రోడ్డుపై పడేయవద్దు : పవన్ కళ్యాణ్**

కోనసీమలో 90 శాంతం ప్రజలు ఎక్కువ కొబ్బరి చెట్లపై ఆధారపడి ఉంటారని ప్రతి ఇంటికి ఐదు నుండి పది చెట్లు ఉంటాయని కొబ్బరి చెట్టే తమ పెద్ద కొడుకులా భావించి వారు జీవిస్తారని అలాంటి వారిని రోడ్ల మీద పడకుండా చూసే బాధ్యత అధికారులుదని పవన్ కళ్యాణ్ సూచించారు. ఉభయగోదావరి జిల్లాలో గతంలో పచ్చదనానికి మారుపేరుగా ఉండేవని రాష్ట్రం విడిపోవడానికి ఈ పచ్చదనం ఒక కారణమని పవన్ కళ్యాణ్ తెలిపారు. అయితే ప్రస్తుతం ఉభయ గోదావరి జిల్లాలో పరిస్థితి దానికి భిన్నంగా ఉందని ఎక్కడ చూసినా పచ్చదనం కనిపించడం లేదని ఎండిపోయిన చెట్లు పాడైపోయిన కాలువలు బోదెలు కనిపిస్తున్నాయన్నారు. వీటన్నిటికీ శాశ్వత పరిష్కార మార్గంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువగా డ్రైనేజీ వ్యవస్థ పై అధికారులు దృష్టి పెట్టాలని ఇది నా మొదటి ప్రయత్నం గా తీసుకున్న కొన్ని నిర్ణయాలని తిరిగి డిసెంబర్ రెండో వారంలో మళ్లీ ఇదే ప్రాంతానికి వస్తానని పవన్ కళ్యాణ్ తెలిపారు. అప్పటికి అధికారులు సమగ్ర నివేదికతో సిద్ధంగా ఉండాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అయితే రైతులు కొబ్బరి చెట్లు కు నష్టపరిహారం పై పంట నష్టం పై కొన్ని రాయితీలు ఇకళ్యాణ్ కు తెలపగా వరాలు ఇవ్వడానికి నేను ముఖ్యమంత్రిని కాదని బడ్జెట్ అంతా సీఎం చేతుల్లోనే ఉంటుందని గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు వలన రాష్ట్రంలో ఎక్కడా పూడికతీతలు లేకుండా పోయాయని దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి నేను కృషి చేస్తానని పవన్ కళ్యాణ్ రైతులకు తెలిపారు.

## గోవిందపురంలో నూతన సచివాలయం

### - ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 26..** జగ్గంపేటమండలం గోవిందపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 43.6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గోవిందపురం గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా పరిపాలనా సౌలభ్యం మరింత సులభవంతం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ ధృవపత్రాలు పొందడంతో పాటు వివిధ ప్రభుత్వ పనులు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. సామాన్యులకు రాజ్యాధికారం అందించిన రోజు ఈరోజు రాజ్యాంగ దినోత్సవం అని ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. గోవిందపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేదం వైద్యులు రవివర్మతో గ్రామ అభివృద్ధి పై కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం ఎమ్మెల్యేని, రవి వర్మ ని వివిధ పదవులు పొందిన నాయకులను గ్రామస్తులు శాలువాలు పూలమాల లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వెలిశెట్టి శ్రీను, ఎంపీటీసీ జానకి వరలక్ష్మి, నాని రాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, గ్రామ టిడిపి అధ్యక్షుడు రామిశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ రాజ్యాంగమే దేశానికి శరణ్యం

### - ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి శరణ్యమని వక్తలు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం దగ్గర జరిగిన 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు దాసి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి స్వతంత్ర్యం భారత దేశ ప్రజలు స్వయంగా పరిపాలన చేసేందుకు రాజ్యాంగం అవసరం కలిగిందని, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాటికే అభివృద్ధి చెందిన అనేక దేశాల రాజ్యాంగాలను ఆపోశన పట్టడం వలన వివిధ భాషలు, సంస్కృతులు, జాతులు కలిగినటు వంటి భారత దేశానికి లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర దళిత హక్కుల పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసినటువంటి ఈ భారత రాజ్యాంగాన్ని ఆ నాటి రాజ్యాంగ నిపుణులు ప్రశంసించడమే కాకుండా ఈ రాజ్యాంగం వల్ల భారతదేశం వివిధ కాలమాన పరిస్థితులను కూడా తట్టుకుని దీర్ఘకాలికంగా ప్రజల అభ్యున్నతికి పాటుపడుతోందని కొనియా డారు. పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దేశ ప్రజలందరికీ కూడా చెప్పవలసిన బాధ్యత ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత గన్ని కృష్ణ, దళిత గిరిజన నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, దారా ఏసురత్నం, అర్దాల కుమార్ బాబు, మర్రి బాబ్జి, సీహెచ్ సుబ్బారావు, ఆకుమర్తి చిన్న, కేజే సంజీవరావు, ఎల్వీ ప్రసాద్ రావు, జార్జి ఆంటోని, జంగం సుబ్బారావు, ఉసురుమర్తి రామారావు, కొల్లాటి చిట్టిబాబు, మోర్తరపు రాజబాబు, అంబటి సత్యనారాయణ, భీమారావు, రూపస్, కొమ్మర్తి బాబ్జీ, అజ్జరపు రమేష్, హాస్పిటల్ సత్యనారాయణ, కాశీ సత్యనారాయణ, కోనాల లాజరు, మల్లా రాజు, చాపల చినరాజు, బొర్ర చిన్ని, వెలుగు కుమారి, కోసూరి చండీప్రియ, మోతా నాగలక్ష్మి, విశ్రాంత డీఎస్పీ ప్రసన్నకుమార్, సానబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మాక్ అసెంబ్లీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ అభినందన

### -జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** జిల్లాలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. అందులో భాగంగా ప్రతి మండలం నుంచి ఒక విద్యార్థి చొప్పున మొత్తం 21 మంది విద్యార్థులు ఎంపిక చేసినట్లు డీఈఓ వాసుదేవరావు తెలిపారు. వీరిలో రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీలో పాల్గొన్న 8 మంది విద్యార్థులతో పాటు మిగిలిన 13 మందిని జిల్లా స్థాయిలో బుధవారం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తూ సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో భాగస్వామ్యం కావడం జిల్లా ప్రతిష్ఠను పెంచిందని, గ్రామీణ%-%పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సమానంగా ఇలాంటి వేదికలపై ప్రతిభ చాటడం హర్షణీయమన్నారు. రాజ్యాంగ విలువలను చిన్న వయసులోనే విద్యార్థుల్లో నాటేలా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి దిశగా దృఢంగా అడుగులు వేస్తుందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర అధ్యయనం ప్రాధాన్యతను గుర్తుంచుకోవాలని అధికార యంత్రాంగం సూచించింది. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, గురువులు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని నాయకులు కొనియాడారు.

**అమరావతి మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులు..**

అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన మాక్ అసెంబ్లీలో తూర్పు గోదావరి జిల్లా తరపున రాజానగరం నుంచి తోట సాయి సత్య గణేష్ (రఘుదేవపురం), రాజమండ్రి నగరం నుంచి కాండ్రేగుల ఇసాక్ కుమార్ (సిటీ ఎంపీఎల్ కార్పొరేషన్ హైస్కూల్), రాజమండ్రి రూరల్ నుంచి కందుకూరి సంధ్యా (వీరవరం), కొవ్వూరు నుంచి ఎం కౌసిక్ మునీంద్ర (చిక్కాల), నిడదవోలు నుంచి పీ దీర్కికా (ఖండవల్లి, పెరవలి మండలం), వీ హరి చరణ్ (కటకోటేశ్వరం), గోపాలపురం నుంచి కాసే నాగ బాలాజీ (జీ కొత్తపల్లి ఎస్ఆర్ఎల్) పాల్గొన్నారు.

**తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో సన్మానించబడిన విద్యార్థుల వివరాలు..**

అనపర్తి నుంచి తమలంపూడి శ్రీదేవి (పాతసొంతం), రాయుడు మానస (పెద్దాడ)బీ రాజానగరం నుంచి చెల్లూరి నాగ సూర్య చంద్రకళ శ్రీ (సంపత్‌నగరం), సోమలంకా సరన్ తేజా (రాజానగరం)బీ రాజమండ్రి నగరం నుంచి పిచ్చుక తేజస్విని, చెట్లపల్లి దీపాంజలి (గాంధీనగర్), రాజమండ్రి రూరల్ నుంచి సిహెచ్. జస్విత (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం), రాయుడు పవని (వీరవరం), కొవ్వూరు నుంచి ఎం వల్లి సాయి శ్రీ (వేగులూరు), ఎల్ ప్రసన్న లక్ష్మి (వేగులూరు), నిడదవోలు నుంచి ఎస్ పుష్ప కన్య (తాడిమల్ల), గోపాలపురం నుంచి బీ కౌసల్య (రాజంపాలెం), ఆర్ హరిణి (ప్రకాశరాయపాలెం) పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవ వరకట్న వ్యతిరేక దినోత్సవాలు




**ప్రత్తిపాడు (మనసులోమాట) నవంబరు 26..** ప్రత్తిపాడు మేజిస్ట్రేట్ కోర్టు పరిధిలోని మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవా దినోత్సవం వరకట్న వ్యతిరేక దినోత్సవాల సందర్భంగా కోర్టు భవనంలో బుధవారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్ గోపీనాథ్ ప్రజలకు న్యాయస్థానాల వల్ల కలుగు ఉపయోగాలను తెలియజేసారు .స్త్రీలపై ఎవరైనా వరకట్నం గురించి ఇబ్బందులకు గురి చేసిన వారికి ఉన్న చట్టాల గురించి ఆయన వివరించారు . అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను ప్రత్తిపాడు కోర్టు ఉద్యోగస్తులు అందరి చేత చెప్పించినారు. రాజ్యాంగం పవిత్ర గ్రంథం అని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల గురించి సిబ్బందికి ప్రజలకు వివరించి రాజ్యాంగ పీటికలోని అంశాలను తూచా తప్పకుండా పాటిస్తామని మెజిస్ట్రేట్ సిబ్బంది చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్టు సూపరింటెంట్ నరేష్ కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు. లీగల్ లిటిల్ సి క్యాంపుకు బార్ ప్రెసిడెంట్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దాపురం నియోజకవర్గంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 26..** పెద్దాపురం నియోజకవర్గంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ జ్యోతి రాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ అధికారులు సిబ్బందితో ప్రమాణ స్వీకారం చేయించారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీవిద్య అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగ విశిష్టతను వివరిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగబద్ధంగా విధులు బాధ్యతలు నిర్వర్తించాలని కమిషనర్ శ్రీవిద్య కోరారు. అధికారులు సిబ్బందితో ప్రమాణస్వీకారం చేయించారు. స్థానిక రైల్వే స్టేషన్ లో మేనేజర్ రమేష్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రపంచానికే మార్గదర్శిగా వ్యవహరించినట్లు స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. పెద్దాపురం మండల పరిషత్ లో ఎంపీడీవో సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. సామర్లకోట మండల పరిషత్ లో ఎంపీడీవో ఇమామహేశ్వరి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను నిర్వహించారు.



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వేష ధారణలో ఆకట్టుకున్న రాజమండ్రి డీఎంహెచ్ స్కూల్ విద్యార్థి వసి కుమార్
- రాజమహేంద్రవరం (మనసులో మాట)

# కలెక్టరేట్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**రాజ్యాంగ విలువలను అనుసరించి ప్రతి ఒక్కరూ నిబద్ధత కలిగి ఉండాలి - కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ వై మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** భారత 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నేడు మన దేశం ఉన్నత విలువలతో నిండిన భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజుగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం, సమగ్రత, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సహోదరత్వం విలువలను ప్రతిబింబించే మహత్తర గ్రంథం అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి అవకాశ సమానత్వం, మూల హక్కులు, కర్తవ్యాలు నిర్ధారించడమే కాకుండా, పరిపాలనను పౌర కేంద్రితంగా మార్చిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీతో ఉండాలని పిలుపునిచ్చారు. జస్టిస్, సామాజిక, ఆర్థిక సమానత్వం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలు ప్రతి పౌరుని జీవితంలో అనుసరించాల్సినవి అన్నారు. స్వతంత్ర పోరాట సమయం నుండి దేశంలో ఐక్యత ఉండటం, విభిన్న తత్వం కలిగిన ప్రజల మధ్య ఏకత్వం ఏర్పడిన ముఖ్యమైన సందర్భం దేశంలో రాజ్యాంగాన్ని బలపరిచిన ఘట్టమని గుర్తు చేశారు. అదే విధంగా, 1970, 1990 వరకు ప్రపంచంలో ఎన్నో దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేని పరిస్థితులు ఉండగా, మన దేశంలో 1947 లోనే మహిళలకు ఓటు హక్కు నిర్ధారించబడిన ప్రత్యేకతను కలెక్టర్ ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా మన భారత రాజ్యాంగాన్ని స్వీకరించటం మాత్రమే సరిపోదని, అందులో నిర్దేశించిన విలువలను మన జీవన విధానంలో ఆచరిస్తేనే అది సాకారం అవుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించిన విధంగా ఆచరించాల్సిన అంశాలు ఉన్నాయని, రాజ్యాంగం ఎంత మంచిదైనా, దాన్ని అమలు చేసే వారు చెడ్డవారైతే అది తప్పక చెడిపోతుందన్నారు. మనపై ఈ రాజ్యాంగం ఇచ్చిన బాధ్యతలను నిజాయితీ, కర్తవ్య నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. మనం మొదట భారతీయులం, ప్రస్తుతం భారతీయులం, భవిష్యత్తులో కూడా భారతీయులం అనే విషయాన్ని గుర్తెరిగి వ్యవహరించాలన్నారు.

జిల్లా పరిపాలనలో ప్రతి నిర్ణయం, ప్రతి కార్యక్రమం, ప్రతి పథకం రాజ్యాంగ స్ఫూర్తినే ప్రాతిపదికగా తీసుకుని అమలు అవుతుందని, వాటిని సమర్థవంతంగా ఆచరించాల్సిన బాధ్యత మనదే అన్నారు. పారదర్శక పాలన, సేవల వేగవంతమైన అందుబాటు, అవినీతి రహిత పరిపాలన, నిరుపేదలకు హక్కులు చేరేలా కఠిన నిఘా, సామాజిక న్యాయం ఇవన్నీ రాజ్యాంగం బాటలోనే నడుస్తున్నాయన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కంకణ బద్దులమై ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ "రాజ్యాంగం ప్రతి అధికారికి, ప్రతి పౌరునికి స్పష్టమైన విధులు, బాధ్యతలు నిర్దేశించిందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి విలువలు అత్యంత ముఖ్యమైనవని చెప్పారు. కాలానుగుణంగా దేశం, సమాజం, సాంకేతికత, ప్రజా అవసరాలు మారుతున్న సందర్భంలో రాజ్యాంగంలోని అనేక విభాగాలు సవరించబడి, ప్రజలకు మరింత సులభతరం, అందుబాటు పరిపాలన అందేలా మార్పులు చోటుచేసుకున్నాయి అన్నారు. మనమంతా చట్టబద్ధ పద్ధతిలో, బాధ్యతతో, పారదర్శకంగా, పౌరుల పట్ల గౌరవంతో, సేవే లక్ష్యంగా కర్తవ్యాలను నిర్వర్తించడం రాజ్యాంగం మనపై ఉంచిన నైతిక బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో టీ సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసు దేవరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ వాణి, పలువురు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దాపురంలో గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 26..** పెద్దాపురంలో బుధవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నూతన గో శాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మిస్తున్న హైటెక్ ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రాంగణంలో పండితుల వేదమంత్రాలతో గో పూజలు నిర్వహించి, గోశాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. నియోజకవర్గంలోని వృద్ధుల కోసం అధునాతన వృద్ధాశ్రమాన్ని నిర్మించడం ఆనందదాయకమని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజా సూరిబాబురాజు, పారిశ్రామికవేత్త మట్టే శ్రీనివాసరావు, తెలుగుదేశం నేతలు నూనె రామారావు అరీఫ్ ఆలీ, పాలకుర్తి శ్రీనివాస్ చౌదరి, బదుగు శ్రీకాంత్, అడబాల కుమార్ స్వామి, కందుల విశ్వేశ్వరరావు, రమణమూర్తి తదితర నేతలు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి
# ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 26..** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని సుందరపల్లి గ్రామం లో ఉన్న శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖ ద్వారం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. మంత్రి సుభాష్ సూచన మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, సీఎంఆర్ షాపింగ్ మాల్ వైజాగ్ మేనేజర్ మల్లెల బాబ్జి, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గౌతమి గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ముఖద్వారం నిర్మాణం కోసం మంత్రి సుభాష్ సిఎంఆర్ షాపింగ్ మాల్( వైజాగ్) వారిని కోరడం జరిగిందని, ఈ మేరకు సిఎంఆర్ ద్వారా సుందరపల్లిలో ముఖద్వారం నిర్మించేందుకు అవకాశం కలిగిందన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగానే కాకుండా, సి ఎస్ ఆర్ నిధులు, వ్యక్తిగతంగా కూడా అభివృద్ధి చేయడం ఆనందకరమన్నారు.నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా మంత్రి సుభాష్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకుడు శీరెడ్డి సత్తిబాబు, ఎంపీటీసీ తాడాల జానకి రామయ్య, అడపా వెంకటేశ్వరరావు, అడపా సత్తిబాబు, సుంకర ఉదయ్ కుమార్, సలాది సత్తిబాబు, రంకిరెడ్డి మణికంఠ, అమలకట్ల బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ




**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 26..** భారత రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించే దిశగా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని భారీ ర్యాలీని నిర్వహించారు.

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులలో అవగాహన పెంచడానికి ఈ ర్యాలీని చేపట్టారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలియజేసే ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం స్కూల్ జరిగిన సభలో ప్రిన్సిపాల్ కె.రాము మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి, యువతరం రాజ్యాంగ విలువల పట్ల కనబరచవలసిన గౌరవం గురించి తెలియజేశారు. రీజనల్ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ మన రాజ్యాంగం కేవలం చట్టాల సంకలనం మాత్రమే కాదు, ఇది మన దేశ నిర్మాణానికి మూలస్తంభం అని తెలియజేస్తూ విద్యారులు అందరితో రాజ్యాంగ ప్రవేశిక ను చదివించి ప్రవేశిక లో ఉన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 26..** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట గ్రామంలో నవంబర్ 26, తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను విద్యార్థులకు వివరించి లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం అని దృఢ సంకల్పంతో మొదలైన ఈ రాజ్యాంగం కొన్ని కోట్ల మందికి ఆధారంగా కుల వివక్షత లేకుండా అన్ని మతాలు అన్ని కులాలు ఒక్కటే మాదిరిగా ఉన్న ఏకైక గ్రంథం అని అందరికీ సమానంగా ఈ గ్రంథం ఆమోదించబడిందని మరియు ఈ రాజ్యాంగ ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగ్గంపేట మండల అధ్యక్షుడు జి అరుణ్ కుమార్ సభ్యులు సాయి, వర్మ మరియు పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ విలువలు పాటిస్తూ
# ఉత్తమ పౌరులుగా మెలగాలి

**- డైట్ ప్రిన్సిపాల్ ఆర్జేడీ రాజు - డైట్ కాలేజీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** భారత రాజ్యాంగ విలువలు పాటిస్తూ ఉత్తమ పౌరులుగా మెలగాలని బొమ్మూరు డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్జేడీ రాజు అన్నారు. బొమ్మూరు ప్రభుత్వ డైట్ కళాశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు ఎం రామకృష్ణ తెలుగు వ్యాఖ్యానం అందరినీ అలరించింది. కళాశాల హ్యూమానిటీస్ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ సుభాషిణి, ఎస్ రవికుమార్ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు ఎస్ రవికుమార్ మాట్లాడుతూ వెనకబడిన, బలహీన వర్గాల పక్కన కూడా ఒక బలం ఉంటుంది అదే మన రాజ్యాంగం అన్నారు. కళాశాల అధ్యాపకులు చూడామణి, మహమ్మద్ జిలానీ భాషా, కృష్ణసాయిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను, రాజ్యాంగ రచయితల ఆశయాలను ఉద్ఘాటించారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రూపొందేందుకు సాంఘిక అధ్యయనాలలో భాగంగా పౌర శాస్త్ర పాఠ్యాంశాలు నుండి రాజ్యాంగం ఆవశ్యకత, రాజ్యాంగ అంశాలను నేర్చుకుంటారు. అందుకే ఈ రోజున సాంఘిక శాస్త్ర దినోత్సవంగా కూడా జరుపుకుంటారని అధ్యాపకులు రవికుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేష్ రామలింగేశ్వరరావు, సాయి రామకృష్ణ, రాజా రమేష్, సుగుణ, దుర్గ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 26..** మండలంలోని స్థానిక అభివృద్ధి శాఖ కార్యాలయం నందు అభివృద్ధి శాఖ అధికారి శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రౌతులపూడి మండలాధ్యక్షురాలు గంటిమల రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని 76 అడుగు పెడుతున్నామని గంటి మల్ల రాజ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి శాఖ కార్యాలయం ఎన్ ఏర్జీఎస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలకు శంకుస్థాపన చేసిన
# ఎమ్మెల్యే జ్యోతుల



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 26..** గండేపల్లి లో ఇంటర్మీడియట్ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన కి పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో సింగరం పాలెం వెళ్లే రహదారి పక్కన శివ పార్వతి నగర్లో ,రాజమహేంద్ర గ్రామానికి చెందిన ప్రతిష్ట ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నిర్మాణం చేపట్టేందుకు తీసుకున్న స్థలంలో బుధవారం కరస్పాండెంట్ వరలక్ష్మి దంపతులు శంకుస్థాపన కార్యక్రమాన్ని యాజమాన్యం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం యాజమాన్యంతో మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు చదువు చెప్పడంలో వారి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, జాగ్రత్తగా విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా యాజమాన్యం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్రావు మండల మాజీ సొసైటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పరిమి బాబు మండల యువత అధ్యక్షుడు సుంకవల్లి రమేష్ బి రామకృష్ణ. ఎలమాటి కాశి. చాగంటి వీర వెంకట సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని ఒక పుస్తకంగా కాకుండా,
# ఒక బాధ్యతగా చూడాలి

**- ఒమ్మి రఘురామ్**

**వివేకానందాలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**




**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 26..** మన దేశ చరిత్రలో ఎంతో గౌరవవంతమైన రెండు సందర్భాలు రాజ్యాంగ దినోత్సవం మరియు జాతీయ న్యాయ దినోత్సవంలను పురస్కరించుకొని జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలు అంబేద్కర్ మరియు బాబు రాజేంద్రప్రసాద్ తదితర దేశ నాయకుల వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూరాజ్యాంగ దినోత్సవం 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించిందని. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మనం జరుపుకుంటామన్నారు.మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైన,అత్యంత సమగ్రత కలిగిన రాజ్యాంగమని.రాజ్యాంగం మన ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ,సమానత,న్యాయం, స్వాభిమానం అనే విలువలను అందిస్తుందని.మన హక్కులు మనకు శక్తినిస్తాయని,మన కర్తవ్యాలు దేశాన్ని బలంగా నిలబెడతాయన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తో పాటు శ్రమించిన రాజ్యాంగ నిర్మాతలందరికీ మనం ఈ రోజున కృతజ్ఞతలు తెలపాలన్నారు.వారు మన దేశ భవిష్యత్తును నిర్మించిన శిల్పులని అన్నారు.జాతీయ న్యాయ దినోత్సవం కూడా ఇదే రోజున జరుపబడుతుందని.ఎందుకంటే ఈ రోజే మన దేశ న్యాయ వ్యవస్థకు పునాది అయిన రాజ్యాంగం ఆమోదించబడిందని అన్నారు. న్యాయవ్యవస్థ అంటేతప్పు చేసిన వారిని శిక్షించడం మాత్రమే కాదు, నిర్దోషులను రక్షించడం, బలహీనులకు బలంగా నిలబడటం, ప్రజల హక్కులను కాపాడటం కూడా అని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయసేవలో పనిచేసే అందరూ ప్రజల న్యాయహక్కులను రక్షించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, వారికి మనం గౌరవం తెలియజేయాలన్నారు.ఈ రెండు దినాలు మనకు ఒక సందేశం ఇస్తాయని అవి మన రాజ్యాంగాన్ని గౌరవించాలని,హక్కులను వినియోగించుకోవాలని, కర్తవ్యాలను నిర్వర్తించాలని, న్యాయం,సమానత,సత్యం అనే విలువలను మన జీవితంలో పాటించాలన్నారు. మన దేశం ముందుకు సాగాలంటే, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని ఒక పుస్తకం కాకుండా, ఒక బాధ్యతగా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 30న విజయవాడలో
# కాపునాడు స్వర్ణోత్సవ సభ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో ఈ నెల 30న ఆదివారం నిర్వహించబోయే కాపునాడు స్వర్ణోత్సవ సభకు (గోల్డెన్ జూబ్లీ మీటింగ్) బయలుదేరే నిమిత్తం, దేవి చౌక్ లోని కాపునాడు కార్యాలయంలో కార్యవర్గం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్ మాట్లాడుతూ విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరుగు కాపునాడు స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. జాతీయ అధ్యక్షుడు గాళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు కాపు సామాజిక వర్గీయులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్ స్థాయి కార్యవర్గ అధ్యక్షుడు ముమ్మిడి వీరబాబు, ప్రధాన కార్యదర్శి దేశినీడి రాంబాబు, నగర అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, రూరల్ అధ్యక్షుడు పిల్లా దుర్గా ప్రసాద్, కార్యదర్శులు ర్యాలీ రామకృష్ణ, పసలపూడి లక్ష్మీనారాయణ, కార్మిక విభాగం అధ్యక్షుడు సియాద్రి నాగభూషణం, యువజన విభాగం కార్యదర్శి సోడసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## వైభవంగా జగన్మోహిని కేశవ స్వామి మాస్ కల్యాణం

**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 26..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి మాస్ కల్యాణ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అందంగా ముస్తాబు చేసిన కళ్యాణ మండపంలో కళ్యాణాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారికి పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే జగన్మోహిని కేశవ స్వామి, వేణుగోపాలస్వామి, ఆలయానికి వచ్చే భక్తులు ఆలయ గర్భాలయ లోకి ప్రవేశం ఉందని,ప్రసిద్ధి చెందిన ఆలయంలో భక్తులు వివాహం, సంతానం, విద్య,, ఉద్యోగం,బదిలీ,పదోన్నతి,విదేశీయానం,ఆరోగ్యం,వ్యాపారం, వంటి కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం, మాస కల్యాణంలో పాల్గొని భక్తులు నేరుగా ఆలయం వద్ద రూ 750 చెల్లించి కళ్యాణం లో పాల్గొన్న వచ్చునని, లేదా ఆన్లైన్లో చెల్లించవచ్చు . మాస కల్యాణంలో పాల్గొనే భక్తులకు, ఆలయం లో ఏర్పాట్లు చేసి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో షష్ఠి మహోత్సవం



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 26:** ముమ్మిడివరం నగరపంచాయతీ క్రాపచింతలపూడిలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి ఆలయంలో కళ్యాణం, హెూమాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలానే ముమ్మిడివరం, ఠాణేలంక, కొత్తలంక గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో కూడా షష్ఠి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 26.** ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గం పోలవరం కాలువ గట్టుపై శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిష్టించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వేలాదిగా భక్తులు హాజరయ్యారు. గండేపల్లి మండలం తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గంలో పోలవరం కాలవ గట్టు పక్కన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 18 అడుగుల విగ్రహ ఆవిష్కరణ, శిలా మూర్తి ప్రతిష్ట మహోత్సవం సీతానగరం మండలం చిన్న కొండే పూడి గ్రామకాపరస్తులు యనమదల నాగేశ్వరరావు పద్మ దంపతులచే విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కారనిర్వాక అధ్యక్షులు, యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరయ్యారు. ముందుగా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదా స్వీకరించారు. వేలాదిగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి ఆ స్వామివారిఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, పాలచర్ల మంగారావు, కందుల వీరబాబు, అడబాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల అమలుపై కార్మికులు ధర్నా

### పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్




**కాకినాడ(మనసులో మాట ), నవంబర్ 26:** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కాకినాడ మెయిన్ రోడ్డు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం బాలాజీ చెరువు వరకు ర్యాలీ చేశారు. మొదట పోస్ట్ ఆఫీస్ వద్ద ఏఐటియుసి జిల్లా కోశాధికారి కె బోడకొండ, ఏపీఎంఎస్ఆర్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివకుల వెంకటరావు రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు పలివెల వీరబాబు సభ్యులతో రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ధర్నాని ఉద్దేశిస్తూ ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ అప్పారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఆదినారాయణమూర్తి, ఐఎన్టియుసి ఏపీ %డ% తెలంగాణా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరి రాజులు మాట్లాడుతూ కార్మికులను సంప్రదించకుండా కార్మిక హక్కులు కాలరాస్తు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, స్కిం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఢిల్లీ రైతాంగ పోరాటానికి మోడీ క్షమాపణ చెప్తూ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ 5 ఏళ్ళు గడిచినా అమలు చేయలేదని, తక్షణం చట్టం చేయాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించేలాగా ప్రత్యేక చట్టాన్ని చేయాలని, ఉపాధి హామీ పథకంలో కేవైసీ పేరుతో తొలగించిన 26 లక్షల కార్మికులను తక్షణం పునరుద్దరించి, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, ఉపాధిహామీ కార్మికులకు రోజు వేతనం 600 చెల్లించాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, ఏలేరు ఆధునీకరణ పనులు తక్షణం చేపట్టి వ్యవసాయానికి ఊతమివ్వాలని డిమాండ్ చేశారు.

లేబర్ కోడ్లపై దేశ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మోడీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధపడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ఎలక్ట్రోరల్ బాండ్ రాజకీయ విరాళాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొనడాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, భారతీయ ప్రియ, అంగన్వాడీ సంఘం నాయకులు భవాని, వరలక్ష్మి, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ విజయ్ కుమార్, శేషు, రమేష్, కృష్ణవేణి, తలుపులమ్మ, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు ధర్మ, సోమరాజు, రాజబాబు, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్ష, కార్యదర్శులు అప్పులస్వామి, ఎం వర్మ, దుంపల ప్రసాద్, అప్పారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రకాష్, ప్రసాద్, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ దుర్గాప్రసాద్, టాటా మ్యాజిక్ సంఘం నాయకులు కొప్పిసెట్టి సత్తిబాబు, అజయ్ కుమార్, టి రాజా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హరినాథ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మోర్తా రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు అప్పారావు, ఎం అనిల్ కుమార్ రాజు, ఎం రాజేంద్ర రావు, కృష్ణ, ఐఎన్టియుసి నాయకులు జిన్నా, పెద్ది శంకర్, వి రాజు, మూర్తి, సాయి గణేష్, ఐఎఫ్టియు నాయకులు గుబ్బల ఆదినారాయణ, రఘువులు, ఏఐఎఫ్టియు నాయకులు గుబ్బల ఆదినారాయణ, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు జి బాలరాజు, మారుకుర్తి యేసు, పి ఆదివిష్ణు, రైతు సంఘం నాయకులు జి వెంకటసుబ్బరెడ్డి, నీలపాల సూరిబాబు, సిహెచ్ నారాయణరెడ్డి, కే నాగేశ్వరావు, సత్యనారాయణ, ఏఐఎఫ్టియు నాయకులు అంజిబాబు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, వైసీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ ప్రజలంతా ఇంత ఉన్నంతగా జీవిస్తున్నారంటే ఆది కేవలం ఆ మహెూన్నత వ్యక్తి పుణ్యమని, ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని చేరువ చేసిన ఘనత ఒక్క అంబేద్కర్ కే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వెప్పర్తి ఫణి కుమార్, వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాప రాజా, పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగ కార్యదర్శి అప్ప పరిమళ కుమార్ (నాని ), తోడేటీ రాహుల్, కొల్లి వెంకటరత్నం (నాని), జాల మోషే, మేడిశెట్టి కిరణ్ (టింకు), వాసంశెట్టి నాగ సూర్య శ్రీనివాస్, షటర్ భాష, పట్టా ఉత్తేజ్, తాటిపూడి విజయరాజు, కోల్లి నాని, మెరుగొల్ల చిన్నబాబు, చెల్లుబోయి నరేష్, బడిగంటి మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకం...

### ఉన్నత విలువలు కల్గినదే మన భారత రాజ్యాగం.. - ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 26..** భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని డిప్యూటీ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ అన్నారు. 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కమిషనర్ ఎన్ వి వి మాట్లాడుతూ దేశ పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగమనేది ఒక దిక్సూచి లాంటిదని కుల మత లింగ ప్రాంత భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వందేళ్ల ముందు చూపుతో ఓ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని వెల్లడించారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశికను అందరి చేత చదివించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్.ఈ. పి. వెంకట్రావు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ డిసిపి కృష్ణారావు ఏసీపీ శ్రీధర్ డిపిఆర్ఓ శైలజ మేనేజర్ ఎస్ సీతారాం అకౌంటెంట్ రామశాస్త్రి తదితర అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ఐలాండ్లో సుబ్రమణ్యషష్ఠి మహోత్సవాలు



**ఐ. పోలవరం (మనసులో మాట) నవంబర్ 26..** సర్వ శుభకరుడు శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్యేశ్వర స్వామి వారి షష్టి తీర్థ మహెూత్సవం వేడుకలు ఐ పోలవరం మండలంలో వాడవాడల భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. గుత్తెనదివి ..వేమవరం, కొమరగిరి , ఐ. పోలవరం, మురమళ్ళ, కేసన్న కురుపాలెం తదితర గ్రామాల్లో కొలువైన ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో షష్టి మహెూత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజాము నుండి అధికసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ రోజు త్రిశూల స్నానం , రాత్రికి పుష్పోత్సవం తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఏర్పాట్లు ఆలయ కమిటీ పర్యవేక్షిస్తోంది. గుత్తెనదీవి వేమవరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి తీర్థం అటహాసంగా జరిగింది. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రైతు యువజన కమిటీ ఆధ్వర్యంలో షష్టి తీర్థం మహెూత్సవ ఏర్పాట్లు వైభవంగా జరిగాయి. జి వేమవరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దులు ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్, పలువురు ప్రముఖులు శ్రీ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి జిల్లాకు ఐదు పథకాలు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 26:** ఈనెల 23, 24, 25వ తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో జరిగిన 41వ సీనియర్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఐదు పథకాలు (4బ్రాంజ్, 1 సిల్వర్) సాధించడం జరిగిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి బి అర్జునరావు తెలిపారు. పి హరి కిరణ్ సిల్వర్ మెడల్ సాధించగా, వై గంగాభవాని, జి వంశీ, ఎల్ వెంకన్న దొర, ఎం హర్షవర్ధన్ లు బ్రాంజ్ మెడల్స్ సాధించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ కి పి భార్గవి కోచ్ గాను, ఆర్ మణికంఠ మేనేజర్ గాను వ్యవహరించడం జరిగిందన్నారు. సీనియర్ ఏపీ టీం జాతీయస్థాయిలో రెండవ స్థానాన్ని పొందడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన వారిని డి ఎస్ డి ఓ సతీష్ కుమార్, జిల్లా ఒలింపి అసోసియేషన్ ప్రెసిడెంట్ డి వీరభద్రారెడ్డి, టైక్వాండో జిల్లా అధ్యక్షులు జి ఎలీషా బాబు, ఏ మధుసూదన్ రావు, కోచ్ లు డీఎన్ సత్యనారాయణ, ఎన్ తులసి, కెవి సత్యనారాయణ, ఎంపీ త్రిమూర్తులు, ఎన్ రత్న అభినందించారు.



### కాకినాడ జిల్లాలో ఘనంగా

# సంవిధాన్ దివాస్

**- భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం..**
**- ట్రేని కలెక్టర్ మనీషా**

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 26..** భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సంవిధాన్ దివాస్ కార్యక్రమం బుధవారం సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ, కలెక్టరేట్ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, డిప్యూటీ కలెక్టర్ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ తదితరులతో కలిసి భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మానీషా అందరితో కలిసి రాజ్యాంగ పీఠికను ముక్తకంఠం తో చదివి, పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ఆమోదం పొందిందన్నారు. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చిందని, తద్వారా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని ఆమె తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును సంవిధాన్ దివాస్ గా హమారా సంవిధానం హమారా స్వాభిమాన్ అనే ఇతి వృత్తంతో జరుపు కుంటున్నామన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన పవిత్ర రాజ్యాంగం స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో పెంపొందించుకొని రాజ్యాంగ ఆశయాలకు, విలువలను కాపాడేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఈవో, సోషల్ వెల్ఫేర్ జేడీ, డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ ఏవో చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ లో వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 16..** సుబ్రహ్మణ్య షష్టి మహా పర్వదినం పురస్కరించుకొని కాకినాడ జిల్లాలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాలు ఆధ్యాత్మిక శోభను బుధవారం సంతరించుకున్నాయి. పెద్దాపురం మండలం జి.రాగంపేట లో, సామర్లకోట పట్టణం శ్రీ జగదీశ్వర స్వామి ఆలయంలోనూ, సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలోని ఆలయంలో ఇంకా పెద్దాపురం నియోజక వర్గ పరిధిలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జి రాగంపేట గ్రామంలోని ఆలయ ఆవరణలోని పుట్టల వద్ద భక్తులు భారీగా చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము 4 గంటల నుండి ఆలయానికి భక్తులు చేరుకొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఎటువంటి అవాయించిన సంఘటనలు జరగకుండా పెద్దాపురం ఎస్ఐ మౌనిక, సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో స్థానిక సిఐ ఎ కృష్ణ భగవాన్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, డ్రోన్ ల సహాయంతో ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. అలాగే సామర్లకోట జగదీశ్వర స్వామి ఆలయంలో జరిగిన సుబ్రహ్మణ్య షష్టి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారి కళ్యాణ పూజలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇంకా పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ భీమేశ్వరాలయంలో సుబ్రహ్మణ్య స్వామి ఉపాలయంలో ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

### బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో

## షష్ఠి లో పలు సేవా కార్యక్రమాలు



**కిర్లంపూడి (మనసులో మాట) నవంబరు 26..** సుబ్రహ్మణ్య షష్ఠి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో కొలువైయున్న సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము 4 గంటల నుండి ఆలయానికి భక్తులు చేరుకొని భక్తి శ్రద్ధలతో పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నార్తిని,దాహర్తిని తీర్చడానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో స్వర్గీయ బొదిరెడ్ల తాతారావు ఆశీస్సులతో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి,జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు మార్గ మధ్యలో తన నివాసం వద్ద భక్తులకు మజ్జిగ, త్రాగునీరు,పులిహెూర ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో లయన్స్ సుబ్బు యూత్ సభ్యులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.ఈ సందర్భంగా భక్తులు పలువురు బొదిరెడ్ల సుబ్బారావు చేసిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## జిల్లా ల పునర్విభజనలో

# మారుతున్న జిల్లాల స్వరూపం

### కోనసీమ లో మూడు మండలాలు తూర్పు గోదావరి జిల్లాలో విలీనం - కోనసీమ జిల్లాలోనే యధావిధిగా రామచంద్రపురం

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 26:** జిల్లాల పునర్విభజనతో మరోసారి జిల్లాల స్వరూపం మారనుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు రకాల మార్పులు చోటు చేసుకోనున్నాయి. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన మార్పులు చేర్పులపైన పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటి వరకూ డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న మండపేట, రాయవరం, కపిలేశ్వరం మండలాలను రాజమహేంద్రవరం డివిజన్ లో విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న రామచంద్రపురం మండలం కాకినాడ జిల్లాలో విలీనం చెయ్యాలంటూ వాళ్ళు డిమాండ్ బలం గా వినిపించినా కోనసీమ జిల్లాలోనే కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారు. ఎటువంటి మార్పులు చెయ్యలేదు. కాకినాడ జిల్లా కాకినాడ డివిజన్లో పరిధిలో ఉన్న సామర్లకోటను పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేయనున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భాగంగా ఉన్న రంపచోడవరాన్ని నూతన తూర్పుగోదావరి జిల్లాలోకి విలీనం చేసేందుకు తొలిత ప్రతిపాదించారు. 24.48 లక్షల జనాభాతో రాష్ట్రంలో కెల్లా పెద్ద జిల్లాగా మారనున్నడంతో ఆ ప్రతిపాదనను విరమించారు. పోలవరం జిల్లాకు గ్రీన్ సిగల్‌పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలను అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, అనిత నారాయణ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో బృందం జిల్లాల పునర్విభజనపై అధ్యయనం చేసింది. కేబినెట్ మంత్రుల ప్రతిపాదనలపై సిఎం చంద్రబాబు సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాలను, ఐదు డివిజన్‌లలో ఒక మండల కేంద్రాన్ని కొత్తగా ప్రకటించారు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. రంపచోడవరం చింతూరు డివిజన్లతో పాటు పోలవరం మండలాన్ని కలుపుతూ కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. పోలవరం ముంపు ప్రాంతాలు అభివద్ధి లక్ష్యంగా నూతన జిల్లాను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. రంపచోడవరం డివిజన్‌లో దేవీపట్నం, వై.రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలను చేర్చారు. చింతూరు డివిజన్ పరిధిలో ఎటపాక చింతూరు, కూనవరం వర రామచంద్రపురం మండలాలను చేర్చారు. వైసిపి హయాంలో రంపచోడవరం, చింతూరు డివిజన్లను, పాడేరు, అరకును కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా మర్చారు. దీంతో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జిల్లా కేంద్రమైన పాడేరు చింతూరుకి 215 కిలోమీటర్ల దూరం ఉండడంతో నానా కష్టాలు పడ్డారు. వీటిని దృష్టిలో పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే పోలవరం ప్రజలు జిల్లా కేంద్రమైన రంపచోడవరం రావాలంటే కొన్ని ఇబ్బందులు తప్పవు. వారు పోలవరం నుంచి రాజమహేంద్రవరం వచ్చి అటు నుంచి రంపచోడవరం వెళ్లాల్సి వుంటుంది. దీనిపై ప్రజల్లో భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నూతన జిల్లాగా ఏర్పాటు చేయడం పట్ల గిరిజనుల్లో హర్షం వ్యక్తమ అవుతుంది. ఇదిలా ఉండగా తూర్పు గోదావరి జిల్లాలో విలీనమైన గోపాలపురం మండలాన్ని ఏలూరు జిల్లాలో విలీనం చేస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కాని సమీక్షలో దీనిపై ఎలాంటి ప్రకటన రాలేదు. మార్పులు, చేర్పులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టింది.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

### - ఎంపీడీవో రాంబాబు ఉద్ఘాటన



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 26..** భారత ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగం దేశాన్ని ఏకత్వంగా కట్టిపడేసే అపూర్వమైన పత్రం రాజ్యాంగం అని మన హక్కులను, కర్తవ్యాలను, ప్రభుత్వ పాలనా వ్యవస్థను స్పష్టంగా నిర్వచిస్తూ దేశ అభివృద్ధి దిశను నిర్దేశించే ఈ రాజ్యాంగాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో జే రాంబాబు అన్నారు. బుధవారం భారతరాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు , గ్రామ సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదని, అది దేశ ప్రజల ఆశయాల ప్రతిబింబమని అన్నారు. మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు అనేక రాజ్యాంగ నిర్మాతల కృషి ఫలితంగా పుట్టిన ఈ మహత్తర గ్రంథం భారత ప్రజాస్వామ్యాన్ని స్థిరంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని విలువలుస్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వంప్రతి భారతీయుడి జీవన్మార్గాన్ని ప్రకాశవంతం చేసే దీపస్తంభాలేనని రాంబాబు పేర్కొన్నారు. ఈ విలువలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరం మన కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే దేశం నిజమైన అర్థంలో అభివృద్ధి సాధించగలదని తెలిపారు. రాజ్యాంగం అందించిన పౌర హక్కులను వినియోగించుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని హితవు పలికారు. విద్యాసంస్థల్లో రాజ్యాంగ అవగాహనను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టడం, యువతలో ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన కల్పించడం అత్యవసరమని సూచించారు. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పౌరసత్వ బాధ్యతలను గౌరవించి దేశ సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని సంకల్పించారు. రాజ్యాంగ ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చాటి చెప్పింది. రాజ్యాంగంలోని విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణిరావు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మహాలక్ష్మి ,మైధిలి ,నాగరాజు ,సత్యనారాయణ , రాజేంద్ర ,పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్, శ్రీనివాస్ ,సూరిబాబు ,అనంతలక్ష్మి, హేమాదేవి, చంద్రశేఖర్ ,చాందిని ,సుబ్బారాయుడు, శ్రీనివాస్ , గ్రేడ్ 5 కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకం

### ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 26:** భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ అన్నారు. 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కమిషనర్ ఎన్ వి వి మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగమనేది ఒక దిక్సూచి లాంటిదని.. కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వందేళ్ల ముందు చూపుతో ఓ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని వెల్లడించారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశికను అందరి చేత చదివించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, డిసిపి కృష్ణారావు,ఏసీపీ శ్రీధర్ డిపిఆర్ఓ శైలజ, మేనేజర్ సీతారాం, అకౌంటెంట్ రామశాస్త్రి, తదితర అధికారులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు

# రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం

### శాసన సభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 26..** సార్వభౌమ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలిచిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేట నందు నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కొండబాబు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచమని, భారతదేశంలోని ప్రతి పౌరుని హక్కులను కాపాడే గ్రంథం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజలకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, బూరిగ ఆశీర్వాదం, ఎండీ ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు, దొర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బొడ్డుపల్లి నాని, వరప్రసాద్, బత్తిన ఉమా, సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగాసుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తులు
### సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసం

**కాజులూరు (మనసులో మాట) నవంబరు 26..** సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా దేవాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని పల్లిపాలెం కోలంక దుగ్గుదుర్రు కాజులూరు శీల అయితపూడి జగన్నాథగిరి గొల్లపాలెం తదితర గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ ప్రారంభమైంది. ప్రత్యేక పూజలు, అర్చనాలు, శాంతి హెూమాలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. దూర ప్రాంతాల నుండి కూడా కుటుంబ సమేతంగా భక్తులు తరలివచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలబాలికల సాంప్రదాయ నృత్యాలు, భక్తి గేయాలు, వాద్య విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. స్థానిక కళాకారులు పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. దేవాలయ కమిటీ భక్తుల కోసం ప్రసాద వితరణతో పాటు నీరు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమైంది. సంప్రదాయం – సాంస్కృతిక వైభవం – భక్తి ఉత్సాహం కలిసి ఈ ఏడాది సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను విశేషంగా నిలబెట్టాయి. స్వామి దర్శనం చేసుకున్న భక్తులు పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదిస్తూ సంతోషంగా తిరిగి వెళ్లారు.


# కాపవరం హైస్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### ప్రధానోపాధ్యాయులు గోపాల కృష్ణారావు



**అనపర్తి ( మనసులో మాట) నవంబరు 26:** బిక్కవోలు మండలం కాపవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. వ్యాసరచన వక్తృత్వం, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. అలాగే మాక్ అసెంబ్లీ కూడా చక్కగా నిర్వహించారు. ప్రపంచంలోనే గొప్పదైన మన భారత రాజ్యాంగ రూపకల్పనలో పాలుపంచుకున్న, ఎందరో మేధావుల చిత్రపటాలను విద్యార్థులు చేతబూని వారి కృషిని తెలుసుకుంటూ, రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని అవగాహన చేసుకున్నారని ప్రధానోపాధ్యాయులు పి. గోపాలకృష్ణ రావు తెలియజేశారు. రాజ్యాంగం వీరందరి కృషి అని తెలియజేస్తూ ఫోటోలు కూడా దిగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర రాఘవరెడ్డి, టి వి ఎస్ ఎన్ రెడ్డి, వై బి యస్ ఆచార్యులు, యస్ రవి కుమార్, సి హెచ్ కోమలి, కె రవి భాస్కర రెడ్డి, డి.లోవకుమారి,సిహెచ్.చైతన్య, డి రవిబాబు పాల్గొన్నారు.

# యానాం లో ఘనంగా సుబ్రహ్మణ షష్ఠి వేడుకలు



**యానాం (మనసులో మాట), నవంబరు 26:** పవిత్ర సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు బుధవారం యానాంలో ఘనంగా జరిగాయి. స్వామివారి దర్శనానికి తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. యానాం శివాలయం, కనకాలపేట ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్, పుదుచ్చేరి ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తదితరులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## మోడరన్ విద్యాసంస్థలలో

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 26..** పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.వి.రావు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణతో పాటు విధులను కూడా నిర్వర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటికి మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా రాజ్యాంగం ఆశయాన్ని నెరవేర్చడానికి భారతీయులంతా కృషి చేయాలన్నారు. ఎన్.ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి.మాణిక్యం, ఎ.శ్రీనివాస్, ఎన్.సుధాకర్, మోడరన్ స్టాప్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ సేవా దేవుని సేవ

# మానవత్వం యొక్క అంతిమ లక్ష్యం..

### - డాక్టర్ అడ్డాల



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 26..** స్థానిక ఆదిత్య కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిత్య కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఇ వి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మన కాకినాడ నగరం లో గత రెండున్నర దశాబ్దాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా అడ్డాల సేవలు అభినందనీయమని అన్నారు. డా అడ్డాల నాగమల్లి జంక్షన్ వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాలలో ఎంతో మంది కి నాణ్యమైన దంత వైద్యం అందిస్తూ వస్తున్నారని,అలాగే పలు స్వచ్ఛంద సంస్థ ల ద్వారా నిరంతర సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మానవ సేవ దేవుని సేవ అని, సాటి మనుషులకు నిస్వార్థంగా సేవ చేయడం అంటే దేవునికి సేవ చేయడమే అని,. ఒకరి కష్టాల్లో సహాయం చేయడం, వారిని ఆదుకోవడం, ప్రేమతో ఉండటం ద్వారా నిజమైన దైవత్వాన్ని పొందవచ్చని, ఇది మానవత్వం యొక్క అంతిమ లక్ష్యమని, ముందుగా తోటి వారికి సహాయం చేయాలని, ఆ తర్వాత భగవంతుని ధ్యానం చేయాలని అప్పుడు భగవంతుని ఆశీస్సులు లభిస్తాయని, దైవారాధన అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, వారి జీవితాల్లో ఆనందం తీసుకురావడమే అసలైన సేవ అని తెలిపారు. అనంతరం ఆదిత్య కళాశాల విద్యార్థులు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు సమక్షంలో ఘనంగా సన్మానించారు.

# నన్నయలో భారత రాజ్యాంగ దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం కేంద్ర పరిపాలన భవనం ఆవరణంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. భారతదేశం సుభిక్షం, సురక్షితం గల దేశమని, ప్రపంచ దేశాలలో లేని గొప్ప వాతావరణం మన దేశంలో ఉందన్నారు. అటువంటి భారత దేశానికి మహెూన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హెూదా)లోను, అవకాశములోను సమానత్వమును కల్పించే గొప్పది భారత రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు. తరువాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులు తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య డీ జ్యోతిర్మయి, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సంవిధాన్ దినోత్సవం



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 26:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పిఠాపురం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ పిఠాపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు కే సిద్దు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ లో భారత రాజ్యాంగం ఆమోదింపబడింది అన్నారు. దేశం లో అత్యున్నత చట్టబద్ధమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా మన రాజ్యాంగానికి ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. 11 నెలల పద్దెనిమిది రోజులు కష్టించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ రాజ్యాంగాన్ని తుది రూపాన్ని తెచ్చారన్నారు 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు సుదీర్ఘత కాలం తర్వాత 2017 లో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న అధికారికంగా రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించింది అన్నారు ప్రధానంగా రాజ్యాంగ నిర్మాతల కృషిని స్మరించుకోవడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు దేశ ప్రజల హక్కులను రక్షించుకోవడం ప్రజాస్వామ్యం సమానత్వం లౌకికత్వం న్యాయం స్వేచ్ఛా వంటి విలువలను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, 16వ వార్డు కౌన్సిలర్ పెదపాటి రాజేష్ కుమార్,రదాల పేట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన కరాటే పోటీలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** ఈ నెల 23 నుండి 26వ తేదీ వరకు స్థానిక తుమ్మలావ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ, జిల్లా విద్యా శాఖ అధికారి కే వాసుదేవరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎస్ జీఎఫ్ ఏపీ కరాటే అంతర్ జిల్లాల అండర్ 14, 17, 19 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు ముగిశాయి.

ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో మెగా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ చంద్రు గంగాధర చౌదరి, తూర్పు గోదావరి జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం బాధ్యులు, సభ్యులు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఏవీడీ ప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన క్రీడాకారులు అండర్ 17, 19 పూణే, అండర్ 14 ఇండోర్ లో జరిగే జాతీయ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు తమ సహకారాన్ని అందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శి అడ్మిన్ భువనేశ్వరి మాట్లాడుతూ ఈ పోటీలను విజయవంతం చేసినందుకు వ్యాయామోపాధ్యాయులను, టెక్నికల్ అధికారులను ప్రశంసించారు. కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎస్ నాగరాజు, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి జయ కుమార్, గౌరవాధ్యక్షుడు చిక్కాల రాజశేఖర్, పరిశీలకులుగా వచ్చిన శ్రీనివాస్, రేణుక, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ముమ్మిడివరం (మనసులో మాట ) నవంబరు 26:** ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ముమ్మిడివరం లో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ముమ్మిడివరం మండల శాఖ ఆధ్వర్యంలో మట్టా శ్రీనివాసరావు అధ్యక్షత న పోలమ్మ చెరువు గట్టున గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలానే నగర పంచాయతీ కార్యాలయం వద్ద 76వ రాజ్యాంగ దినోత్సవం ను నగర కమిషనర్ పి. రవి వర్మ ఆధ్వర్యంలో జరిగింది. ముమ్మిడివరం సామాజిక ఆరోగ్యం కేంద్రం నందు వైద్య సిబ్బంది రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాశి వెంకటా చార్య, జె. బాలకృష్ణ, ఎం. ఆశీర్వాదం, జె. సత్యనారాయణ, కే. శ్రీనివాస్, రామకృష్ణ ప్రసాద్, జి. సూర్య సునీత, డా. వై. లోకేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట ( మనసులో మాట) నవంబర్ 26..** సుబ్రహ్మణ్య షష్టి మహా పర్వదినం సందర్భంగా వాడపాలెంలోని స్వయంభు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. అర్చకులు, వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీఘగోలాపు భీమేశ్వరావు, బండారు బుల్లితాత, కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు భాస్కరరావు, పప్పుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సుబ్రహ్మణ షష్ఠి పర్వదిన వేడుకలు స్వామి వారి

# దర్శనానికి పోటెత్తిన భక్తులు

**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 26:** పవిత్ర సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా జరిగాయి. స్వామివారి దర్శనానికి తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. ప్రధానంగా తాళ్లరేవు కేశవపురం, సుంకరపాలెం, పిల్లంక, జార్జీపేట, సుబ్బారాయుని దిమ్మ ప్రాంతాలలో ఉన్న ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. తాళ్లరేవు, సుంకరపాలెం గ్రామాలలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తాళ్లరేవులో అర్చకులు కొండవీటి శివరామకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సుంకరపాలెంలో శుక్రవారం రాత్రి వల్లీ, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణాన్ని అంత్యంత వైభవంగా నిర్వహించారు. పిల్లంకలో గోదావరి చెంతన పేద పండితులు వేలూరి వెంకట కామేశ్వర శర్మ పర్యవేక్షణలో పునర్నిర్మిస్తున్న సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి వారిని స్పర్శ దర్శనం చేసుకుని భక్తులు స్వయంగా అభిషేకాలు చేసారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిల్లపూడి నాగేశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, సతీష్ రాజు శ్రీనివాస్ రెడ్డి, కొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

**- స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు -**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో మాజీ కార్పొరేటర్ నందూరి రమణ వ్యవస్థాపకుడిగా ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున రెండు గంటలకు స్వామి వారికి మహాన్యాస పూర్వక పంచామృత అభిషేకం ఆలయ ధర్మకర్త నందూరి సుబ్బారావు, సత్య దేవి దంపతుల చేతుల మీదుగా జరిగింది. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్ మార్, మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు, జక్కంపూడి రాజా, వైసీపీ పార్లమెంట్ ఇన్చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, గుడూరి రాధిక, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, ఇన్నీసుపేట బ్యాంకు చైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు, జనసేన సిటీ అధ్యక్షుడు వై శ్రీను, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, పోలు విజయలక్ష్మి, కొల్లేపల్లి శేషయ్య, వాకచర్ల కృష్ణ, యిన్నమూరి దీపు, డపా అనిల్, తేజోమూర్తుల నరసింహమూర్తి, భాషా లిమ్రా, మళ్ల వెంకట్రాజు, ఉప్పులూరి జానకిరామయ్య, దూడల త్రినాధ్, రాజు, చవ్వాకుల సుబ్రహ్మణ్యం తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ధర్మకర్త నందూరి సుబ్బారావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. భక్తులకు ఆలయం వద్ద తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



### సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో

# అంగరంగ వైభవంగా షష్ఠి మహోత్సవాలు

**- భారీగా బారులు తీరి స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** స్థానిక కోరుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత నాగబంద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున రెండు గంటలకు స్వామివారికి మహా రుద్రాభిషేకం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం తెల్లవారు జామున 5 గంటల నుంచి భక్తులను సర్వ దర్శనానికి అనుమతించారు. భక్తులు క్యూ లైన్లో బారులు తీరి స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేసుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి, మేడపాటి అనిల్ రెడ్డి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జనసేన కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీను, చలుమూరి లీలా శ్రీను తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ వైవీడీ ప్రసాద్, పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏటా ఎక్కడ షష్ఠి వేడుకలను ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం, ఇసుకపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది కూడా భారీ ఎత్తున సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, వ్రాల వ్రాలలతో అందంగా అలంకరించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీసులు ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





### నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు

# పోరాటం ఆగదు

**-రాజమండ్రిలో కేంద్ర కార్మిక సంఘాల నిరసన ర్యాలీ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం స్థానిక శ్యామల సెంటర్ నుండి కోటిపల్లి బస్ స్టాండు మీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ కార్మికులను సంప్రదించకుండా కార్మిక హక్కులు కాలరాస్తు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఢిల్లీ రైతాంగ పోరాటానికి మోదీ క్షమాపణ చెపుతూ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీ 5 ఏళ్ళు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, పంట నష్ట పరిహారం చెల్లించేలాగా ప్రత్యేక చట్టాన్ని చేయాలని, ఉపాధి హామీ పథకంలో కేవైసీ పేరుతో తొలగించిన 26 లక్షల కార్మికులను తక్షణం పునరుద్ధరించి, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు రోజు వేతనం రూ.600లు చెల్లించాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, ఏలేరు ఆధునికీకరణ పనులు తక్షణం చేపట్టి వ్యవసాయానికి ఊతమివ్వాలని డిమాండు చేశారు. లేబర్ ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టీ అరుణ్, ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి బీవీవీ కొండలరావు మాట్లాడుతూ కోడ్లపై దేశ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మోదీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధపడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన ఎలక్టోరల్ బాండ్ రాజకీయ విరాళాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీం కోర్టు పేర్కొనడాన్ని గుర్తు చేశారు. ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ కార్మికుల హక్కులు హరించేలా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి తేవడం దారుణమన్నారు. వాటిని ఉప సంహరించుకునే వరకు కార్మిక సంఘాలు పోరాటం చేస్తాయన్నారు. అతి పెద్ద కార్మిక సంఘంగా ఉన్న ఐఎన్ టీయూసీ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికే కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ పవన్, సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు, సహాయ కార్యదర్శి పీ లావణ్య, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్పా రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాస్, పీ త్రిమూర్తులు, ప్రజానాట్య మండలి కార్యదర్శి ఎస్ నౌరోజీ, ఐఎఫ్టీయూ నాయకులు ఏవీ రమణ, చీకట్ల వెంకటేశ్వరావు, ఐఎన్ టీయూసీ సిటీ ప్రెసిడెంట్ మట్టా శివకుమార్ గౌడ్, రాజమండ్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు టీ నరసింహారావు, సీఐటీయూ మూర్తి, సుందర్ బాబు, జట్ల సంఘం అధికార బాడీ నల్లా రామారావు, పీ దేముడు బాబు, వెంకటరావు, కొండావతి, రైతు కూలీ సంఘం జే సత్తిబాబు, ఐ రమణ, పౌరహక్కుల సంఘం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### భారతదేశ పౌరులకు రక్షణగా నిలిచిన

# భారత రాజ్యాంగం

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 26:** సార్వభౌమ, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ పౌరులకు అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలిచిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేట నందు నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి కొండబాబు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచమని, భారతదేశంలోని ప్రతి పౌరుని హక్కులను కాపాడే గ్రంథం అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజలకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, బూరిగ ఆశీర్వాదం, ఏం డి ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు, దౌర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బొడ్డుపల్లి నాని, వరప్రసాద్, బత్తిన ఉమా, సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్.బి.ఎన్. రెడ్డి ట్రస్ట్ కొమానపల్లి 29 వ వార్షికోత్సవ బహుమతి ప్రదానోత్సవం



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 26:** స్థానిక ముమ్మిడివరం మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎస్. ఎన్.మునేశ్వరరావు అధ్యక్షతన 29 వ అవార్డ్స్ ఫంక్షన్ బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅ తిదిగా మండల విద్యా శాఖాధికారి గౌరీశంకర్ హాజరై ఇటువంటి స్వచందసంస్థలు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు అందివ్వడం గొప్ప విషయం అని ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ గిడ్డి ప్రభాకరరెడ్డిని అభినందించారు. అనంతరం ఈ నెల 19 న నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్ పరిమళ, జె.వి.ఎల్.నరసింహారావు, ఎమ్.ఆశీర్వాదం, విత్తనాల వర ప్రసాద్,బి.మంగాదేవి, గౌరీ, పి.శివనాగరాజు, లక్ష్మీ శ్రీనివాసన్,యలమంచిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష చామంతి పూజ



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 26:** ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో పుట్టలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి లక్ష చామంతి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ, బ్రహ్మత్వంలో బాబు శర్మ, వెంకటేష్ శర్మ, గిరి శర్మ, శేఖర్ శర్మ, ప్రణయ్ శర్మ మంత్రోచ్చారణలతో బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈ దేవాలయంలో ఆరు మంగళవారాలు అభిషేకాలు నిర్వహించిన, స్వామివారిని దర్శించుకున్న కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఆలయ ధర్మకర్తలు పచ్చమట్ల సుబ్బరాజు అభిమాన పుత్రులు ముదునూరి శ్రీరామచంద్ర వెంకట కృష్ణంరాజు శ్రీమతి రూపవతి కుమారులు ముదునూరి సుబ్బరాజు, వెంకట రామకృష్ణంరాజు, మనవలు ప్రశాంతవర్మ, అభినవ వర్మ ఆధ్వర్యంలో లక్ష చామంతి పూజ కన్నుల పండుగగా జరిగింది. భక్తులకు త్రాగు నీరు, అల్పాహారం, ఉచిత ప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామచంద్రపురంలో అంగరంగ వైభవంగా షష్ఠి ఉత్సవాలు

**ప్రత్యేక హోమాలు నిర్వహించిన తుమ్మలపల్లి రమేష్**



**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 26..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద షష్టి ఉత్సవాలు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయికుమార్ శేఖర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గణపతి హోమం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు. బుధవారం షష్టి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. షష్టి రోజు ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సాయి చందు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## 100 రోజులు - 100 గ్రామాలు..

# ప్రజల మధ్యే పాలన

### - మాగులూరి భానుప్రకాష్

**పల్నాడు, నవంబర్ 26,(మనసులో మాట):** మొట్టమొదటిసారి..రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన ఒక యువ ప్రజాప్రతినిధి ఎంచుకున్న మార్గం, చేస్తున్న సమున్నత ప్రయత్నం 100 రోజులు – 100 గ్రామాలు.. సామాన్యునికి సమయమిస్తూ, వారి సమస్యలు వింటూ, వ్యక్తిగత సమస్యలను మించిన గ్రామ విద్య, వైద్యం, శాంతి భద్రతల సమస్యలు ప్రాతిపదికగా ముందుకు సాగుతున్న యువ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి అభినందనలు. ఒక స్థిర చిత్తంతో తనను అపూర్వ మెజారిటీతో గెలిపించిన పూర్తి గ్రామీణ ప్రాంత నేపథ్యమున్న ఐదు మండలాల పెదకూరపాడు నియోజకవర్గ ప్రజానీయానికి దగ్గర కావాలని, వారి దీర్ఘ కాల సమస్యలను కూటమి ప్రభుత్వం హయాంలో తీర్చి దార్శనిక నాయకుడు చంద్రబాబు నాయుడి నాయకత్వంలో, రాజధాని ప్రాంతంలో భాగమైన ఈ ప్రాంత విద్య, వైద్యం, వ్యవసాయ సర్వతోముఖాభివృద్ధికి ఈ కార్యక్రమం పునాదిగా నిలుస్తుందని, వందలమంది ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల శాసనసభ్యులకు ఈ కార్యక్రమం ఆదర్శవంతమవుతుందని విశ్వసిస్తూ, ప్రతి గొప్ప ప్రయత్నం ఒక అడుగుతోనే మొదలవుతుందనీ.. శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ కి మాగులూరి ఫౌండేషన్ అధినేత మాగులూరి భాను ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పల్నాడు జిల్లా పోలీసులు



**పల్నాడు, నవంబర్ 26,(మనసులో మాట):** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పల్నాడు జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. బుధవారం నవంబర్ 26 వ తేదీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా, పల్నాడు జిల్లా పోలీస్ విభాగం తరపున జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీ జేవి.సంతోష్,ఏఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు,ఇతర పోలీస్ అధికారులు పాల్గొని భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, మహామేధావి, సామాజిక న్యాయ సమరయోధుడు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచంచల మైన కృషి, అపారమైన జ్ఞానం, దూరదృష్టి, సమానత్వం పట్ల నిలకడైన నిబద్ధతతో డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం, ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామిక రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడిన రోజు గుర్తుగా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించబడుతున్నదని తెలిపారు.రాజ్యాంగం కేవలం చట్టపరమైన పుస్తకం మాత్రమే కాకుండా, దేశ పరిపాలనకు మార్గదర్శక గ్రంథమని, ప్రతి పౌరుడు పాటించాల్సిన విలువలు, హక్కులు,బాధ్యతలు ఈ గ్రంథంలో పొందుపరచబడ్డాయని వివరించారు.భారత రాజ్యాంగాన్ని దృఢమైన, సమగ్ర, సమాన హక్కులను కలిగించిన గ్రంథంగా తీర్చిదిద్దడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదని, ఆయన దూరదృష్టి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత అపూర్వమని అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది రాజ్యాంగ పరిరక్షణలో ముందుండాలని, పౌరుల హక్కులను కాపాడేందుకు న్యాయం, సమానత్వం, నిబద్ధత వంటి రాజ్యాంగ విలువలను పోలీసింగ్‌లో ప్రతిబింబించాలి అని కోరారు.రాజ్యాంగ ప్రమాణ స్వీకారం ఏ ఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు అధికారులు సిబ్బందితో రాజ్యాంగ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రమాణంలో రాజ్యాంగాన్ని గౌరవించడం, పౌరుల హక్కులను కాపాడడం, నిష్ఠ, న్యాయం, సమానత్వం, దేశాభివృద్ధి పట్ల కట్టుబడి పనిచేయడం వంటి అంశాలు పునరుద్ఘాటించబడ్డాయి ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీల తో పాటు ఆర్ ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి విషయంలో రాజీ వద్దు

- పశ్చిమ, తూర్పు డెల్టాలో చేపట్టాల్సిన మరమ్మతులపై దృష్టి సారించండి
- డీపీఆర్ లు సిద్ధం చేయండి
- రబీ 2025-26 సీజన్‌పై నీటిపారుదల సలహా మండలి సమీక్ష
- ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని అధికారులతో తదుపరి సమావేశం నిర్వహించాలి
- ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఇతర ప్రజాప్రతినిధులు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** రబీ 2025–26 పంట సాగు నేపథ్యంలో గోదావరి డెల్టా సిస్టం పరిధిలో నీటి లభ్యత, ఆయకట్టు, సాగు ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై తూర్పు గోదావరి జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం బుధవారం రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధ్యక్షతన నిర్వహించబడింది. గోదావరి డెల్టా సిస్టం మొత్తం 8,96,507 ఎకరాలకు అవసరమయ్యే 93.26 టీఎంసీల నీటి లభ్యత, సీలేరు, పోలవరం నిల్వలు, అలాగే డిసెంబర్–మార్చి కాలంలో అంచనా ఇన్ ఫ్లోస్ నేపథ్యాలను ఆమె సమీక్షించారు. నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, ముఖ్యంగా పశ్చిమ–తూర్పు డెల్టాలో చేపట్టవలసిన మరమ్మతులపై సమగ్ర దృష్టి పెట్టాలని సూచించారు. ఏజెన్సీలు కాకుండా ఇరిగేషన్ అధికారులు స్వయంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని, ఇది రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుస్తుందని ఎంపీ పురంధరేశ్వరి అన్నారు. ఓ అండ్ ఎం, ఆర్‌ఆర్‌ఆర్, ఆధునికీకరణ పనులన్నీ అంతర్జిల్లా సమన్వయంతో జరగాల్సిన అవసరం ఉందని. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు కలిసి సమీక్షలు నిర్వహించినప్పుడే గోదావరి డెల్టా యొక్క సంక్లిష్ట నీటి పారుదల వ్యవస్థ స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు. రైతులకు మేలు కలిగించే కీలక నిర్ణయాలు అమలులో పారదర్శకత, వేగం, సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రబీ 2025%–%26 పంట సాగు సమయానికి అవసరమైన నీటి పంపిణీ, కాలువల సంరక్షణ, ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను శనివారానికి సమర్పించాలని శాఖాధికారులకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్ సిబ్బందిని సమన్వయం చేసి 60 రోజుల్లో సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించారు. షట్టర్ మరమ్మతులు, బండ్ల పటిష్టత, కాటన్ మ్యూజియం నిర్వహణ వంటి అంశాల్లో దీర్ఘకాలిక పరిష్కారాల కోసం ప్రత్యేక నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీ కే గోపినాథ్ వివరాలు తెలియ చేస్తూ గోదావరి డెల్టా సిస్టంను సంబంధించిన ఆయకట్టు, నీటి అవసరత, టీఎంసీ లభ్యత, సీలేరు%–%పోలవరం లింక్‌ల వివరాలతో కూడిన అజెండా అంశాలను సమగ్రంగా వివరించారు. తూర్పు డెల్టా, పశ్చిమ డెల్టా, తొర్రిగెడ్డ పంప్ సిస్టం, కొవ్వాడ కాలువల కోసం 73,236 ఎకరాలకు 7.324 టీఎంసీ నీరు అవసరమని తెలిపారు. అలాగే ధవళేశ్వరం బ్యారేజ్, కాలువలు, డ్రెయిన్లలో జరుగుతున్న ఓ అండ్ ఎం పనులు, స్టేట్ డిజాస్టర్ నిర్వహణ నిధుల పనులు పురోగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మంజూరైన నిధులు, టెండర్ పురోగతి వంటి అంశాలు సమావేశానికి సమర్పించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఓ అండ్ ఎం నిధులతో చేపడుతున్న షట్టర్ మరమ్మతులు పూర్తి స్థాయిలో, నాణ్యతతో చేయాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ బురద కాలువ సమస్యల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. తొర్రిగెడ్డ, చాగల్నాడ్, పుష్కర్ ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కమర్షియల్ క్రాప్ ఏరియాలలో బండ్ల పటిష్టతను అత్యవసర ప్రాధాన్యంతో తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి ఘాట్లు, ధవళేశ్వరం బ్యారేజ్‌లోని 175 గేట్లలో 115 అనివార్యంగా మరమ్మతులు కావాల్సి ఉందన్నారు. గత పాలకులు ఈ సూచనను నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం ఈ కీలక అంశాన్ని ప్రాధాన్యంతో తీసుకుంటుండటం ప్రశంసనీయం అన్నారు. ఈ విషయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి చేసిన సూచనకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఈస్ట్రన్ డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, ఇరిగేషన్ ఎస్‌ఈ కే గోపినాథ్, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్, రెవెన్యూ, సలహా మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సందర్భంగా

# అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్



**అమలాపురం( మనసులో మాట) నవంబరు 26:** బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం రామేశ్వరం అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున ఆ మహనీయుని విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. భారత దేశ పాలన రాజ్యాంగం మీద ఆధారపడి ఉందని, ప్రపంచ దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందంటే అంబేద్కర్ గొప్పతనం అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని యువతంతా ముందుకు సాగాలని ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని ఎంపీ హరీష్ పిలుపునిచ్చారు.

# ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం ఎన్నిక

## సంఘ అధ్యక్షుడుగా వాకపల్లి అప్పారావు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 26:** తాళ్ళరేవు మండల ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అంబేద్కర్ భవన్లో ఎస్16 సమావేశం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడిగా దున్న జనార్ధన్రావు, సంఘ నూతన అధ్యక్షుడిగా వాకపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా కాశీ శ్రీనివాస్, కోశాధికారిగా నాగబత్తుల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గా మూడుకి గోపి, జాయింట్ సెక్రటరీగా విఆర్ నిర్మల, కార్యవర్గ సభ్యులుగా ఝాన్సీ పూలపకూర శ్రీనివాస్, సోషల్ మీడియా గిడ్డి రాంబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుత్తాల సుబ్రహ్మణ్యం మరో ఐదుగురు స్టీరింగ్ కమిటీ మెంబర్లను ఎంపిక చేశారు. తొలుత స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశి రవీంద్ర, తాతారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తాటిపర్తిలో అష్టాశీతి షష్ఠి మహోత్సవాలు

- అంగరంగ వైభవంగా వేలాది భక్తుల మధ్య శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 88వ షష్ఠి ఉత్సవాలు
- సంతాన కోరికతో వేలాది మహిళల దర్శనం



**గొల్లప్రోలు( మనసులో మాట) నవంబరు 26:** గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అష్టాశీతి షష్ఠి మహోత్సవాలు 88 వ షష్ఠి సంబరాలును ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు దర్శనం కోసం తరలివచ్చారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ షష్టి ఉత్సవాల్లో, సంతానం లేని మహిళలు స్వామివారి పుట్టపై ఉంచిన చీర కట్టుకుంటే సంతానం లభిస్తుందని భక్తుల నమ్మకం,ఈ నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు...అలాగే ఉదయం 6 గంటల నుంచి ఉత్సవ మూర్తులకు గోత్రనామాలతో అకొండి వెంకట శర్మ భాబి మరియు ప్రభాకర్ ఆధ్వర్యంలో అభిషేకాలు, తరువాత ఉదయం 7 గంటలకు సర్వదర్శనం నిర్వహించారు.దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు, అంతేకాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారని తెలిపారు.సాయంత్రం అమ్మవారి వేషధారణ కార్యక్రమాలు, బానిసంచ ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి స్వామి–అమ్మవార్లకు దివ్య కళ్యాణం, మురళీకృష్ణ కళాతోరణం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వేదపండితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ. ఈ షష్టి మహోత్సవాలు 26వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు కొనసాగతయాన్ని, 27వ తేదీ నుంచి సాంఘిక నాటకాలు, అలాగే వచ్చే నెల 1వ తేదీన సుబ్రహ్మణ్య షాట్ సహస్ర నామార్చన కార్యక్రమం, సాయంత్రం అపర్ణ దేవి పుష్కరణి వద్ద తెప్పోత్సవం, జలవిహారం, రాత్రి పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మహోత్సవాలను అపర్ణ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



## ఏలేశ్వరం అంబేడ్కర్ గురుకులంలో

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ఏలేశ్వరం (మనసులో మాట )నవంబర్ 26..** ఏలేశ్వరంలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి అబ్బాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రా ప్రదేశ్ ప్రభుత్వం ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులతో కలిసి విద్యార్థినులు వీక్షించారు. అనంతరం వ్యాసరచన ఉపన్యాసము చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మాట్లాడిన యం ఈ ఓ బి. అబ్బాయి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి హృదయమని విద్యార్థులు అందులోని హక్కులు బాధ్యతలు తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద మాట్లాడుతూ రాజ్యాంగం అందించే సమానత్వం స్వేచ్ఛ న్యాయం వంటి విలువలు ప్రతి విద్యార్థి ఆచరణలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 26:** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బుధవారం తాళ్లరేవులో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద ఎండియూడబ్ల్యూఏ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జిఎంసి బాలయోగి, పివి రావు విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక సామాజిక ఆస్పత్రి వద్ద ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ రోళ్ల చక్రవర్తి, వైద్య సిబ్బంది, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీయూడబ్ల్యుఏ అధ్యక్షుడు కన్నీడి వెంకటరమణ ప్రియాంబుల్ చదివించి భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు. పరిపాలన, ఆర్థిక స్వావలంభన, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం. సౌభ్రాతృత్వం ద్వారా ప్రజల జీవన విధానం మెరుగు పడుతున్న తీరును వివరించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం డి యు డబ్ల్యూ ఏ ప్రతినిధులు కుసుమ శ్రీనివాస్, రొక్కం లోవరాజు, తణుకు రాంబాబు, నాయకులు జక్కల ప్రసాద్, దడాల బుజ్జిబాబు, వాకపల్లి చిరంజీవి, సుందరపల్లి సత్యన్నారాయణ, గోడి బాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**యానాం (మనసులో మాట), నవంబరు 26:** భారత రాజ్యాంగ దినోత్సవంను బుధవారం యానాం లో ఘనంగా నిర్వహించారు. యానం ఎస్సీ, ఎస్టీ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, దాట్ల దేవదానంరాజు, నామాడి అప్పారావు, గిడ్డి బలరాం, తిరుకోటి నాగేశ్వరరావు, పండు సిద్దార్థ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాయంత్రం స్థానిక బుద్దా పార్కు ఆవరణలో రాజ్యాంగ దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ భిన్న మతాలు, సంస్కృతులు గల దేశానికి అంబేద్కర్ సమున్నతమైన రాజ్యాంగంను అందించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తుందన్నారు. ప్రజలకు అనేక హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ ఎంతో దార్శనికత చూపారన్నారు. రాజ్యాంగం ఎన్నో సంక్షోభాలను తట్టుకుని నిలబడింది అంటే దానికి అంబేద్కర్ మేథస్సు, ముందు చూపు కారణమన్నారు. సమానత్వం, లౌకికత్వం స్ఫూర్తిని రాజ్యాంగం కలిగి ఉందన్నారు.

# అత్యాచారం కేసులో ముద్దాయికి 10 ఏళ్ళ జైలు 5వేలు జరిమానా

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 26:** మానసిక వికలాంగురాలు పై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించిన రాజమండ్రి 8 వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వై.బెన్నయ్య నాయుడు తీర్పునిచ్చారు .ఈ కేసు కు సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట మండలం, చిరుతపూడి గ్రామంలో కడలివారిపాలెం కు, చెందిన ఒక 25 సంవత్సరాలు మానసిక వికలాంగురాలు ను26-5-2024 తేదీ రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో అదే గ్రామంలో ఉన్న కట్టా బ్రహ్మేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆహార పదార్థాలు తీసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా, జనసంచారం లేని ప్రదేశంలో నడుచుకుంటూ వస్తున్న సమయంలో కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామం కడలి వారి పాలానికి చెందిన కట్టాపాటియ్య వయస్సు (55) బాధితురాలు ను దారిలో అడ్డగించి ఎత్తుకొని పోయి బలవంతంగా కొబ్బరి తోటలోనికి లాక్కెల్లి, చంపుతానని బెదిరించి, బలవంతంగా శారీరకంగా అనుభవించినట్లు, బాధితురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబాజీపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కే.చిరంజీవి అప్పట్లో కేసు నమోదు చేసారన్నారు. అప్పటి సి.ఐ డి.ప్రశాంత్ కుమార్ కేసును దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. అనంతరం ప్రస్తుత పి.గన్నవరం సర్కిల్ సీఐ రుద్రరాజు భీమరాజు సమగ్ర దర్యాప్తు చేపట్టి కోర్టు నందు చార్జిషీట్ను దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన ట్రైల్ నందు 8 వ అదనపు జిల్లా కోర్టు పి.పి డి .రాధాకృష్ణ రాజు ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదన వినిపించగా 8 వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వై.బెన్నయ్య నాయుడు మానసిక వికలాంగురాలు పై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి పరిహారాన్ని నిర్ణయించి చెల్లించవలసిందిగా రాజమహేంద్రవరం జిల్లా న్యాయ సేవల అథారిటీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ కేసు దర్యాప్తులో అప్పటి దర్యాప్తు అధికారులును మరియు ప్రస్తుత కొత్తపేట ఎస్డిపిఓ ఎస్.మురళీ మోహన్ పి.గన్నవరం సర్కిల్ సీఐ రుద్రరాజు భీమరాజు అంబాజీపేట ఎస్ఐ కే.చిరంజీవి సిబ్బందిని ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.



# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వాడపల్లి వెంకన్న

## చిత్రపటం తో స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు

కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 26.. రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శివకోడు హెలిప్యాడ్‌కు చేరుకోగా, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. ఆయనను కలసి వాడపల్లి శ్రవెంకటేశ్వర స్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతతూ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఆహ్వానించామని, త్వరలో వస్తానని తెలిపారు. వాడపల్లి ఆలయానికి రావులపాలెం నుండి వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి రూ, ఆరు కోట్లు, నిధులు మంజూరు చేశారన్నారు.

# నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**ముమ్మిడివరం (మనసులో మాట ) నవంబరు 26:** ముమ్మిడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం జరుగుతుందని జనసేన మండల అధ్యక్షుడు దూడల స్వామి నాయుడు తెలిపారు. కావున కూటమి నాయకులు తరలిరావాలని కోరారు

# కంబాల శ్రీనివాసరావు మరో సంకల్పం

## శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలుతో స్వర్ణ వేలాయుధం

## తొలితగా 13 లక్షలుతో 100 గ్రాములు బంగారం కొనుగోలు



తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామం ప్రధాన రహదారిలో కొలివై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయల వ్యయంతో స్వర్ణ వేలాయుధం చేయించడానికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు సంకల్పించారు. గురువారం కోరుకొండలో ప్రారంభమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయన ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఆలయంలో స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవలే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నూతన పున:ప్రతిష్ట జరిగిందన్నారు. అప్పుడు ఆలయాన్ని సందర్శించినప్పుడు స్వామివారి చేతిలో ఉండే ఆయుధమైనా వేలాయుధం 25 లక్షలు రూపాయల వ్యయంతో, స్వర్ణ వేలాయుధం చేయిస్తానని, ప్రకటించడం జరిగిందన్నారు. అప్పుడు మాజీ సర్పంచ్ కటకం చలంకి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని, ఆయన వాటితో తులం బంగారం కొనుగోలు చేశారన్నారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరం భీమా జ్యువెలర్స్ లో 13 లక్షల రూపాయలతో 24 క్యారెట్ల 100 గ్రాములు బంగారాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ బంగారాన్ని షష్టి సందర్భంగా స్వామివారి సన్నిధిలో పెట్టడం జరిగిందన్నారు. అలాగే డిశంబర్ నెలలో మరో 14 తులాల బంగారాన్ని కొనుగోలు చేసి మొత్తం 25 తులాల బంగారంతో వేలాయుధం తయారు చేయించి, కోరుకొండ మండలంలో ప్రతి గ్రామానికి ప్రజల దర్శనార్థం ఊరేగించి, స్వామివారికి అలంకరించడం జరుగుతుందన్నారు. అలాగే కాప వీరబాబు అనే వ్యక్తి గత రెండేళ్ల క్రితం రథం కింద పడి కాలు నలిగిపోయి, కాలును తొలగించారు. కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా స్పందించిన ఆయన జైపూర్ నుంచి లక్ష రూపాయలు వ్యయంతో కృత్రిమ కాలును తెప్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ బ్రాహ్మణులు ఉండటానికి వసతి గృహాన్ని నిర్మించాలని కమిటీ సభ్యులు కోరగా, నిర్మాణానికి సహాయం అందిస్తానని ప్రకటించారు. అనంతరం రామసేన కార్యాలయం వద్ద భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# డంపింగ్ యార్డ్ పరిశీలన

## అవసరమైన చర్యలకు అధికారులకు ఆదేశాలు



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 26:** కాకినాడ నగరంలోని సంజయ్ నగర్‌లో గల డంపింగ్ యార్డ్‌ను బుధవారం ఉదయం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పరిశీలించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన కమిషనర్, సంబంధిత అధికారులు అందించిన వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌తో కలిసి డంపింగ్ యార్డ్‌లో ఏర్పడిన సేంద్రియ ఎరువుల వివరాలను తెలియజేశారు. సేకరించిన సేంద్రియ ఎరువులను తక్షణమే తరలించి డంపింగ్ యార్డ్‌లో ఖాళీ స్థలం అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. తద్వారా నగరంలోని చెత్తను సక్రమంగా నిల్వ చేసేందుకు అనుకూలత ఏర్పడుతుందని సూచించారు. తర్వాత సంజయ్ నగర్ నుండి పోర్ట్ పోలీస్ స్టేషన్ వరకు ప్రతిపాదించిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల వివరాలను డీఈ ఆదినారాయణ కమిషనర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ “కాకినాడ నగరంలోని డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు వేగవంతం చేశాము. శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు నగరపాలక సంస్థసంస్థ కట్టుబడి ఉంది” అని తెలిపారు. ఇంచార్జ్ కమిషనర్ వెంట డి ఈ ఆదినారాయణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు

# భారత దేశ గమనానికి ఆద్యుడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ - ముద్రగడ



**ప్రత్తిపాడు (మనసులోమాట) నవంబరు 26..** భారత దేశ ప్రజల జీవన విధానానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ రచించగా ఆ రాజ్యాంగాన్ని నవంబర్ 26న ఆమోదించారనీ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కిర్లంపూడి లోని కాపులు వీధిలో తన తండ్రి ముద్రగడ పద్మనాభం ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి గిరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక పెద్దల సూచన మేరకు దేశంలో పరిపాలన భారత గమనానికి అవసరమైన గ్రంథాన్ని రచించాలని సంబంధిత సంఘానికి అంబేద్కర్ నాయకత్వం వహించి భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ముద్రగడ గిరిబాబు ఈ సందర్భంగా అన్నారు .కులం మతం వర్గం అనే బేధం లేకుండా కిర్లంపూడి లోని కాపుల నివాసాల మధ్యలో నే తన తండ్రి ముద్రగడ పద్మనాభం అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించి నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జన్మదిన , వర్ధంతి రాజ్యాంగ దినోత్సవాలు తూచా తప్పకుండా జరుగుతున్నాయని .ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు . అనంతరం తాను నివసిస్తున్న దళితపేటలోని అంబేద్కర్ విగ్రహానికి గిరిబాబు పూలమాలలు వేసి అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ దీవెనలు భారత ప్రజలను ఎప్పుడూ కాపాడతాయని ముద్రగడ గిరిబాబుఅన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి లోని దళిత నాయకులు కాపులు వీధిలోని పలు కాపు కుటుంబాలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిపై మంత్రి సమీక్ష




**ఏలూరు, నవంబర్, 26 (మనసులో మాట)** జిల్లాలో 22A భూ సమస్యల పరిష్కారానికి డిసెంబర్, 15వ లోగా ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ‘మెగా క్యాంపు’ నిర్వహించాలని, ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నెలరోజులలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జిల్లా సమీక్షా జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ తదితరులు పాల్గొన్నారు. . సమావేశంలో ధాన్యం కొనుగోలు, 22ఏ% కేసులు, గృహ నిర్మాణం, ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సిఐఐ సమ్మిట్, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడూతూ 22ఏ% కింద నమోదైన భూములలో జిరాయితీ భూములు ఉండడంతో సదరు భూ యజమానులు తమ భూములు అమ్ముకునేందుకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని జిల్లాలోనూ 22ఏ% కింద పొరపాటుగా నమోదైన భూములను సదరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను ఆదేశించారన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ 22ఏ% జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల వివరాలను సదరు యజమానులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని, వచ్చిన ఫిర్యాదులను నెల రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ప్రైవేట్ భూములను ఉద్దేశ్యపూర్వకంగా 22ఏ% జాబితాలో చేర్చారని , ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంపై గ్రామ స్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు 50. 86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, గత సంవత్సరం కన్నా2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇంతవరకు అధికంగా సేకరించామన్నారు. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం తడిచిపోకుండా ఉండేలా రైతుల వినియోగార్థం ప్రతీ రైతు సేవా కేంద్రాల వద్ద 2 నుండి 25 టార్పాలిన్లు సిద్ధంగా ఉంచామని, వాటిని రైతులకు ఉచితంగా అందిస్తామన్నారు. సాగులో, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ధాన్యం సేకరణ నిమిత్తం రైతుల వినియోగార్థం 65 లక్షల నాణ్యమైన గోనెసంచులను సిద్ధంగా ఉంచామన్నారు. ఎరువులు కొరతపై వ్యవసాయాధికారులు ప్రతీ వారం సంబంధిత శాసనసభ్యులతో చర్చించాలని, ఎక్కడైనా సాగులో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రోడ్లు గుంతలు లేకుండా చూడాలని, ఏలూరు నుండి ఆశ్రమ్ ఆసుపత్రికి వెళ్లే రహదారి కి వెంటనే మరమ్మతులు చేసి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటుచేయాలన్నారు. ఏలూరు కాన్సర్ ఆసుపత్రి రోడ్డు కూడా మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలో వచ్చే మార్చి నాటికి పురోగతిలో ఉన్న 38 వేల గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో పేదల ఇళ్ల స్థలాల కోసం డిమాండ్ సర్వే చేశామని, దరఖాస్తు చేసుకున్నవారిలో 2602 మంది పేదలు అర్హులుగా గుర్తించామని, వారిలో మొదటివిడతలో 90 మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందించి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మిగిలిన వారికి భూములను గుర్తించి త్వరలో ఇళ్ల స్థలాలు అందించి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ప్రజల ప్రైవేట్ భూములను ఉద్దేశ్యపూర్వకంగా కొంతమంది అధికారులు 22ఏ% జాబితాలో చేర్చారని, అటువంటి భూములను గుర్తించి వాటిని 22ఏ% జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. 22ఏ% జాబితాలో చేర్చిన భూములపై అభ్యంతరాలపై అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న పేదల ఇళ్ల కాలనీలకు విద్యుత్, నీరు , రహదారి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణాలలో నిర్మాణ స్టేజ్ ని తప్పుగా నమోదు చేసి బిల్లులు క్లెయిమ్ చేసిన కాంట్రాక్టర్లు వెంటనే సదరు గృహాల నిర్మాణాలను పూర్తిచేయాలని, లేనిపక్షంలో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రెవిన్యూ రికవరీ చట్టం కింద వసూలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రైవేట్ భూములను 22ఏ% జాబితాలో తొలగించేందుకు ప్రజల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో 22ఏ% జాబితాలో చేర్చడం అభ్యంతరాలకు సంబంధించి ఫిర్యాదులు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. గత వ్యవసాయ సీజన్ లో ధాన్యం సేకరణలో రవాణా చార్జీలు బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరగా, వారంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు పట్టణ ప్రాంతంలో పేదల గృహ నిర్మాణ లే ఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిలాల్లో ఆయిల్ పామ్ తో సమానంగా కొబ్బరి, కోకో పంటల దిగుబడికి అవకాశం ఉందని, గుర్తింపు లేని కొన్ని నర్సరీలలో నాసిరకం కొబ్బరి మొక్కలు సరఫరా చేస్తున్నారని, వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. ఈ విషయంపై మంత్రి స్పందించి వ్యవసాయ, ఉద్యానవనాలు, మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటుచేసి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. తమ నియోజకవర్గంలో 22ఏ% జాబితాలో ప్రైవేట్ జిరాయితీ భూములను చేర్చారని, సదరు భూములను ఆ జాబితాలో నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఊరు చివర లోతట్టు ప్రాంతాలలో భూములు కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చారని, భూముల కొనుగోలులో ఎకరానికి 20 లక్షలకు పైగా అవినీతి జరిగిందని, వాటిపై విచారణ చేసి, దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు ఉన్న వారికే మళ్ళీ స్థలం, ఇల్లు మంజూరు చేసారని, వీటిపై విచారణ చేసి, అర్హులకు ఇళ్ల స్థల పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ 2014-19 సమయంలో ఇల్లు మంజూరు మంజూరై నిర్మాణం మధ్యలో ఆగిన లబ్ధిదారులు బిల్లులు చెల్లించలేదని, వారికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని పెదనింద్రకొలనులో 2016 ఇళ్లస్థలాలు మంజూరు చేసి, తరవాత రద్దు చేశారని, వారికిలో అర్హులైన వారికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ కోరారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ గిరిజన గ్రామమైన మోదెల గ్రామంలో పి .ఎం. జన్ మన్ పథకంలో 28 మంది గిరిజనులకు గృహాలు మంజూరయ్యాయని, వాటిని పూర్తిచేయాలని కోరారు. తమ నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు.



# నాపై కేసులు తరువాత..

## ముందు అభివృద్ధి పై దృష్టి పెట్టండి

- కూటమి ప్రభుత్వం వచ్చాక నా మీద పది కేసులు పెట్టారు
- క్వారీ సెంటర్ లో అసలు అభివృద్ధి చేశారా?
- ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం, మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిరసన ఉద్యమం ఆగదు
- నగరాన్ని సర్వనాశం చేస్తున్న సిటీ ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం
- 47, 49 వ వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 26:** “నాపై కేసులు పెట్టడానికి, బురద జల్లడానికి చూపిస్తున్న శ్రద్ధ నగరాభివృద్ధిపై చూపిస్తే ప్రజలు హర్షిస్తారని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, నగర వైసీపీ అధ్యక్షుడు మార్గాని భరత్ రామ్ సిటీ ఎమ్మెల్యే ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక 47, 49 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని స్థానిక క్వారీ సెంటర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్లమెంట్ భవన్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు భరత్ పూలమాలలు వేసి పార్టీ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక క్వారీ సెంటర్ అభివృద్ధి శూన్యమని, తమ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. నగరంలో ఎంతో ప్రసిద్ధిచెందిన దేవాలయ కమిటీలకు ఛైర్మన్లుగా, సభ్యులుగా పేకాట క్లబ్బులు నిర్వహించే వారిని ఎంచుకోవడం సిగ్గుచేటన్నారు.

నగరంలో అంతా మద్యం, జూదం, సెటిల్మెంట్లతో..మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసే కార్యక్రమం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే రాజమండ్రి నగరానికి శాపంలా తయారయ్యాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు ఏమి చేశారని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అన్నారు..సూపర్ సున్నా, అభివృద్ధి శూన్యం, ఉచిత గ్యాస్ లేదు, అసలు ఏమి లేదన్నారు. మద్యం ఆడియో విషయాలు, నిరంతర మద్యం అమ్మకాలు, భూ మాఫియా, ఇలా అంతా అరాచక పాలనే నగరంలో రాజ్యమేలుతోందని అన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని భరత్ తెలిపారు. అందులో భాగంగానే బుధవారం 47, 49 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా పార్టీ ఇంచార్జ్‌లు బర్రె కొండబాబు, చోడిశెట్టి సత్యవాణి, తిరగాటి దుర్గ, గారా చంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేశారంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి




**గండేపల్లి (మనసులో మాట)నవంబర్ 26..** గండేపల్లి మండలం మురారి గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. గండేపల్లి మండలం మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ సానా సతీష్, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ధాన్యం డ్రయర్ ప్రారంభించారు. మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు. పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందనితెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు. మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతికసాయాన్నిఅందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు అదా అవుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ – పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కొబ్బరిలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ఎరువుల ఖర్చు, పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆదిశగారైతులుఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, తోట నవీన్, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ ఎస్వీఎస్ అప్పలరాజు, పరిమిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, ఉండవల్లి వీర్రాజు, అడబాల ఆంజనేయులు, కంటిపూడి సత్యనారాయణ, దిడ్డి శ్రీను , గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి,గండేపల్లి జగంపేట ఏవోలు లక్ష్మి, నరసింహ ఉద్యాన శాఖ అధికారిని శ్రీవల్లి, అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 27 నవంబర్ 2025


# రీ సర్వే గ్రౌండ్ ట్రూ థింగ్

## పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ



**ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట)..** మండల పరిధిలోని చెకిచెర్ల గ్రామములో కొనసాగుతున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూ థింగ్ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామములోని భూ సర్వే పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు ఆ గ్రామ ప్రజలు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ్ నోటీసులు సక్రమంగా అందుతున్నాయా లేదా, రైతుల వద్ద ఉన్న పాస్ పుష్కాలను కూడా తాము పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ జాయింట్ ఎల్పీఎంలు ఉంచకుండా నిర్దేశించిన గడువులోపే గ్రౌండ్ ట్రూ థింగ్ సర్వే పనులను పూర్తి చేయాలని అక్కడి అధికారులకు సిబ్బందికి వారు ఆదేశించారు. భూ రికార్డులలో ఎటువంటి పొరపాట్లకు తాగు ఇవ్వరాదని తెలిపారు. రీ సర్వే పూర్తి అయిన తర్వాత ఆర్ఓఆర్ రైతులకు భూహక్కుల పరిరక్షణలో కీలక పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. భూ రికార్డుల స్పష్టతతో బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, వివిధ ప్రోత్సాహక పథకాలకు రైతులు సులభంగా అర్హత సాధించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో సురేష్ బాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్లు, మండల, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.




### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 76వ భారత

# రాజ్యాంగ దినోత్సవం

### ఎమ్మార్పీఎస్ నాయకులు సిరెడ్డి భూదేప్ప

**ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట)..** పట్టణంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కళాజ్యోతి సర్కిల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజ్యాంగ విలువలను హృదయపూర్వకంగా స్మరించుకున్నారు.

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిరెడ్డి బూదెప్ప మాట్లాడుతూ, "ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజ్యాంగంగా భారత రాజ్యాంగం నిలవడానికి కారణం భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క దూరదృష్టి, దృఢ సంకల్పమే. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌహార్దత వంటి శాశ్వత విలువలపై నిర్మితమైన రాజ్యాంగం భారతీయుల జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తూ, మరెన్నో దశాబ్దాల పాటు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సి.రెడ్డి, బూదెబ్బ మాదిగ, ఎన్. నారాయణ, పూజారి పెద్దన్న, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని కాంగ్రెస్ డిమాండ్

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్



**ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట)..** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 590ను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కోరారు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్లో మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాల్లో నిర్మిస్తున్న 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం రాష్ట్రానికి దీర్ఘకాలిక నష్టం కలిగించే నిర్ణయమని అన్నారు. ప్రభుత్వం పిపిపి ద్వారా రూ. 3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ. 500 కోట్ల నిర్వహణ వ్యయం ఆదా అవుతుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి ఈ విధానం వల్ల:,ప్రభుత్వం భూములు, వనరులు సుమారు 60 ఏళ్లపాటు ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది, వైద్య విద్య వ్యాపారపరమవుతుంది ,మేనేజ్మెంట్ కోటాలో ఇస్తున్న 25% (375) సీట్లకు ప్రతి సీటుకు రూ. 50 నుండి 60 లక్షలు వరకూ వసూలు చేసే పరిస్థితి ఉంటుంది, పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారు, వైద్య సేవల్లో నాణ్యత తగ్గి, పేదలకు ఉచిత వైద్య సేవలు అందని పరిస్థితి ఏర్పడుతుంది, అదేవిధంగా పిపిపి విధానం కారణంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ వర్గాలు సుమారు 55% ప్రభుత్వ వైద్య విద్య సీట్లను కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ కళాశాలల్లో ఏర్పడే 3,675 ప్రభుత్వ ఉద్యోగాలు కూడా రిజర్వేషన్ వర్తించని ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. నాబార్డ్ నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా పిపిపి మోడల్లో అప్పగించడం అనేది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి. పేదల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి జీవో 590ను రద్దు చేయాలి" అని వారు డిమాండ్ చేశారు. ధర్మవరం కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ 10 నూతన మెడికల్ కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలని కోరారు.

### పలమనేరులో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

# కలగానే మిగిలిపోతున్నది..?

**పలమనేరు నవంబర్ 26( మనసులో మాట):** చిత్తూరు జిల్లా కేంద్రమైన వాణిజ్య పనుల శాఖ కార్యాలయం పలమనేరులో ఏర్పాటు చేయకపోవడం ఇందులో ఆంతర్యం ఏమిటోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటు ప్రధానంగా తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చలవిడిగా అక్రమ రవాణా సాగుతుంది. దానికి సంబంధించిన బిల్లులు ఉండవు. ప్రధానంగా గ్రానైట్, టైల్స్, ఆయిల్, కిరాణా, ప్లైవుడ్, ఫర్నిచర్స్, బియ్యం,రెడీమేడ్స్ ఇతర వస్తువులు బెంగళూరు నుండి వివిధ వాహనాలలో జీరో బిల్స్ తో రవాణా సాగుతుంది. మూడు రాష్ట్రాలకు ప్రధాన కేంద్రంగా పలమనేరు లో వాణిజ్య పనుల శాఖ కార్యాలయం ఏర్పాటుకు ఆ దేశాలు ఉన్న అధికారుల అలసత్వంతో ఇంతవరకు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేయడం లేదు. కుప్పం నుండి, సోమల నుండి పుంగనూరు నుండి వాణిజ్య పన్నుల కార్యాలయానికి వెళ్లాలనుకుంటే దాదాపు 110 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉన్నది. ఏది ఏమైనాప్పటికీ వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలంటే ప్రధాన కార్యాలయం చిత్తూరుకు రావలసి ఉంటుందన్నారు. పలమనేరు, కుప్పం, పుంగనూరు, ఈ ప్రాంతాలలో ఉన్న వ్యాపారస్తులకు పలమనేరులో వాణిజ్య పనుల కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు వ్యాపారస్తులు అభిప్రాయపడుతున్నారు. గతంలో పలమనేరు లో వాణిజ్య పనుల కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలో వచ్చిన సంబంధిత బిల్డింగ్ లేదా భవనం పరిశీలించడం జరిగింది. అధికారులు భవన యజమానులు మధ్య ఒప్పందాలు సరిగా లేకపోవడంతో కార్యాలయం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వానికి చెల్లించవలసిన కట్టకుండా వ్యాపారస్తులు అమ్ముకొని మూడు పూలు ఆరు కాయలతో లాభాలు ఆర్జించుకొని వెళుతున్నారు. ప్రభుత్వానికి భారీ గా ఆదాయం గండిపడుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే పలమనేరులో వాణిజ్య పనుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని పలువురు వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

### ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప ఆధ్వర్యంలో

# కళాజ్యోతి సర్కిల్లో 76వ రాజ్యాంగ దినోత్సవం



ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట) ధర్మవరంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కుల ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు మరియు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప మాట్లాడుతూ, "రాజ్యాంగ విలువల ద్వారా పౌరులకు సాధికారత కల్పించడం అన్న భావనపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన పత్రం మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడికి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ప్రసాదించే మార్గదర్శక శక్తి" అని తెలిపారు. ఈ విలువలను ఫ్రెంచ్ విప్లవం నుండి ఆదర్శంగా స్వీకరించామని వివరించారు. విద్యార్థులు రాజ్యాంగ ప్రవేశికతో పాటు రాజ్యాంగంలోని నిబంధనలను అర్థం చేసుకోవడం అత్యంత అవసరమని, అవే దేశ భవిష్యత్తు మూలస్తంభాలు అని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి గురించి మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, సమాన సమాజ స్థాపకుడు, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అంబేద్కరిజం అంటే ఆలోచన, దిక్సూచి, అభివృద్ధి. ఆయన చూపించిన మార్గంలో నడిస్తే వ్యక్తి, కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయి" అని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యవంతం రాంప్రసాద్, ఎస్సీ జన సంఘం కర్ణాటక ఇన్చార్జ్ సాకే కుల్లాయప్ప, బీసీ సంఘం నాయకులు రావులచెరువు జంగమన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు యనమల నరేష్, బహుజన ప్రజారాజ్యం వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెస్ ఆదినారాయణ, డీఎస్పీ పార్టీ నాయకులు సాకే వినయ్, తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట) ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చంద్రమణి మాట్లాడుతూ, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నవంబర్ 26, 1949న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలను స్పష్టంగా పేర్కొంటుందని, పౌరుల హక్కులకు భంగం కలిగిన సందర్భంలో ఉపశమన మార్గాలను కూడా నిర్దేశించిన గొప్ప పత్రంగా రాజ్యాంగాన్ని అభివర్ణించారు. ప్రతి భారతీయుడు రాజ్యాంగంలో ఉన్న హక్కులు, విధులను అవగాహన చేసుకొని వాటిని పాటించడం ద్వారా రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తరువాత కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై చాంద్ బాషా, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ధర్మవరం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ

# నూతన కార్యాలయం ఘనంగా ప్రారంభం

### ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం నేతల హెచ్చరిక



**ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట)** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనయ తుల్లా సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెడుతుందిదానికి చరిత్ర సాక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రజా సేవ కోసం ప్రతి కార్యకర్త ఐక్యంగా పని చేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుముల నరేష్ మాట్లాడుతూ, ధర్మవరం, బతలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో గ్రామ స్థాయిలో పార్టీ బలపాటుకు విస్తృత ప్రచారం ప్రారంభమైందని తెలిపారు. "ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురే వరకు పోరాటం ఆగదు" అని నరేష్ అన్నారు. ప్రజలకు చేసిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు. ధర్మవరం టెక్స్టైల్ కార్మికుల సమస్యలు, నిరుద్యోగ భృతి, పట్టణ నీటి సమస్య, పేదలకు ఇళ్ల హామీలు, రహదారులు-వైద్యం-డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల లోపంపై ప్రభుత్వం జవాబు చెప్పాలని నరేష్ డిమాండ్ చేశారు. "అభివృద్ధి మాటల్లో కాదుకార్యాచరణలో ఉండాలి" అని హెచ్చరించారు. ఇకపై ప్రజా సమస్యలపై డోర్టు-డోర్ ప్రచారం, యువజన కాంగ్రెస్ బలోపేతం, మహిళా సంఘాలతో సమాలోచనలు, ప్రజా సభల నిర్వహణ, ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. "ప్రజల కోసం, ప్రజలతో కలిసి పోరాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీనే" అని నరేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యసి జన సంగం జాతీయ అధ్యక్షుడు దాసకాపల్లి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ధర్మవరం ప్రాంతంలో కాంగ్రెస్ తిరిగి బలంగా ఎదిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కేసాగాళ్ల వెంకటేశ్, జంగమాన్న, ఎస్సి జనసంగం రాష్ట్ర ఇంచార్జి రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలీమ్, చైతన్య, వినోద్, ఎస్సి జనసంగం రాష్ట్ర వర్కింగ్ పేసిడెంట్ కుల్లాయప్ప, బహుజన ప్రజారాజ్యం వ్యవస్థపాక అధ్యక్షులు సాకే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జీవన ధార ఫౌండేషన్ కు బీరువా విరాళం

పలమనేరు నవంబర్ 26( మనసులో మాట): పలమనేరు పట్టణం నందు బీజేపీ సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పెద్దలు నాయనివారి రామన్న బుధవారం క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ కార్యాలయానికి బిరువాను విరాళముగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రామన్న ను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మ గారి జనార్దన్, ఫౌండేషన్ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించినారు. అనంతరం మెమొంటో ను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వేశ్వర స్వామి గుడి డైరెక్టర్ ఎన్టీఆర్ ప్రసాద్,గంగమ్మ గుడి డైరెక్టర్ ఆనందతీర్థ రావు,మోహన్, శక్తి, బసవ లింగన్న,రమేష్, నాగేంద్ర కిరణ్, హేమగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



**పలమనేరు నవంబర్ 26( మనసులో మాట):** పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడ అదేశాలమేరకు బుధవారం పలమనేరు పట్టణంలో ని పద్మశ్రీ సర్కుల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత దేశానికి జీవనాడి భారత రాజ్యాంగం. కోట్లాది మంది భారతీయుల ఆత్మ అయిన రాజ్యాంగానికి ఆమోదం లభించిన ఈ రోజున అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి,చెంగారెడ్డి, ప్రహల్లాద, మురళీకృష్ణ, రవి, నాగరాజ్, నరేష్,సుందరేశ్, శ్యామ్ సుందర్ రాజ్,కమల్, హైదర్, ప్రసాద్ రెడ్డి, సోమ సుందరం రెడ్డి,హేమంత్, ముజ్జు, సేటు, హరీష్, బాబా,నాయకులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం!

### - జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట) రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యము అని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని పోతుకుంట గ్రామాన్ని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని పంచ సూత్రాల అమలు, పంటల సంరక్షణ, విత్తన ఎరువుల సరఫరా, రైతు భరోసా వంటి పథకాల ద్వారా సమగ్ర సాగు సదుపాయాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సిబ్బంది పరిష్కరించాలని వారు ఆదేశించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తున్నదని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ ,పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకురాలు, ఆదర్శ రైతులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మాలధారణ భక్తులకు ఉచిత భోజనం

### - దాత డోలా రాజారెడ్డికి రాష్ట్ర చేనేత నేత గిర్రాజు నాగేష్ అభినందనలు




**ధర్మవరం నవంబర్ 26 (మనసులో మాట)** శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయంలో మాలధారణ భక్తులు, మండల దీక్షధారులకు ఉచిత భోజన సౌకర్యాన్ని బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషమని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ ప్రశంసించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఈ సేవా కార్యక్రమానికి ముందుండి తోడ్పడుతున్న డోలా రాజారెడ్డి దంపతులను అభినందించారు. భక్తుల సేవే సాయిబాబా సేవ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ-వాయువ్య దిశగా పయనం అ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన



హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట)::

తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖా తానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక-నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడను న్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ తెలిపింది. మ-రోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 - డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

# రవి పైరసీ చేయలేదు

## ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

### విచారణలో కీలక విషయాలు వెల్లడి




హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):

తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మె-ుత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు. ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం



హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):

చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది. తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు. దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):



తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో గాజుూూగా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=ూ)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 25 నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు
- 30 వరకు నామినల్ రోల్స్‌లో తప్పులు సరిచేసుకునే అవకాశం
- తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు
- విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు




**హైదరాబాద్, నవంబర్ 26:** తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

## జనాభా లెక్కలకు

# భిన్నంగా రిజర్వేషన్లు

### హైకోర్టులో కేసు దాఖలు

హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జీవోకు విరుద్ధంగా రిజర్వేషన్లు కేటాయిస్తున్నారంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వేర్వేరుగా దాఖలైన 9 పిటిషన్లపై జస్టిస్ టి.మాధవి దేవి విచారణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి మించడంలేదని సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచి ఆగమయ్య పి టిషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలుండగా.. 117 సర్పంచి స్థానా లను మాత్రమే బీసీలకు కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గెజిట్ 43ను జారీ చేశారని వాదించారు. దీని ప్రకారం బీసీ రిజర్వేషన్లు 19శాతం మాత్రమే ఉన్నాయ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు బీసీ రిజర్వేషన్లు 17శాతం మాత్రమే ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46కు విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి.. రిజర్వేషన్లు మళ్లీ కేటాయించాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ మండలం తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. గ్రామంలో 8 వార్డులుండగా అన్నింటినీ ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారని.. బీసీ జనాభా ఓటర్లు ఎక్కువగా ఉ న్నప్పటికీ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచుల రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పెషల్ జీపీ రాహుల్ రెడ్డి కోర్టుకు తెలిపారు. రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు మారుతూ వస్తాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 2011 జనాభా గణనలో తప్పులున్నట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారని.. దీనికి కేంద్రమే సమాధానం చెప్పాల్సి ఉందని రాహుల్ రెడ్డి వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.



# ఆటో ఫెయిర్ పెంపుపై న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి

**ఆటో డ్రైవర్ల పై ఇంత కక్ష ఎందుకు..!**

**తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్ 26 :** ఆటో ఫెయిర్ మీటర్ పెంపుపై తక్షణమే న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మొహమ్మద్ ఉమర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ 2014లో నిర్ణయించిన కనీస ఫెయిర్ ₹20 ఇప్పటికీ అమల్లో ఉండటాన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఆటో ఫెయిర్‌ను పెంచకపోవడం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ 11 సంవత్సరాల కాలంలో ఆర్టీసీ బస్ ఛార్జీలు 6 సార్లు పెరిగాయని, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెరగడంతో పాటు వారికి ప్రతి సంవత్సరం డీఏ ఇస్తున్నారని, అంతేకాక ఎమ్మెల్యేల జీతాలు ఒకేసారి 300% పెంచుకున్నారని గుర్తు చేశారు. జీవన వ్యయం, నిత్యావసరాలు, కూరగాయల ధరలు భారీగా పెరిగినప్పటికీ, తమకు 2014నాటి ఛార్జీలే అమలులో ఉండటం అసంఘటిత కార్మికవర్గమైన ఆటో డ్రైవర్ల జీవన హక్కును(ఆర్టికల్21) ఉల్లంఘించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు**

ఆటో ఫెయిర్ మీటర్ పెంపుపై తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించింది. యూనియన్ విజ్ఞప్తికి స్పందించిన హెచ్ఆర్సీ ఆటో డ్రైవర్ల సమస్యలపై తక్షణ చర్యలు ప్రారంభించాలని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ వేగవంతమైన స్పందనకు యూనియన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆటో డ్రైవర్లపై పడుతున్న భారాన్ని తగ్గించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించకుండా, ఫెయిర్ మీటర్ పెంపుపై తక్షణమే న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. త్వరలోనే యూనియన్ సమావేశమై తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుందని యూనియన్ నాయకులు తెలియజేశారు.

# రాయితీలు ఇవ్వడమేంటి?

**భయాన్ని బలహీనపరుస్తున్నారు ● రాయితీలు ఇవ్వడం సరికాదు**

**ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం**




**హైదరాబాద్, నవంబర్ 26:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానిం చింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ–చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది. ఇంటిగ్రేటెడ్ ఈ–చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

**ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, నవంబర్ 26:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అవినీతి అనకొండ సీఎం రేవంత్

- ముున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



**వరంగల్, నవంబర్ 26:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# యుద్ధం చేస్తే తప్పా రిజర్వేషన్లు రావు


- బీసీలకు 42 శాతం ఇవ్వాల్సిందే
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, నవంబర్ 26:** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు. 21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు. ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

# నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్ తొలి విడత రిజిస్ట్రేషన్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026–27 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్–2026 తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రే షన్లు నేటితో ముగియనున్నాయి. నవంబర్ 27 రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్ ఫీజు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 1 నుంచి 2వ తేదీ రాత్రి 11.50 వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్ష రోజుకు రెండు సెషన్లలో జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఇందులో వచ్చిన స్కోర్ ఆధారంగా ఎన్ఐటీ, ఐఐటీ, జీఎఫ్‌టీఐ వంటి ప్రతిష్ఠాత్మక ఇంజినిరింగ్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశాలు కల్పిస్తారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తుంది. తెలుగు, ఇంగ్లిష్ సహా హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాయవచ్చు. రెండింటిలో బెస్ట్ ర్యాంకును అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇక జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. పరీక్షకు వారం ముందు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరి 12న విడుదలకానున్నాయి.



# సర్వీస్ రివాల్వర్ అమ్మేసిన ఎస్ఐ!

**అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు**

**అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఘటన**



**హైదరాబాద్, నవంబర్ 26:** ఇటీవల ఓ పోలీస్ నిందితుడ్ని వదిలిపెట్టేందుకు అతడి వద్ద నుంచి ఏకంగా రూ.2 కోట్లు తీసుకోవడం దుమారం రేపింది. తాజాగా మరో పోలీస్ అధికారి తన సర్వీస్ రివాల్వర్‌ను అమ్మేయడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన రాష్ట్ర పోలీసు విభాగంలో తీవ్ర కలకలం సృష్టించింది. సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడైనా తాకట్టు పెట్టి ఉంటాడన్న కోణంలోనూ విచారణ జరుగుతోంది. పోలీస్ స్టేషన్ లాకర్‌లో భద్రపరచాల్సిన దొంగల నుంచి రికవరీ చేసిన బంగారంతో పాటు, ఎస్సైకి కేటాయించిన సర్వీస్ తుపాకీ (రివాల్వర్) కూడా కనిపించకుండా పోవడం గమనార్హం. ఈ వస్తువులు అదృశ్యం కావడంతో, ఉన్నతాధికారులు కేసు నమోదు చేయించి, వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై భానుప్రకాష్ హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పీఎస్‌లో పనిచేశాడు. ప్రస్తుతం అంబర్‌పేట్ పీఎస్ క్రైం ఎస్సైగా ఉన్నాడు. ఆ సమయంలో ఓ కేసులో రికవర్ చేసిన నాలుగు తులాల బంగారాన్ని తన డ్రాలో పెట్టాడు. కొన్ని రోజులకు అవి తీసి అమ్మేశాడు. బంగారాన్ని వాటి యజమానికి అప్పగిస్తానని చెప్పి నమ్మించి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కానీ వారికి ఎస్సై భాను ప్రకాష్ బంగారాన్ని తిరిగివ్వలేదు. ఉన్నతాధికారులకు విషయం తెలియడంతో అతడి మీద కేసును నమోదు చేసి సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.భాను ప్రకాష్ చెక్ చేసి చూడగా అందులో సర్వీస్ రివాల్వర్ లేదని గుర్తించారు. కేవలం 9ఎంఎం బుల్లెట్లు కొన్ని ఉన్నాయని, ఇటీవల రికవరీ చేసిన బంగారం కూడా లేదని స్టేషన్ పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లగా వారి ఆదేశాలతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్ఐ భాను ప్రకాష్ తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం ఈ వస్తువులను విక్రయించి ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో భావిస్తున్నారు. ఎస్ఐ భానుప్రకాష్ ఆర్థిక సమస్యలకు కారణంగా బెట్టింగ్ అని తెలుస్తోంది. అతడు గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పి తరచుగా సెలవులు తీసుకునేవాడని పోలీసులు తెలిపారు. బెట్టింగ్ లో అతడు అరకోటి రూపాయల పైగా నష్టపోయాడని, దాంతో ఆర్థిక సమస్యలు అతడ్ని వెంటాడాయి. ఈ క్రమంలో భానుప్రకాష్ ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు శాఖ ఇచ్చిన సర్వీస్ రివాల్వర్‌ను ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు విక్రయించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసుల్లో రికవరీ చేసిన బంగారాన్ని సైతం వాటి యజమానికి ఇవ్వకుండా తానే విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ప్రాథమిక విచారణలో తేలుతున్నాయి. ఇంతకీ సర్వీస్ రివాల్వర్ ఎవరికి విక్రయించాడు అనే కోణంలో విచారణ చేపట్టారు. పోలీసు శాఖ నిబంధనలు పాటించకపోగా, రూల్స్ ఉల్లంఘిస్తూ రివాల్వర్ అమ్మేయడంపై డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. త్వరలోనే అతడిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# చేనేత వస్త్రాలు ఆరోగ్య సూచిక

- విదేశీ ఆచార్యుల సందర్శన
- పద్మశాలీల గొప్పతనాన్ని వివరించిన సంఘం అధ్యక్షుడు




**గజ్వేల్, నవంబర్ 26 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పురపాలక సంఘం పరిధిలోని గజ్వేల్ చేనేత సహకార సంఘం అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. నేడు (నవంబర్ 26) రష్యా దేశం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) విభాగానికి చెందిన ఆచార్యులు (ప్రొఫెసర్‌లు) ఆంద్రీ, లుపా, అలీనా సందర్శించారు. ఈ ముగ్గురు ఆచార్యులు గజ్వేల్ చేనేత సహకార సంఘంలో ఉన్న సాంప్రదాయ మగ్గాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ బోలిబొత్తుల దేవదాసు మాట్లాడుతూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను, పద్మశాలీల గొప్పతనాన్ని కొనియాడారు. ప్రజారోగ్యానికి చేనేత వస్త్రాలు ఆరోగ్య సూచికగా పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు. "దేవతలకు వస్త్రాలను అందించిన ఘనత పద్మశాలీలకే దక్కింది. ప్రజల మానప్రాణాలను కాపాడిన పద్మశాలీలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. సమాజంలో వస్త్రం లేకుండా బ్రతకడం కష్టమైన పని. ఎన్ని డబ్బులు ఉన్నా, ఎంత పరపతి ఉన్నా వస్త్రం ధరించలేనిది సమాజంలో సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుంది" అని అన్నారు. సమాజంలో పద్మశాలి కులం యొక్క గొప్పతనం, వారి సేవలు వెలకట్టలేనివని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఆడెపు బాలచంద్రం, కుల పెద్దలు బింగి పురుషోత్తం, రామకోటి రామరాజు, కృష్ణమూర్తి ఆంజనేయులు, పూల సత్యము శ్రీనివాస్ కాంట్రాక్టర్, సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనుప్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ సిద్దిపేట జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కోట కిషోర్, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హనుమాన్ల నాగరాజు నేత, కోశాధికారి గుండు మల్లేశం, యువజన సంఘ సభ్యులు సుధాకర్, సాయి మహేష్, నరేష్, మహేందర్, సత్యనారాయణ, కృష్ణ, రమేష్ మరియు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

రైతు, కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోవాలి: సీఐటీయూ

ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక




**గజ్వేల్, నవంబర్ 26 (మనసులో మాట):**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, రైతులకు నష్టం కలిగించే విధానాలను మానుకోవాలని సీఐటీయూ (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఐటీయూ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఎల్లయ్య మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం కేవలం అంబానీ, అదానీ వంటి బడా పారిశ్రామికవేత్తల ఆస్తులు పెంచడం కోసమే కార్మిక మరియు రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో ఉన్న భారత కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను రూపొందించారని ఆయన ఆరోపించారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికుల ఉపాధికి పెను ప్రమాదం ఏర్పడుతుందని, పరిశ్రమల్లో ప్రమాదాలు పెరుగుతాయని, కనీస వేతనాలు, ఆరోగ్యం, భద్రత, సంక్షేమ పథకాలు పూర్తిగా నిర్వీర్యం అవుతాయని తెలిపారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త విధానాల వల్ల 12 గంటల పని దినాలు, రాత్రి వేళల్లో మహిళలను పనిచేయించడం, అనేక రూపాల్లో కార్మిక శ్రమ దోపిడీ పెరగడం ఖాయమని ఆయన అన్నారు. ముఖ్యంగా 'ఫిక్స్‌డ్ టైమ్ ఎంప్లాయిమెంట్' (నిర్ణీత కాలపు ఉద్యోగం) పేరుతో ఉపాధి కల్పించడంతో శాశ్వత ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని తెలిపారు. అంతేకాక, కొత్త విద్యుత్ సంస్కరణల చట్టం అమలుతో రైతులకు ఇచ్చే సబ్సిడీలు, ఉచిత విద్యుత్ వంటి సౌకర్యాలు పోతాయని, ఉపాధి హామీ కూలీలకు ఆన్‌లైన్ విధానం పెట్టడం వల్ల పని దినాలు తగ్గిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కేంద్రం విఫలమైందని, పత్తి కొనుగోలులో అనేక ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేస్తోందని శ్రీ ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, రంగారెడ్డి, రాజు, కనుకయ్య, యాదగిరి, కుమార్, రాజులు, శేఖర్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.



## మాన్యువల్ స్కావెంజర్‌ల సమాచారం వారం రోజుల్లో ఇవ్వండి

గుర్తింపు ప్రక్రియ పూర్తి..

జిల్లా స్కావెంజర్స్ రహితంగా ప్రకటించేందుకు రంగం సిద్ధం

**మహబూబాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తింపు మరియు వారి పునరావాసానికి సంబంధించిన వివరాలను వారం రోజుల్లోగా తెలియజేయాలని మహబూబాబాద్ జిల్లా యంత్రాంగం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. భారత్ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం-2013 ప్రకారం జిల్లాలో సర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. గౌరవ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో ప్రత్యేక సర్వే కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు జిల్లా వ్యాప్తంగా మాన్యువల్ స్కావెంజర్ల పరిశీలన చేపట్టాయి. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస రావు నేడు విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలను తెలియజేశారు. సర్వేలో భాగంగా జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, ఐదు పురపాలక సంఘాల (మున్సిపాలిటీల) నోటీసు బోర్డులపై మరియు అన్ని కార్యాలయ నోటీసు బోర్డులపైనా మాన్యువల్ స్కావెంజర్ల గుర్తింపునకు సంబంధించిన ప్రకటనలను ఉంచారు. తేదీ: 04-11-2025లోపు మాన్యువల్ స్కావెంజర్‌లు ఉన్నట్లు గుర్తించినచో సంబంధిత కార్యాలయానికి తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎటువంటి నమోదు కాలేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఐదు పురపాలక సంఘాల పరిధిలో మాన్యువల్ స్కావెంజర్‌లు ఎవరూ లేరని సర్వే బృందాల నివేదిక ద్వారా తేలిందని తెలిపారు. అయితే, ఈ సర్వే నివేదికపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా లేదా మాన్యువల్ స్కావెంజర్‌లు ఇంకా ఎక్కడైనా ఉన్నట్లు గుర్తించినా వెంటనే తెలియజేయాలని అధికారులు కోరారు. "ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు (7) రోజులలోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్-17 (2వ అంతస్తు) మహబూబాబాద్ నందు తెలుపగలరు" అని శ్రీ కె. శ్రీనివాస రావు కోరారు. గడువు ముగిసిన తేదీలోపు ఎలాంటి అభ్యంతరాలు నమోదు కానట్లయితే, మహబూబాబాద్ జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ రహిత జిల్లాగా అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి, నవంబర్ 26 (మనసులో మాట):**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని , అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము' అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్



**నారాయణపేట, నవంబర్ 26 (మనసులో మాట):**

1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన రోజుగా జరుపుకుంటామని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్ తెలిపారు.బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదవడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు,శివశంకర్, నరేష్,పురుషోత్తం,పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఎస్పీ స్నేహ మెహ్రా

చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ హెచ్చరిక

నాలుగు రోజుల్లో 10 వాహనాలు సీజ్

నిందితులపై కేసులు నమోదు

**వికారాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**



వికారాబాద్ జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి మరియు ఎర్ర రాయి అక్రమ రవాణాను సమూలంగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ (పోలీస్ సూపరింటెండెంట్) స్నేహ మెహ్రా (ఐపీఎస్) కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెట్టి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి, నిందితులపైనా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. సీజ్ చేసిన వాటిలో ఆరు ఇసుక ట్రాక్టర్లు, మూడు ఎర్రమట్టి టిప్పర్ లారీలు, ఒక ఎర్రరాయి లారీ మరియు తవ్వకానికి ఉపయోగించిన ఒక జేసీబీ వాహనం ఉన్నాయి. ఈ విస్తృత తనిఖీలలో భాగంగా, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను, ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని కూడా టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవర్లు, యజమానులపైనా కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు లేదా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

- మొదటి విడతలో 160 గ్రామ పంచాయతీలకు నామినేషన్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, నవంబర్ 26 (మనసులో మాట):**

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆయన పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించి, నామినేషన్ల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతలో మొత్తం 160 గ్రామ పంచాయతీలలోని 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నవంబర్ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితాను కూడా ప్రజల వీక్షణ కోసం ప్రదర్శింపజేయాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నవంబర్ 30వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని వివరించారు. నామినేషన్ల స్వీకరణకు జిల్లా వ్యాప్తంగా 147 మంది రిటర్నింగ్ అధికారులను (ఆర్ఓ) నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. నామినేషన్‌లో తేదీ, సమయం, క్రమ సంఖ్య ఖచ్చితంగా నమోదు చేయాలి. అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం తప్పనిసరిగా ఉండాలి. కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్టీ (ఫ్లయింగ్ స్క్వాడ్), ఎస్ఎస్టీ (స్టాటిక్ సర్వైలెన్స్) బృందాలను నియమించి, వారికి శిక్షణ కూడా పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, పూర్తి సమాచారం అందుబాటులో ఉంచే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మొదటి విడతతో పాటు రెండు, మూడో విడతల్లో కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెసా జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిటి విజయేందర్

**ఘనంగా సన్మానించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు**



**పరిగి, నవంబర్ 26 (మనసులో మాట):**

పరిగి మండల డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా)జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం పరిగి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ మాజీ అధ్యక్షుడు రత్నం తదితరులు పాల్గొన్నారు. విజయేందర్ ప్రజల సమస్యలను నిస్వార్థంగా పరిష్కరిస్తూ, రెవెన్యూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతూ రావడం ప్రశంసనీయమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఇకపై మరింత ఉన్నతస్థాయిలో సేవలు అందించి సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ బాబు, జీపీఓలు రమేష్, రాం చందర్, దళిత సంఘాల నాయకులు ప్రేమ్ కుమార్, మంచన్పల్లి భరత్, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి

**అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**



**ఆదిలాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పెన్ గంగా భవన్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అధికారులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మార్గదర్శకం. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి పారదర్శకత, నిబద్ధత, నైపుణ్యం వంటి రాజ్యాంగ విలువలను పాటిస్తేనే మంచి పాలన సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. రాజ్యాంగం కాపాడే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయన్నారు. అనంతరం ఆమె అధికారులు, సిబ్బందితో కలిసి రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిలుపుదలకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి

**ఆధునీకరణ పనులను 15 రోజుల్లో పూర్తి చేయండి**

**కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం**

**రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఏకైక మ్యూజియం అభివృద్ధిపై దృష్టి**



**కరీంనగర్, నవంబర్ 26 (మనసులో మాట):**

కరీంనగర్‌లో చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో గల జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను ఆమె బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు. రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ మ్యూజియం కరీంనగర్‌లో ఉండటంతో, ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తెప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలని సూచించారు. మ్యూజియం ఆధునీకరణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం కాదు... దగా ప్రభుత్వం!

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఏమైంది?
- సర్పంచ్ ఎన్నికలను నిలిపివేసి, రిజర్వేషన్ల ప్రకారం జరపాలి
- బిల్లుకు చట్టబద్ధత కోసం రాష్ట్రపతిని ఎందుకు కలవలేదు?
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజం



**హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ (వెనుకబడిన తరగతుల) వర్గాన్ని దగా చేసిందని, ఇది ప్రజా ప్రభుత్వం కాదని, కేవలం దగా ప్రభుత్వం అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విషయాన్ని శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఈ హామీని అమలు చేయకుండా బీసీలకు తీరని మోసం, దగా చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “బీసీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో, మంత్రుల విజ్ఞప్తి మేరకు అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు పెట్టినప్పుడు తాము సంపూర్ణ మద్దతు తెలిపాము. అయితే, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేరిస్తేనే చట్టబద్ధత లభిస్తుందని ఆనాడే ప్రభుత్వానికి స్పష్టం చేశాం” అని ఆయన గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచీ చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

**రాష్ట్రపతిని ఎందుకు కలవలేదు?**

బీసీల పట్ల నిజంగా ప్రేమ ఉంటే, బిల్లుకు చట్టబద్ధత కల్పించడం కోసం రాష్ట్రపతిని ఎందుకు కలవలేదని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. ఏ మాత్రం ఆలోచన లేకుండా కాంగ్రెస్ నాయకులు ఈ హామీ ఎలా ఇచ్చారని నిలదీశారు. బిల్లులు, ఆర్డినెన్స్‌లు, జీవోల పేరుతో కాలయాపన చేస్తూ బీసీ వర్గాలను మభ్యపెట్టే కుట్ర చేస్తున్నారని, అనేక నాటకాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు.

**సర్పంచ్ ఎన్నికలు నిలిపివేయాలి**

సమాజంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు సర్పంచ్ ఎన్నికలలో కేవలం 17.08 శాతం మాత్రమే కేటాయించి అవమానిస్తారా అని ఆయన ప్రశ్నించారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే, పార్టీ పరంగా ఇస్తామన్న 60 శాతం రిజర్వేషన్‌తో కూడిన జాబితాను వారం రోజులలో ప్రకటించాలని ఆయన సవాల్ చేశారు.

**బడ్జెట్‌లో ఒక్క పైసా లేదు**

బీసీలకు ఏడాదికి రూ. 20 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పినా నేటికీ ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, కాంట్రాక్టులు ఇస్తామని చెప్పినా అమలు మరిచారని తలసాని ధ్వజమెత్తారు. కనీసం తమ చేతుల్లో ఉన్న నామినేటెడ్ పదవులలో కూడా బీసీలకు న్యాయం చేయలేదని, ప్రభుత్వంలోని వివిధ శాఖలలో ఉన్నత పదవులలో బీసీలకు సముచిత స్థానం కల్పించలేదని, బీసీలలో సమర్థులైన అధికారులు లేరా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం బీసీ వర్గమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, ప్రజా వంచక ప్రభుత్వంగా మారిందని ఆయన విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, పార్టీలకు అతీతంగా బీసీలు జిల్లాలలో మంత్రులను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని, తెలంగాణ తరహాలో మరో ఉద్యమం చేపడతామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బీసీ సమాజం వదలబోదని ఆయన హెచ్చరించారు.

# రూ. 60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధి

- నల్లగొండలో రూ. 50 కోట్ల ఫోర్ లేన్ రోడ్డుకు శంకుస్థాపన
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, నవంబర్ 26 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో రూ. 60 వేల కోట్ల రూపాయలతో రోడ్లు, భవనాల (ఆర్అండ్‌బీ) రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. బుధవారం నల్లగొండ పురపాలక సంఘం పరిధిలో ఆయన పర్యటించారు. పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు ఉన్న మహబూబ్‌నగర్-నల్లగొండ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించేందుకు ఉద్దేశించి రూ. 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రహదారిని సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్‌తో సహా ఆధునీకరించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల్లోనే సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. దర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటికే ఆ ప్రాంతంలో రూ. 12 కోట్ల రూపాయలతో సిమెంటు కాంక్రీట్ (సీసీ) రోడ్డుతో పాటు, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్‌ను నిర్మించినట్టు గుర్తుచేశారు. కొత్తపల్లి-ముషంపల్లి రహదారులతో పాటు, జిల్లాలోని అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని తెలిపారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్‌కు రూ. 450 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని చెప్పారు. నల్లగొండ పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, బైపాస్ రహదారి పనులు చేపట్టామని వివరించారు.

**గ్యారంటీలు, ఇందిరమ్మ ఇళ్ల అమలు**

గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, రాబోయే మూడేళ్లలో ఇల్లు లేని పేదవారు ఉండకుండా ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. నల్లగొండ పట్టణంలో కూడా దశలవారీగా ఇల్లు లేని వారందరికీ ఇళ్లు కట్టిస్తామన్నారు. రైతు భరోసా, సన్న బియ్యం, సన్న ధాన్యం పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు.

**మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైస్ మిల్లులు**

పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో గ్రామాల స్వరూపాలను మారుస్తామని మంత్రి ప్రకటించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్, తిప్పర్తి, నల్లగొండ



మండలాలలో మహిళల చేత రైస్ మిల్లుల నిర్వహణకు రైస్ మిల్లులు కట్టించి ఇస్తామని, తద్వారా వారికి వచ్చే లాభాన్ని మహిళా సంఘాలు పంచుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో నిర్మించిన బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్, కంపచెట్లను తొలగించడం, బ్రాహ్మణవెల్లెంల ద్వారా చెరువులను నింపడం వంటివి చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాల్లో అగ్రగామిగా తెలంగాణ

**సురక్షిత నిర్మాణాలకు జాతీయ అవార్డు దక్కించుకున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్**

- పనితీరుకు నిదర్శనం: అధికారులను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాల అమలులో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు సాధించింది. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ప్రతిష్ఠాత్మక జాతీయ భద్రతా అవార్డుకు రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ఎంపికైంది. వరంగల్ రంగంపేటలో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ, కార్మిక భద్రత చర్యలు సమర్థంగా అమలైనందుకుగానూ ఈ అవార్డు లభించింది. ఎన్ఎస్‌సీఐ పరిశీలనలో ప్రాజెక్టు అమలు విధానం, భద్రతా ప్రోటోకాల్‌లు, మానిటరింగ్ సిస్టమ్, ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను విశ్లేషించగా, రాష్ట్రం పాటించిన విధానం ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు.

**ఆర్అండ్‌బీ పనితీరుకు నిదర్శనం**

ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. “ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాల్లో భద్రత అత్యంత ప్రాధాన్యం పొందుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు వేగంగా పూర్తవడంతో పాటు నాణ్యత, భద్రత, స్థిరత్వం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం” అని మంత్రి పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్అండ్‌బీ పరిధిలో సుమారు ఒక కోటి చదరపు అడుగుల ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే, ప్రజా ప్రభుత్వం ఏర్పడి తాను ఆర్అండ్‌బీ శాఖ మంత్రి అయిన ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపుగా అదే స్థాయిలో కోటి చదరపు అడుగుల నిర్మాణాలు జరుగుతుండడం, ఆర్అండ్‌బీ శాఖ పనితీరుకు నిదర్శనమని అన్నారు. అధునాతన ఇంజినీరింగ్ పద్ధతులు, మానిటరింగ్, డిజిటల్ సాంకేతికత వినియోగం నిర్మాణాల్లో సమర్థవంతత పెంచుతుందని మంత్రి తెలిపారు. “వేగం మాత్రమే కాదు%ూ% భద్రత, నాణ్యత కూడా సమానంగా ఉండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం” అని ఆయన స్పష్టం చేశారు. ఈ అవార్డుతో తెలంగాణ ఆర్అండ్‌బీ శాఖ ప్రజా నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలను అమలు చేసే ఉత్తమ ప్రభుత్వ శాఖల జాబితాలో నిలిచేలా కృషి చేసిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును రేపు (నవంబర్ 27) ఢిల్లీలో ఆర్అండ్‌బీ శాఖ తరపున చీఫ్ ఇంజనీర్ (సీఈ) రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అందుకోనుంది.

**రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం**

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు బుధవారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా, రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. వారి వినతిని ఆలకించిన మంత్రి వెంకట రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే సానుకూల పరిష్కారం లభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దానుతుల వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ ధ్వంసంపై విచారణ ముమ్మరం

**జమ్మికుంట, నవంబర్ 26 (మనసులో మాట):**

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని మానేరు వాగుపై నిర్మించిన కొత్త చెక్ డ్యామ్ ధ్వంసం అయింది. ఇసుక మాఫియా బ్లాస్టింగ్‌తో ధ్వంసం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి ముందే ఈ టన జరిగింది. 90 మీటర్ల పొడవు పగుళ్లు, మూడు చోట్ల బ్రీచ్‌లు ఏర్పడ్డాయి. ప్రభుత్వానికిరూ. 3 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ద్వారా 3,000 ఎకరాల ఆయకట్టు ప్రభావితమవుతుందని, వెంటనే 100 ఎకరాల్లో పంటలు నాశనం కావచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫోరెన్సిక్ టీమ్, నిపుణులు స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రకారం అక్రమ ఇసుక వ్యాపారానికి ఈ చెక్ డ్యాం అడ్డంకిగా మారిందన్న కారణంతో పేల్చేశాని భావిస్తున్నారు రోజుకు 300-400 ట్రాక్టర్లు, ట్రక్‌లతో హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా చేస్తున్న మాఫియా, నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వలేకపోవడంతో జిలెటిన్ స్టిక్‌లు, డిటోనేటర్‌లతో బ్లాస్టింగ్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇది సహజ కారణాల వల్ల కాదు, ఉద్దేశపూర్వకంగా పేల్చినట్లు కనిపిస్తోంది. మూడు చోట్ల 90 మీటర్ల పొడవు పగుళ్లు, బ్రీచ్‌లు ఏర్పడ్డాయి అధికారులు ప్రకటించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ దర్యాప్తు



కొనసాగుతోందని చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి టీమ్ నవంబర్ 24న స్థలాన్ని పరిశీలించింది. సహజ కారణాలా, ఉద్దేశపూర్వక బ్లాస్టింగ్ కావడమా అని నిర్ధారించడానికి సాంపిల్స్ సేకరించారు. కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ కూడా స్థలాన్ని పరిశీలించి, రైతుల ఆందోళనలను విన్నారు. ఈ ఘటనపై రాజకీయ కలకలం రేగింది. బీఆర్ఎస్ మాజీ మంత్రి టి. హరీశ్ రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కె. సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు డి. మనోహర్ రెడ్డి, ఆర్. బాలకిషెన్, ఎస్. రవి శంకర్‌లు నవంబర్ 25న స్థలాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ ఇసుక మాఫియా పేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌కు కూడా ఇదే కారణమా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి, నిందితులపై చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నిర్మాణ లోపమైతే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌ను బ్లాక్‌లిస్ట్ చేయాలని, టెండర్లు రద్దు చేయాలని కోరారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై పరిశీలనకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జమ్మికుంటలోని తనుగుల-గుంపుల చెక్ డ్యామ్‌లో విస్తృత నిర్మాణ లోపాలు, చెక్ డ్యామ్‌లు కూలిపోవడం పెద్ద సమస్య అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది.

# ఎమ్మెల్యేగా నవీన్ ప్రమాణం

## హాజరైన మంత్రులు, ప్రముఖులు



**హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్విట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

# నకిలీ ఐఏఎస్ అవతారం

## అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,నవంబర్ 26 (మనసులో మాట): :**

ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యకిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఏసీగార్డ్స్‌లోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్ ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటలోని అపర్ణ ఔరా అపార్టుమెంట్‌కు మకాం మార్చాడు. నేర్చుకున్న ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు. గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. కసరత్తు చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్‌కాగా ప్రత్యేక ఆపరేషన్‌కు వెళుతున్నానంటూ హడావిడిగా జిమ్ నుంచి బయటికి వెళ్లేవాడు. ఈనేపథ్యంలో టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిదంటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు.

# నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి

## వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీ నేతలు

**నిజామాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి మొదలయ్యింది. ప్రధాన ప్రతిపక్షం ఇందుకు వ్యూహాలు పన్నుతోంది. అలాగే అధికార కాంగ్రెస్ పట్టుకోసం ప్రయత్నిస్తోంది. బిజెపి కూడా తన పట్టును నిలుపుకునేందుకు సిద్దంగా ఉంది. మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఇప్పటికే కార్యక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ సలహాదరు సుదర్శన్ రెడ్డి, మరో సలహాదరు షబ్బీర్ అలీలకు ఇద పరీక్ష. ఇక బిజెపి ఎంపి అరవింద్ కూడా తమ పార్టీ కోసం ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు సాగనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించ నుండడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. గంట విరామం తర్వాత మధ్యాహ్న 2గంటల నుంచి కౌంటింగ్ పక్రియ షురూ అవుతుంది. గతంలోనే ఓ మారు నోటిఫికేషన్ రావడంతో అప్పటికే అధికారులు సిద్దంగా ఉన్నారు. ఇప్పుడు అదే విధానంతో ముందుకు సాగనున్నారు. నిజామాబాద్ జిల్లాలో 545 పంచాయితీలు, 5022 వార్డులు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో 532పంచాయితీలు, 4656 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం బుదవారం మొదలు అయ్యింది. రెండో విడత నవంబర్ 30న, 3వ విడత నామినేషన్ల పర్వం డిసెంబర్ 3న ప్రారంభం కానుంది. తొలి విడతకు, రెండో విడతకు మధ్య రెండు రోజుల సమయం ఉంటుంది. రెండో విడతకు మూడో విడతకు మధ్య కూడా రెండు రోజుల సమయాన్ని ఇచ్చింది. నామినేషన్ల పక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగింపునకు మధ్య 14 రోజుల సమయాన్ని ఎన్నికల సంఘం ఇచ్చింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా మూడు విడతల్లో ఒక్కో విడుత ఎన్నికల్లో చేర్చారు. మొదటి విడుతలో బోధన్ డివిజన్ పరిధిలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పొతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలున్నాయి. రెండో విడతలో నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాలు పేర్కొన్నారు. మూడో విడుతలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట, వేల్పూర్, ఏర్గట్ల మండలాలున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇందులో మొదటి విడుతలో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భిక్కనూర్, బీబీపేట, దోమకొండ, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు పోలింగ్ ఉంటుంది. రెండో విడుతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలకు ఎన్నికలు ఉంటాయి. మూడో విడుతలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాలు ఉన్నాయి.

# రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేత

## కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు

## మిగతా గ్రామాల్లో మొదలైన సర్పంచ్ హడావిడి

**కరీంనగర్, నవంబర్ 26:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలిపివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచంద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మండలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడుతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం, మూడో విడుత వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో ÷రిదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి,మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.

# హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

## ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు

## సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు

**హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరంలో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు చేసింది.రూ.3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. విద్యార్థులను మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు.

# చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

## మంత్రి సీతక్క ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్ 26 (మనసులో మాట):**

రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం సరికాదన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటంతో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం..ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు.చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

## విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు

## ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది

## తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్,నవంబర్26 (మనసులో మాట):**

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

**హైదరాబాద్, నవంబర్ 26: (మనసులో మాట):**

భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో.. ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా.. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లోటుపాట్లు లేకుండా ఎన్నికలు

**హైదరాబాద్, నవంబర్ 26 (మనసులో మాట):**

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం

## డ్రైవర్ సజీవదహనం!

**హైదరాబాద్,నవంబర్26 (మనసులో మాట):**

హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం జరిగింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుంగా ప్రమాదం జరిగింది. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై కారు దగ్ధమైన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకొచ్చాయి. డ్రైవర్ హీటర్ ఆన్ చేసుకుని పడుకోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. హీటర్ ఎక్కువసేపు ఆన్‌లో ఉండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని డ్రైవర్ నిద్రలేచి డోర్లు ఓపెన్ చేసేందుకు ప్రయత్నించినా అవి తెరుచుకోకపోవడంతో సజీవదహనం అయ్యాడని చెబుతున్నారు పోలీసులు. శామీర్‌పేట నుంచి కీసర వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు.

# భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణం

**మంచిర్యాల:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా అనిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ



దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**తాండూర్:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తాండూర్ బీఆర్ఎస్ నాయకులు ఎలుక రామచందర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10వేల నగదు అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు తనవంతుగా విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం లక్ష్మీనారాయణ, జాడి పోశం, గొర్లపల్లి వెంకటేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, షేక్ అయ్యుబ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దత్తు దొర, బాబు ఖాన్, బీజేపీ పార్టీ నాయకులు చిలువేరి శేషగిరి, పుట్ట కుమార్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# హక్కుల సాధనకై ఉద్యమించాలి






**గంభీరావుపేట:** జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగా ణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే – ఐజేయూ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ అన్నారు. బుధవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) గంభీరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యంగా ఉండి విభేదాలు లేకుండా పనిచేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తోడ్పడుతున్న తమ సంఘం ఏకైక సంఘమే అని అన్నారు. దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తమ సంఘం అనేక పోరాటాలు చేసిన ఘనత ఉందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఐజేయు రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.

# కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్

### కంట్రోల్ రూమ్ నం. 1800 233 1495



**సిరిసిల్ల:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా, మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైనా, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ శర్ఫుద్దిన్, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి



**ఆదిలాబాద్:** పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని 166 గ్రామపంచాయతీలకు సంబంధించిన మొదటి విడత నామినేషన్లు రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మొత్తం 1408 పోలింగ్ కేంద్రాలు గుర్తించామని చెప్పారు. ఎన్నికలు పూర్తిగా నిస్పక్షపాతంగా జరిగేందుకు అన్నిరకాల భద్రత చర్యలు చేపట్టామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కఠినంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ సామాగ్రి ఇప్పటికే సంబంధిత మండల కేంద్రాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆర్డీఓ స్రవంతి, డీఎల్‌పీఓ ఫణిందర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందాలంటే కొత్తగా ఆలోచించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల:** ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్‌ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైన్స్ రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దోమతెరల పంపిణీ



**తాండూర్:** లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం దోమ తెరలను పంపిణీ చేశారు. గవర్నర్ సింహరాజు కోదండరామ్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ ఎల్సీఎఫ్ లీడర్ దీపక్ బట్టాచార్య సహకారంతో 100 దోమతెరలను పేదవారికి అందించడానికి గాను క్లబ్ కు అందజేయగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు నిరుపేదలకు అందజేశారు. అంతకుముందు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రెక్కల నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా 50 మందికి డయాబెటిక్ (మధుమేహం), బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 320జీ గవర్నర్ సింహారాజు కోదండరామ్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రెక్కల నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ డిస్టిక్ ట్రెజరర్ గాలేపెల్లి వెంకటి, మైక్రో క్యాబినెట్ మెంబర్ డీజీ అఫిషియల్ విజీంట్ మెంబర్ లక్ష్మయ్య, జీఎల్టీ కోఆర్డినేటర్ రమేష్, లియో కోఆర్డినేటర్ డి నారాయణరావు, రీజినల్ చైర్మన్ దేవులపల్లి రాజయ్య, జోన్ చైర్మన్ బొమ్మ బాపురెడ్డి, క్యాబినెట్ మెంబర్ రౌతు వెంకటేశం, తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవరకొండ రాజయ్య, సెక్రటరీ బాల ప్రసాద్ మారు, ట్రెజరర్ కేశెట్టి సంతోష్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ సిరంగి శంకర్, ఉపాధ్యక్షులు ఠాకూర్ ఉద్ధవ్ సింగ్, మద్దికుంట రామచందర్, తాటిపాముల సాంబమూర్తి, ఎలుక రామచందర్ తోగరు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ దినోత్సవం

**జైనూర్:** జైనూర్ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో రాజ్యాంగ దినో త్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుఫియా నాజ్ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### భార్య భర్తల మృతి

**వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి ఆరేపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తున్న దంపతులను కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో దంపతులు మృతి చెందగా రెండేళ్ల చిన్నారికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు కామారెడ్డికి చెందిన వసీం (27), ఐఫా (22) భార్యాభర్తలుగా గుర్తించారు. కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఎదురుగా ద్విచక్ర వాహనం పై చిన్నారితో పాటు కామారెడ్డికి వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది.



# కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**తాండూర్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ బెల్లంపలిల ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడంతో వాటిని రద్దు చేయాలని సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం కార్మికులతో కలిసి జీఎం విజయ్ భాస్కర్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా సెక్రటరీ మాధవ కృష్ణ, ఖైరగుడా పిట్ సెక్రటరీ భాస్కరాచారి, జీఎం కార్యాలయ పిట్ సెక్రటరీ కొంక భీమేష్, ఏరియా కమిటీ మెంబర్ ఆడే శ్రీనివాస్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిత్తుగా ఓడిన టీమిండియా

## సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన దక్షిణాఫ్రికా
## రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం
## 140 పరుగులకే కుప్పకూలిన భారత్
## 408 పరుగుల భారీ తేడాతో గెలుపు




భారత క్రికెట్ జట్టుకు టెస్టుల్లో మరో ఘోర ఓటమి ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 0-3తో వైట్ వాష్ అయిన భారత జట్టు.. సరిగ్గా ఏడాది తర్వాత మరోసారి వైట్ వాష్ అయ్యింది. అయితే ఈసారి సౌతాఫ్రికా చేతిలో.. రెండో టెస్టులో ఘోరంగా ఓడింది. ఏకంగా 408 పరుగు తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0తో దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. కాగా భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే చివరి రోజంతా క్రీజులో నిలవాల్సిన పరిస్థితిలో.. ఓవర్ నైట్ స్కోరు 27/2 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను భారత్ కొనసాగించింది. అయితే మరో 113 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. యశస్వి జైస్వాల్ (13), సాయి సుదర్శన్ (14), వాషింగ్టన్ (16) లు మినహా మిగిలిన అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీశాడు. కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సేనురన్ ముత్తుసామిలు చెరో వికెట్ పడగొట్టారు. యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6), సాయి సుదర్శన్(14), కుల్దీప్ యాదవ్(5), ధ్రువ్ జురెల్(2), రిషభ్ పంత్(13), వాషింగ్టన్ సుందర్(16), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హర్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. రెండో ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను కూడా చేయలేకపోయింది. రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమవ్వడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది.

**మ్యాచ్ సంక్షిప్త స్కోరు..**

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్-489 ఆలౌట్
భారత తొలి ఇన్నింగ్స్-201 ఆలౌట్
దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్-260 5 డిక్లేర్
భారత్ రెండో ఇన్నింగ్స్-140 ఆలౌట్

# ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

## జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి.. మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్




జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది. సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవ్వాలి. సొంతగడ్డపై ఆడినా.. విదేశాల్లో ఆడినా.. క్రికెట్ ఎప్పుడూ ఆటగాళ్ల నుంచి పట్టుదల, ప్రయత్నాన్ని డిమాండ్ చేస్తుంది. బ్యాటింగ్ విభాగం సమష్టిగా విఫలమైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఈ సిరీస్‌లో మాకు ఉన్న ఏకైక సానుకూల అంశం ఏంటంటే.. మా సొంత ప్రణాళికపై ఫోకస్ పెట్టడం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

## పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్

సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా.. సౌతాఫ్రికా రెండో స్థానంలో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందున్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌లపై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునపటి ఫలితాన్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఈ సుదీర్ఘ విరామాన్ని టీమిండియా టెస్ట్ టీమ్ బలోపేతానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సొంతగడ్డపై పిచ్‌ల తయారి విధానంపై పునరాలోచన చేయాల్సి ఉంది. 2027లో సొంతగడ్డపై టీమిండియా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ లోపు టీమిండియా స్పెషలిస్ట్ టెస్ట్ బ్యాటర్లను తయారు చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# స్వదేశంలో రెండుసార్లు క్లీన్ స్వీప్!

## హెడ్ కోచ్‌గా గౌతమ్ పరిస్థితి ఏంటి?



టీమిండియా మరో టెస్టు సిరీస్‌లో ఓడిపోయింది. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోరంగా పరాజయం పాలైంది. ఇది ఒక్కటే కాదు భారత్ హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన పరిణామాలు చూస్తుంటే ఆయన కోచింగ్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆటగాళ్లను పంపించిన విధానంపై, జట్టు కూర్పుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు మరో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. దక్షిణాఫ్రికా, భారతదేశంలో ఆడిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ ఓటమితో గంభీర్ కోచింగ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తాయి, అతను ఒక టెస్ట్‌లో వాషింగ్టన్ సుందర్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి పంపాడు. తదుపరి మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్ మార్చారు. ధ్రువ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరు వికెట్ కీపర్లను ప్లేయింగ్ 11లో ఉంచే వ్యూహం కూడా ఫ్లాప్ అయ్యింది. జట్టులో టెస్ట్ స్పెషలిస్టుల స్థానంలో ఆల్ రౌండర్లకు ప్రాధాన్యతనిస్తున్నారు, అయితే వారిని కూడా సరిగా ఉపయోగించడం లేదు. నితీష్ కుమార్ రెడ్డి రెండో టెస్ట్ ఆడాడు, కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 10 ఓవర్లు మాత్రమే వేశాడు. ఇక్కడ గౌతమ్ గంభీర్ రిపోర్ట్ కార్డ్‌ను పరిశీలిద్దాం. అతని కోచింగ్‌లో భారత్ ఎన్ని టెస్ట్‌లు ఆడిందో, వాటిలో ఎన్ని మ్యాచ్‌లు భారత్ గెలిచిందో, ఎన్ని ఓడిపోయిందో తెలుసుకోండి. ఇక్కడ అతని కోచింగ్‌లో టెస్ట్ సిరీస్‌ల రికార్డు కూడా ఇచ్చాం. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు ఇప్పటివరకు మొత్తం 19 టెస్ట్‌లు ఆడింది. వీటిలో టీమ్ ఇండియా కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. దక్షిణాఫ్రికాతో గువాహటిలో ఓడిపోవడం గంభీర్ కోచింగ్‌లో భారత్‌కు 10వ ఓటమి. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్‌కు ఇది ఆరో టెస్ట్ సిరీస్. న్యూజిలాండ్‌తో భారత్ స్వదేశంలో 0-3తో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది, ఆ తర్వాత దక్షిణాఫ్రికా కూడా టీమ్ ఇండియాను భారత్‌లో క్లీన్ స్వీప్ చేసింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేసింది, ఆ తర్వాత వెస్టిండీస్‌ను స్వదేశంలో 2-0తో ఓడించింది. కానీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ జట్టు దక్షిణాఫ్రికా ముందు టీమ్ ఇండియా పూర్తిగా విఫలమైంది. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో ఆడిన 6 టెస్ట్ సిరీస్‌లలో 3 టీమ్ ఇండియా కోల్పోయింది. న్యూజిలాండ్‌తో 2024లో స్వదేశంలో 0-3తో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (2024-2025) సిరీస్‌ను 1-3తో కోల్పోయింది. ఇప్పుడు దక్షిణాఫ్రికా టీమ్ ఇండియాను భారత్‌లో ఓడించింది. గంభీర్ కోచింగ్‌లో టీమ్ ఇండియా స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ ఓటమి పాలుకావడం ఇది రెండోసారి.

# ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

## టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్
## ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది. షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఎలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు. రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరా? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరఫున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్




బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవధ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం. తాజాగా గోపీచంద్ మలినేని .. బాలకృష్ణ తో చేయబోతున్నది చారిత్రక నేపథ్యమున్న సినిమా. ఈ సినిమా పూజా కార్యక్రమానికి ఏపీ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరై స్క్రిప్ట్ ను నిర్మాతలకు అందజేశారు. బి.గోపాల్ తొలి షాట్ కు క్లాప్ కొట్టారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్చాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు బాబీ, బోయపాటి శ్రీను, బుచ్చిబాబు సమిష్టిగా డైరెక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, అనేక మంది నిర్మాతలు హాజరయ్యారు.



## ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహ..!

సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హొంబలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహ' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది ౦ అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం. ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహ' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఎన్టీఆర్ సినిమా టైటిల్ డ్రాగన్ కాదా?




టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్–ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ #NTR31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిథ్వీరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫస్ట్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్ తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటి? అనే చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడకుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున బయటపెట్టారు. వెంటనే సారీ చెప్పినా, అప్పటినుంచి "మెగా లీక్స్" అనే పదం ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది.



# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం



ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.

# చిన్న సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది



అఖిల్ రాజ్, తేజస్వినీ ప్రధాన జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' విడుదలైన వెంటనే ప్రేక్షకుల ప్రేమను సంపాదించి, థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంటోంది. మొదటి రోజు నుంచే మంచి ఓపెనింగ్స్ నమోదవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దృఢమైన స్థాయి సాధించింది. తాజాగా బయటకు వచ్చిన వసూళ్ల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి మూడ్రోజుల్లో రూ. 7.28 కోట్లు గ్రాస్ రాబట్టింది. ప్రత్యేకత ఏమిటంటే రోజు రోజుకు కలెక్షన్లు పెరుగుతూ వస్తుండటం. తొలి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు కలెక్షన్లు మరింత మెరుగ్గా రావడం చిత్ర విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ భారీగా థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వినీ రావ్‌తో పాటు శివాజి రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.

# రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ

రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ – రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861